గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
GAUTHAM NEWS
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సీ ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్

తెలుగు దిన పత్రిక




హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 94, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1 శనివారం - 04 - మే - 2024

PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


2

## తల్లీకొడుకులు ఇద్దరూ తమ స్థానాన్ని వదలివేసి పారిపోయారు

భయపడకు.. పారిపోకు.. రాహుల్‌కు మోదీ కౌంటర్

ఓడిపోతానన్న భయంతోనే రాహుల్ గాంధీ అమేథీ స్థానాన్ని విడిచి వెళ్లారు

వయనాడ్‌లో కూడా రాహుల్ ఓటమి ఖరారు అవుతుంది


2

## రాయ్‌బరేలి నుంచి నామినేషన్ దాఖలు చేసిన రాహుల్ గాంధీ

రాయ్‌బరేలి మెజిస్ట్రేట్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలు సమర్పించిన రాహుల్ గాంధీ

నామినేషన్ దాఖలు సమయంలో రాహుల్ గాంధీ

## నన్ను ప్రత్యక్షంగా కోర్టులో హాజరుపరచండి రౌస్ అవెన్యూ కోర్టులో కవిత దరఖాస్తు


2


ఈనెల 7తో ముగియనున్న కవిత జ్యుడీషియల్ కస్టడీ

కవితను కోర్టు ఎదుట హాజరుపరచనున్న విచారణ అధికారులు

# తెలంగాణ కాంగ్రెస్ 'స్పెషల్ మేనిఫెస్టో' విడుదల

- ఐటీఐఆర్ ప్రాజెక్టు, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ సహా మరెన్నో తీసుకొస్తామని వెల్లడి
- ఈ ఎన్నికల్లో 15 ఎంపీ సీట్లు సాధిస్తామని ధీమా
- కేంద్రంలో ఏర్పడే తమ ప్రభుత్వం ద్వారా హామీలు నెరవేరుస్తామన్న మంత్రి శ్రీధర్ బాబు






వివరాలు 2లో..

హైదరాబాద్: లోక్ సభ ఎన్నికల కోసం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ స్పెషల్ మేనిఫెస్టోను శుక్రవారం హైదరాబాద్ లో విడుదల చేసింది. ఐదు న్యాయాలు, తెలంగాణకు ప్రత్యేక హామీలు అనే పేరుతో దీన్ని టీ కాంగ్రెస్ రూపొందించింది. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి దీపాదాస్ మున్షీ ఈ మేనిఫెస్టో తెలుగు కాపీని పార్టీ కార్యాలయమైన గాంధీ భవన్ లో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతోపాటు మరికొందరు నేతలు పాల్గొన్నారు. యువత, రైతులు, మహిళలు, కార్మికులకు న్యాయం చేసేలా మేనిఫెస్టో ఉందని కాంగ్రెస్ నాయకులు చెప్పారు. తెలంగాణకు అన్ని రకాలుగా న్యాయం చేసేలా దీన్ని తయారు చేశామని వివరించారు. తెలంగాణలో 15 ఎంపీ సీట్లు సాధించడం ద్వారా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అన్నారు.

## రాగిడి లక్ష్మారెడ్డి గళం.. మల్కాజ్‌గిరికి బలం


2

రాగిడి లక్ష్మారెడ్డి చేపట్టిన పలు అభివృద్ధి, సేవా కార్యక్రమాలను కేటీఆర్ ట్వీట్

ఉప్పల్ - నారాపల్లి ఫ్లైఓవర్‌ని కూడా పూర్తి చేయలేకపోయిన బీజేపీకి ఓటేయాలా?

ఒక్క రోజు కూడా లోక్‌సభలో మల్కాజిగిరి సమస్యల గురించి ప్రస్తావించని కాంగ్రెస్ పార్టీకి మద్దతియ్యాలా..?

తల్లి పేరు మీద మధుర చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి 50 వేల మందికి పైగా సేవలందించారు

బీజేపీ నుండి ఈటెల రాజేందర్ ఒక వైపు, కాంగ్రెస్ నుండి పట్నం సునీతా రెడ్డి మరో వైపు..

## బీఆర్ఎస్‌కు భారీ షాక్... ఎమ్మెల్సీ విఠల్ ఎన్నిక చెల్లదంటూ హైకోర్టు తీర్పు


2లో

2022లో ఆదిలాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన విఠల్

స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన రాజేశ్వర్ రెడ్డి

పోటీ నుంచి తప్పుకున్నట్లు ఫోర్జరీ దరఖాస్తు

## ప్రతి నెలా ఇంత మందిని చంపాలని లక్ష్యంగా పెట్టుకున్నారా?


2లో

పింఛన్ల పంపిణీ పేరుతో వృద్ధుల ప్రాణాలతో జగన్ ప్రభుత్వం

## పేదల ప్రాణాలతో రాజకీయమా..?

పెన్షనర్లను ఇబ్బందిపెట్టడం అత్యంత దుర్మార్గం

సీఎస్ జవహర్ రెడ్డికి చంద్రబాబు లేఖ

పెన్షనర్లను ఎండల్లో నిలబెట్టడం అత్యంత దుర్మార్గమని మండిపాటు

అధికార పార్టీకి లబ్ది చేకూర్చేలా వ్యవహరించడం బాధాకరమంటూ సీఎస్ జవహర్ రెడ్డిపై ఆగ్రహం


2లో

అమరావతి: వృద్ధులు సహా పలువురు లబ్దిదారులు సామాజిక భద్రతా పెన్షన్ల కోసం బ్యాంకుల వద్ద పడిగాపులుకాస్తున్న పరిస్థితులపై టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. సీఎస్ జవహర్‌రెడ్డికి ఆయన లేఖ రాశారు. పెన్షనర్లను ఇబ్బందిపెట్టడం అత్యంత దుర్మార్గమని ఆయన మండిపడ్డారు.

# చంద్రబాబుని నమ్మడం అంటే చంద్రముఖిని నిద్రలేపడమే

- "జరగబోతోంది కురుక్షేత్ర యుద్ధం
- లకలకా లకలకా అంటూ రక్తాన్ని పీల్చుతాడంటూ ఘాటు వ్యాఖ్యలు
- మీరు వేసే ఓటు ఇంటింటి భవిష్యత్‌ను, పథకాల కొనసాగింపును నిర్ణయించబోతోంది
- చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలన్నీ ఆగిపోతాయి
- పెదకూరపాడు బహిరంగ సభలో మాట్లాడిన వైసీపీ అధినేత


వివరాలు 2లో..

పెదకూరపాడు: ఏపీ అసెంబ్లీ ఎన్నికలు-2024 ప్రచారంలో భాగంగా టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడిపై సీఎం, వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. "జరగబోతోంది కురుక్షేత్ర యుద్ధం. ఈ ఎన్నికల్లో కేవలం ఎమ్మెల్యేనో, ఎంపీనో ఎన్నుకునేందుకు మాత్రమే ఓటు వేయడం లేదు. మీరు వేసే ఓటు ఇంటింటి భవిష్యత్‌ను, పథకాల కొనసాగింపును నిర్ణయించబోతోంది. ఈ ఎన్నికల్లో జగన్‌కు ఓటు వేస్తే పథకాలన్ని కొనసాగింపు. పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలన్నీ ముగింపు. మళ్లీ మోసపోవడమేనని ఆలోచించాలని ప్రతి ఒక్కర్నీ కోరుతున్నాను. చంద్రబాబు చరిత్ర చెబుతున్న సత్యం ఇదేనని గుర్తెరగాలని కోరుకుంటున్నాను. సాధ్యం కాని రీతిలో ఆయన ఇచ్చిన హామీల అర్థం ఇదేనని గుర్తించాలని అందరినీ కోరుతున్నాను" అని చంద్రబాబు నాయుడిపై విమర్శలు గుప్పించారు.

# ఏపీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ.. పూర్తి షెడ్యూల్ విడుదల..

- 10 రోజుల్లో ఏపీలో అసెంబ్లీతో పాటు లోక్ సభ ఎన్నికలు
- మే 6, 8 తేదీల్లో రోడ్ షోలు, బహిరంగ సభల్లో టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తో కలిసి ఎన్నికల ప్రచారం
- సీఎం రమేష్, ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాల్సిందిగా ప్రజలను ఉద్దేశించి ప్రసంగం


వివరాలు 2లో..

అమరావతి: ఏపీలో ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నికల ప్రచార షెడ్యూల్ ఖరారైంది. ఈ విషయాన్ని బీజేపీ అధికారికంగా ప్రకటించింది. దేశ వ్యాప్తంగా లోక్ సభ

## ఏపీలో మొత్తం 4.14 కోట్ల మంది ఓటర్లు

పోలింగ్ కోసం 46,389 కేంద్రాలు ఏర్పాటు



2లో

అమరావతి :ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలకు రంగం సిద్ధమైంది. అయితే రాష్ట్రంలోని మొత్తం ఓటర్లకు సంబంధించిన వివరాలను ఏపీ ఎన్నికల ప్రధానాధికారి ముఖేశ్ కుమార్ మీనా గురువారం వెల్లడించారు. రాష్ట్రంలో మొత్తం 4.14 కోట్ల మంది ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. ఇందులో 65,707 మంది సర్వీసు ఓటర్లు ఉన్నారని వెల్లడించారు.

46,389 పోలింగ్ కేంద్రాలు

ఆంధ్రప్రదేశ్ లో జరగనున్న ఎన్నికల కోసం మొత్తం 46,389 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు

## గెలుపుపై సీఎం రేవంత్ వ్యూహం రిజర్వేషన్ల అంశం కాంగ్రెస్ కు కలిసొచ్చేనా ?



హైదరాబాద్: భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ఆరోపణలు కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో లాభం చేకూర్చుతుందా? ప్రజల నుంచి సానుకూల స్పందన వస్తోందా? ఈ అంశం కాంగ్రెస్ పార్టీకి కలిసొస్తుందా? ఈ ప్రశ్నలకు కాంగ్రెస్ పార్టీ వర్గాలు అవుననే సమాధానం ఇస్తున్నాయి. ఈ ఎన్నికల్లో 400 పైగా సీట్లు

## తల్లీకొడుకులు ఇద్దరూ తమ స్థానాన్ని వదలివేసి పారిపోయారు

న్యూఢిల్లీ: కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ.. రాయ్‌బరేలీ నుంచి పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే అమేథీ స్థానాన్ని వీడి ఆయన.. రాయ్‌బరేలీ నుంచి పోటీకి సిద్ధం అయ్యారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ ఓ సభలో మాట్లాడుతూ రాహుల్ గాంధీకి కౌంటర్ ఇచ్చారు. బెంగాల్‌లో జరిగిన సభలో మోదీ మాట్లాడుతూ.. ఓడిపోతానన్న భయంతోనే రాహుల్ గాంధీ అమేథీ స్థానాన్ని విడిచి వెళ్లినట్లు ప్రధాని ఆరోపించారు. ఇవాళ రాహుల్‌కు ఒక విషయం చెప్పాలనుకుంటున్నానని, డరో మత్.. భాగో మత్ అని ప్రధాని అన్నారు. భయపడవద్దు.. పారిపోవద్దు అని మోదీ పేర్కొన్నారు. ఇటీవల బీజేపీ నేతృత్వంలోని కేంద్ర సర్కారును రాహుల్ పదేపదే విమర్శించారు. ఈడీ, సీబీఐ లాంటి సంస్థలతో దాడు చేస్తున్నట్లు ఆయన ఆరోపిస్తూ.. ఎవరూ భయపడవద్దు అంటూ పేర్కొన్నారు. అయితే రాహుల్ చేసిన ఆ వ్యాఖ్యలను ఇప్పుడు ఆయనకే ఉద్దేశిస్తూ ప్రధాని మోదీ విమర్శలు చేశారు. సోనియా గాంధీని కూడా ఆయన వదల్లేదు. తల్లీకొడుకులు ఇద్దరూ తమ స్థానాన్ని వదలివేసి పారిపోయినట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆ పార్టీకి చెందిన పెద్ద నేత కూడా పోటీ చేయదని చెప్పానని, ఆమె భయంతో పారిపోయారని, రాజస్థాన్‌కు వెళ్లి రాజ్యసభ నుంచి పోటీ చేశారని మోదీ అన్నారు. వయనాడ్‌లో కూడా రాహుల్ ఓటమి ఖరారు అవుతుందని, ఓటింగ్ ముగిసిన తర్వాత రాహుల్ మూడవ సీటు గురించి ప్రయత్నం మొదలుపెడుతారని, అమేథీలో ఓటమి భయం వల్ల.. రాయ్‌బరేలీకి వెళ్లారని, భయపడవద్దు అంటూ దేశం అంతా తిరుగుతూ చెబుతున్న ఆ నేతలకు తానో విషయాన్ని చెప్పాలని భావిస్తున్నానని, మీరెవరూ భయపడవద్దు అని, ఎవరూ పారిపోవద్దు అని కాంగ్రెస్ నేతకు మోదీ కౌంటర్ ఇచ్చారు.

## రాయ్‌బరేలి నుంచి నామినేషన్ దాఖలు చేసిన రాహుల్ గాంధీ

ఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలి నుంచి నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట తల్లి సోనియా గాంధీ, సోదరి ప్రియాంకగాంధీ వాద్రా, రాబర్ట్ వాద్రా ఉన్నారు. రాయ్‌బరేలి జిల్లా మెజిస్ట్రేట్ కార్యాలయంలో ఆయన నామినేషన్ పత్రాలు సమర్పించారు. అమేథి, రాయ్‌బరేలి నియోజకవర్గాల నుంచి నెహ్రూ కుటుంబం దశాబ్దాలుగా ప్రాతినిథ్యం వహిస్తోంది. 2004 నుంచి అమేథి నుంచి సోనియా గాంధీ, రాయ్‌బరేలి నుంచి రాహుల్ గాంధీ గెలుస్తూ వస్తున్నారు. 2019లో మాత్రం బీజేపీ నేత స్మృతి ఇరానీ చేతిలో రాహుల్ గాంధీ ఓడిపోయారు. ఈసారి సోనియాగాంధీ రాజస్థాన్ నుంచి రాజ్యసభకు వెళ్లారు. దీంతో రాహుల్ గాంధీ ఈసారి తల్లి ప్రాతినిథ్యం వహించిన రాయ్‌బరేలి నుంచి పోటీ చేస్తున్నారు. అమేథి నుంచి కాంగ్రెస్ పార్టీ కిషోర్ లాల్ శర్మను బరిలోకి దింపింది.

## నన్ను ప్రత్యక్షంగా కోర్టులో హాజరుపరచండి రౌస్ అవెన్యూ కోర్టులో కవిత దరఖాస్తు

ఢిల్లీ: తనను ఈ నెల 7న ప్రత్యక్షంగా కోర్టులో హాజరుపరచాలని, వీడియో కాన్ఫరెన్స్ వద్దని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కోర్టును కోరారు. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో కవిత అరెస్టై తీహార్ జైల్లో ఉన్నారు. న్యాయస్థానం ఆమెను మే 7వ తేదీ వరకు జ్యుడీషియల్ కస్టడీకి అప్పగించింది. దీంతో ఆరోజున విచారణ సంస్థలు ఆమెను కోర్టు ముందు హాజరుపరుస్తాయి. అయితే తనను ప్రత్యక్షంగా కోర్టులో హాజరుపరచాలని ఆమె దరఖాస్తు చేసుకున్నారు. గతంలో కస్టడీ ముగిసినప్పుడు ఆమెను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టు ఎదుట హాజరుపరిచారు. ఇప్పుడు కూడా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరుపరిచే అవకాశం ఉండటంతో కవిత దరఖాస్తు చేసుకున్నారు. కవిత అరెస్టైనప్పటి నుంచి రౌస్ అవెన్యూ కోర్టు నాలుగుసార్లు కస్టడీని పొడిగించింది. మొదటిసారి కోర్టుకు హాజరైనప్పుడు కవిత మీడియాతో మాట్లాడారు. దీంతో ఆ తర్వాత ఆమెను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టుకు హాజరుపరిచారు.

## బీఆర్ఎస్‌కు భారీ షాక్... ఎమ్మెల్సీ విఠల్ ఎన్నిక చెల్లదంటూ హైకోర్టు తీర్పు

హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దండె విఠల్ ఎన్నికల చెల్లదని హైకోర్టు శుక్రవారం సంచలన తీర్పు ఇచ్చింది. ఈ మేరకు ఆయన ఎన్నికను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఆయనకు రూ.50వేల జరిమానాను విధించింది. కాంగ్రెస్ నేత పాతిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ తీర్పును వెలువరించింది. దండె విఠల్ ఆదిలాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా 2022లో ఎన్నికయ్యారు. పాతిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. రాజేశ్వర్ రెడ్డిని పోటీ నుంచి తప్పించడమే లక్ష్యంగా విఠల్ ఆయన సంతకాన్ని ఫోర్జరీ చేసినట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. రాజేశ్వర్ రెడ్డి పోటీ నుంచి తప్పుకుంటున్నట్లు ఫోర్జరీ సంతకాలతో రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు ఇచ్చారు. దీంతో రాజేశ్వర్ రెడ్డ నామినేషన్ ఉపసంహరణకు గురైంది. అయితే తాను నామినేషన్‌ను ఉపసంహరించుకోలేదని, తన సంతకాలు ఫోర్జరీ చేశారని పాతిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి అప్పుడే హైకోర్టును ఆశ్రయించారు. విఠల్ ఎన్నిక చెల్లదని ప్రకటించాలని కోర్టును కోరారు. ఫోర్జరీని తేల్చేందుకు పత్రాలను కేంద్ర ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించాలని కోరారు. ఆ తర్వాత ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం విఠల్ ఎన్నికను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది.

## ప్రతి నెలా ఇంత మందిని చంపాలని లక్ష్యంగా పెట్టుకున్నారా?

అమరావతి: ఏపీలో పింఛన్ల పంపిణీ కోసం వైసీపీ సర్కార్ అనుసరిస్తున్న విధానంపై ఏపీపీసీ చీఫ్ వైఎస్ షర్మిల మండిపడ్డారు. పింఛన్ల పంపిణీ పేరుతో వృద్ధుల ప్రాణాలతో జగన్ ప్రభుత్వం చెలగాటమాటమాడుతోందని దుయ్యబట్టారు. ప్రతి నెలా ఇంత మందిని చంపాలని లక్ష్యంగా పెట్టుకున్నారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కడపలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. షర్మిల ఇంకా మాట్లాడుతూ.. ఐఏఎస్ అధికారులు ప్రభుత్వానికి బానిసలుగా మారాల్సిన అవసరం ఏమిటి? అని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వానికి మేలు చేయాలని నెలనెలా ఇంత మందిని పొట్టన పెట్టుకుంటారా అని ఆమె ఫైర్ అయ్యారు.

ప్రభుత్వ ఉద్యోగులకు జగన్ ప్రభుత్వం మోసం

ప్రభుత్వ ఉద్యోగులను జగన్ ప్రభుత్వం మోసం చేసిందని షర్మిల మండిపడ్డారు. ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 22 వేల కోట్లు బకాయి పడిందన్నారు. 11వ పీఆర్సీ ప్రకారం ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఐఆర్‌లో కూడా కోత పెట్టారని దుయ్యబట్టారు. 12వ పీఆర్సీ అమలు చేయాల్సిన ప్రభుత్వం.. 11వ పీఆర్సీలోనే కోతలు పెట్టిందని విమర్శించారు. చివరికి మెడికల్ బిల్లులను కూడా పెండింగ్‌లో పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రాగిడి లక్ష్మారెడ్డి గళం.. మల్కాజ్‌గిరికి బలం

హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని ఈ ఎన్నికల్లో గెలిపిస్తేనే మల్కాజ్‌గిరికి బలం చేకూరుతుందని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. రాగిడి లక్ష్మారెడ్డి చేపట్టిన పలు అభివృద్ధి, సేవా కార్యక్రమాలను కేటీఆర్ ట్వీట్ చేశారు. పార్లమెంట్‌లో రాగిడి లక్ష్మారెడ్డి గళం.. మల్కాజ్‌గిరికి బలం చేకూరుస్తుందని కేటీఆర్ పేర్కొన్నారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గానికి ఏనాడు ఏమీ చేయని, కనీసం ఈ నియోజకవర్గ పరిధిలోని ఉప్పల్ - నారాపల్లి ఫ్లైఓవర్‌ని కూడా పూర్తి చేయలేకపోయిన బీజేపీకి ఓటేయాలా? అని నిలదీశారు. లేక గత ఎన్నికల్లో గెలిపించినప్పటికి.. ఒక్కరోజు కూడా లోక్‌సభలో మల్కాజిగిరి సమస్యల గురించి ప్రస్తావించని కాంగ్రెస్ పార్టీకి మద్దతియ్యలా..? లేక మల్కాజ్‌గిరి పార్లమెంట్ సర్వతోముఖాభివృద్ధికి పాటుపడి.. ఇప్పుడు ఒక సామాన్య కార్యకర్తకు ఎంపీగా అవకాశమిచ్చిన బీఆర్ఎస్ పార్టీని బలపరచాలా..? మల్కాజ్‌గిరి ఓటర్లు తేల్చుకోవాల్సిన తరుణం ఇది అని కేటీఆర్ పేర్కొన్నారు. మన బీఆర్ఎస్ పార్టీ మల్కాజ్‌గిరి ఎంపీ అభ్యర్థి, వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేసి, దాదాపు మూడు దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి రాగిడి లక్ష్మారెడ్డి. తన తల్లి పేరు మీద మధుర చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి 50 వేల మందికి పైగా సేవలందించారు. కేసీఆర్ ఆశీర్వాదంతో మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డి అనే ఒక సామాన్య నాయకుడు.. రాజకీయంగా సీనియర్ నాయకులైన ఈటల రాజేందర్, సునీతా మహేందర్ రెడ్డి పోటీకి దిగారు. బీజేపీ నుండి ఈటెల రాజేందర్ ఒక వైపు, కాంగ్రెస్ నుండి పట్నం సునీతా రెడ్డి మరో వైపు.. వీళ్ళు ఇద్దరూ మల్కాజ్‌గిరికి చేసిందేమీ లేదు.. చేసేదేమి లేదు. వారిద్దరికి అధికార దాహం తప్ప మరొకటి లేదు. లక్ష్మారెడ్డి గెలిస్తే ఒక సామాన్యుడి గొంతు లోక్‌సభలో వినబడుతుంది. మన మల్కాజ్ గిరి అభివృద్ధి పథాన నిలుస్తుందని కేటీఆర్ తెలిపారు.

## చంద్రబాబుని నమ్మడం అంటే చంద్రముఖిని నిద్రలేపడమే

మొదటి పేజి తరువాయి



### చంద్రబాబుని నమ్మడం అంటే చంద్రముఖిని నిద్రలేపడమే..

చంద్రబాబుని నమ్మడం అంటే చంద్రముఖిని నిద్రలేపడమేనని సీఎం జగన్ మోహన్ రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "చంద్రముఖిని నిద్రలేపితే మళ్లీ ఇంటింటికీ 'లకలకా లకలకా' అంటూ మీరు రక్తం తాగేందుకు వస్తుంది" అనే ఈ విషయాన్ని అందరూ గుర్తెరగాలని జగన్ అన్నారు. గతంలో జరిగిన విషయాలను గుర్తుచేసుకోవాలని అన్నారు. చంద్రబాబుని ఓడించడానికి, పేదలను గెలిపించడానికి మరోసారి విలువలు, విశ్వసనీయతకు ఓటు వేయాలని జగన్ అభ్యర్థించారు. మేనిఫెస్టో అంటే భగవద్గీత, బైబిల్, కురాన్ లాంటిదని వ్యాఖ్యానించారు. ఈ మేరకు పెదకూరపాడు నియోజకవర్గంలోని పెదకూరపాడు సెంటర్ బహిరంగ సభలో సీఎం జగన్ మాట్లాడారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నంబూరి శంకర్రావుని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన అభ్యర్థించారు.

# పేదల ప్రాణాలతో రాజకీయమా..?



మొదటి పేజి తరువాయి

పేదల ప్రాణాలతో రాజకీయమా అని ప్రశ్నించారు. సార్వత్రిక ఎన్నికలకు ముందు పెన్షన్ లబ్ధిదారులను వేధించి అధికార పార్టీకి లబ్ది చేకూర్చేలా వ్యవహరించడం బాధాకరమని సీఎస్ జవహర్ రెడ్డిని తప్పుబట్టారు. ఒక రాజకీయ పార్టీకి కొమ్ము కాసేలా వ్యవహరించడం దారుణమన్నారు. ప్రజల కోసం పని చేయాల్సిన ప్రభుత్వాధికారి జనాలకు మేలు చేసే అవకాశాల గురించి కనీసం కూడా ఆలోచించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల్ని ఇబ్బందులకు గురి చేసేలా నిర్ణయాలు తీసుకోవడం అభ్యంతరకరమని చంద్రబాబు మండిపడ్డారు. ఏప్రిల్ మాదిరిగా మే నెలలో కూడా పెన్షన్‌దారులను రోడ్లపై మండుటెండల్లో బ్యాంకుల చుట్టూ తిరిగేలా చేసి నరకయాతనకు గురి చేస్తున్నారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. పెన్షన్ల కోసం లబ్దిదారులను బ్యాంకుల వద్ద నిలబెట్టడం అత్యంత దుర్మార్గమన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, వితంతవులు, ఇతర పెన్షన్ దారులను వెతలకు గురిచేయకుండా సకాలంలో పంపిణీ చేయాలంటూ ఎన్నికల సంఘం ఉత్తర్వులు ఇచ్చినా వాటిని విస్మరించారని చంద్రబాబు విమర్శించారు. గత నెలలో సచివాలయాల వద్ద బారులు తీరేలా చేసి 33 మంది ప్రాణాలు కోల్పోయేందుకు కారణమయ్యారని, లక్షలాది మందిని వేధించారని చంద్రబాబు అన్నారు.

### ఇదంతా జగన్ పైశాచిక క్రీడ

ఇదంతా జగన్ ఆడుతున్న పైశాచిక క్రీడ అని చంద్రబాబు ఘాటు వ్యాఖ్యల చేశారు. దాదాపు 65 లక్షల మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. గత నెలలో 35 మంది చనిపోతే ఇప్పుడు ఒక్క రోజే దాదాపు ఆరుగురు ప్రాణాలు కోల్పోయారని పేర్కొన్నారు. "ఈ మారణ హోమానికి ఏ1 జగన్ రెడ్డి, ఏ2 మీరే" అని జవహర్ రెడ్డిపై మండిపడ్డారు. గత నెలలో మండుటెండలో పెన్షనర్లను సచివాలయాల చుట్టూ తిప్పారని, ఇప్పుడు కూడా బ్యాంకుల చుట్టూ తిప్పుతూ వేధిస్తున్నారని విమర్శించారు. దారుణమైన ఎండల్లో లబ్దిదారులు బ్యాంకులకు ఏ విధంగా చేరుకుంటారని ప్రశ్నించారు. ఎక్కడో మండల కేంద్రాల్లో ఉన్న బ్యాంకుల చుట్టూ తిప్పుతున్నారని అన్నారు. ఒక్కరోజులోనే పెన్షన్ పంపిణీ పూర్తి చేసే అవకాశం ఉన్నా అలా చేయకుండా రాజకీయ కుట్రలకు ప్రాధాన్యమివ్వడం దుర్మార్గమని చంద్రబాబు వ్యాఖ్యానించారు. పెన్షన్లను పంపిణీ చేసే వ్యవస్థ గ్రామస్థాయిలో ఉన్నప్పటికీ ఇళ్ల వద్ద ఇవ్వకుండా బ్యాంకు ఖాతాల్లో జమ చేశారని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా అధికార పార్టీ నాయకుల కుట్ర అని విమర్శించారు. బ్యాంకులకు వెళ్లిన పెన్షనర్లను కేవైసీ కోసం ఆధార్, పాన్ తీసుకురావాలంటూ బ్యాంక్ సిబ్బంది కోరుతున్నారని, దీంతో తీవ్రమైన వేసవిలో లబ్దిదారులు రోడ్లపై తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.

## తెలంగాణ కాంగ్రెస్ 'స్పెషల్ మేనిఫెస్టో' విడుదల

మొదటి పేజి తరువాయి




కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో హామీలను అమలు చేస్తామని శ్రీధర్ బాబు చెప్పారు.

మేనిఫెస్టోలోని హామీలు ఇవే..

హైదరాబాద్ లో సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు, హైదరాబాద్ కు ఐటీఐఆర్ ప్రాజెక్టు, కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం, హైదరాబాద్ లో ఐఐఎం ఏర్పాటు, ఏపీలో కలిపిన 5 గ్రామాలు మళ్లీ తెలంగాణకు తీసుకొస్తాం, పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా, హైదరాబాద్ లో నీతి ఆయోగ్ ప్రాంతీయ కార్యాలయం,, రామగుండం-మణుగూరు మధ్య కొత్త రైల్వే లైన్ నిర్మాణం, నాలుగు కొత్త సైనిక్ స్కూళ్లు, కేంద్రీయ విద్యాలయాల రెట్టింపు, నవోదయ విద్యాలయాల సంఖ్య రెట్టింపు, రాష్ట్రానికి జాతీయ క్రీడా విశ్వవిద్యాలయం, ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) ఆధ్వర్యంలో వైద్య పరిశోధన సంస్థ, నేషనల్ ఏవియేషన్ యూనివర్సిటీ, రాష్ట్రానికి ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (ఐఐఎఫ్ టీ), తెలంగాణకు ఇండియన్ ఇన్ స్టిట్యూట్స్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ ఈఆర్) ఏర్పాటు, సర్పంచులకు నేరుగా కేంద్రం నిధులు, ప్రతి ఇంటికీ సొంత విద్యుత్ ఉత్పత్తి సంస్థ, హైదరాబాద్ - బెంగళూరు మధ్య ఐటీ, పారిశ్రామిక కారిడార్, హైదరాబాద్ - నాగ్ పూర్ పారిశ్రామిక కారిడార్, హైదరాబాద్ - వరంగల్ ఇండస్ట్రియల్ కారిడార్, అంతర్జాతీయ ప్రమాణాలతో సాంస్కృతిక, వినోద కేంద్రం, సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ హోదా.

## ఓటుకు నోటు కేసు విచారణ మరోసారి వాయిదా



అమరావతి: తెలుగు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసు విచారణ మరోసారి వాయిదా పడింది. ఈ కేసు తదుపరి విచారణను దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు జూలైకి వాయిదా వేసింది. కాగా, ఓటుకు నోటు కేసు విచారణను సుప్రీంకోర్టు నుండి భోపాల్ హైకోర్టు బెంచ్‌కు బదిలీ చేయాలని ఫిబ్రవరిలో బీఆర్ఎస్ మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డితో పాటు మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, మహమూద్ ఆలీ, ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. కౌంటర్ దాఖలు చేయాలని కేసులో నిందితుడిగా ఉన్న సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. కేసు తదుపరి విచారణను మే 3వ తేదీకి వాయిదా వేసింది. ఈ మేరకు ఈ పిటిషన్‌పై ఇవాళ మరోసారి విచారణ చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ, జస్టిస్ సందీప్ మెహతాతో కూడిన ముగ్గురు సభ్యుల ధర్మాసనం.. ప్రతివాదులు కౌంటర్ ఫైల్ చేయకపోవడంతో విచారణను జూలైకి వాయిదా వేసింది.

## ఏపీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ.. పూర్తి షెడ్యూల్ విడుదల..



అమరావతి: ఏపీలో ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నికల ప్రచార షెడ్యూల్ ఖరారైంది. ఈ విషయాన్ని బీజేపీ అధికారికంగా ప్రకటించింది. దేశ వ్యాప్తంగా లోక్ సభ ఎన్నికలతో పాటు పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ మూడో సారి బీజేపీని అధికారంలోకి తీసుకురావడం కోసం దేశ వ్యాప్తంగా చాలా పార్లమెంట్ నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే మరో 10 రోజుల్లో ఏపీలో అసెంబ్లీతో పాటు లోక్ సభ ఎన్నికలు జరుగుతున్న వేళ ఆంధ్రప్రదేశ్ లో పర్యటించి ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. మే 6, 8 తేదీల్లో రోడ్ షోలు, బహిరంగ సభల్లో టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నట్లు పార్టీ వర్గాలు ప్రకటించాయి. మే 6న మధ్యాహ్నం మూడు గంటలకు ముందుగా రాజమండ్రి విమానాశ్రయానికి చేరుకోనున్నారు ప్రధాని మోదీ. అక్కడినుండి చంద్రబాబు, పవన్?లతో కలిసి వేమగిరి సభా ప్రాంగణానికి వెళ్లనున్నారు. రాజమండ్రి బీజేపీ పార్లమెంటు అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్యే అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ సభలో ప్రసంగించనున్నారు. రాజమండ్రిలో సభ అనంతరం సాయంత్రం 5.45 గంటల విశాఖపట్నం ఎయిర్ పోర్టుకు చేరుకోనున్నారు. అదే రోజు సాయంత్రం అనకాపల్లిలో సీఎం రమేష్, ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాల్సిందిగా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ సభలో కూడా చంద్రబాబు, పవన్ పాల్గొననున్నారు. మే 8న మధ్యాహ్నం రెండు గంటలకు తిరుపతి విమానాశ్రయానికి చేరుకోనున్న ప్రధాని మోడీ పీలేరు అసెంబ్లీ పరిధిలో కలికిరి వద్ద ఏర్పాటుచేసి బహిరంగ సభలో పాల్గొననున్నారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్దకు చేరుకుని బెంజ్ సర్కిల్ వరకు రోడ్ షోలో పాల్గొననున్నారు. ఈ మూడు సభలు, రోడ్ షోలలో ప్రధాని మోదీతో పాటు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి ప్రచారం చేయనున్నారు. దీనికి సంబంధించిన అన్ని భద్రతాపరమైన చర్యలను చేపట్టారు పోలీసు అధికారులు.

# ఏపీలో మొత్తం 4.14 కోట్ల మంది ఓటర్లు

మొదటి పేజి తరువాయి

ముఖేశ్ కుమార్ మీనా వివరించారు. ఒక్కో కేంద్రంలో 1500 మంది ఓట్లు వేసే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఓటర్ల సంఖ్య అంతకంటే పెరిగినప్పుడు ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని 224 ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాల కోసం ఈసీకి ప్రతిపాదనలు పంపామన్నారు.సీ విజిల్ యాప్ ద్వారా ఇప్పటివరకు 16,345 ఫిర్యాదులు అందాయని ముఖేశ్ కుమార్ మీనా చెప్పారు. ఇందులో 10,403 ఫిర్యాదులు పరిష్కారమయ్యాయని చెప్పారు. హింసాత్మక ఘటనల్లో ఇద్దరు మృతి చెందగా 156 మందికి గాయాలైనట్లు పేర్కొన్నారు. ఏపీ వ్యాప్తంగా 150 అంతరాష్ట్ర చెక్ పోస్టులు ఉన్నాయిని చెప్పారు. ఎన్నికల నోటిఫికేషన్ నుంచి ఇప్పటివరకు రూ.203 కోట్ల సొత్తు సీజ్ చేశామని రూ.105 కోట్ల విలువైన నగలు, 47 కోట్ల నగదు సీజ్ చేసినట్లు వెల్లడించారు. రూ.28 కోట్ల విలువైన మద్యం, రూ.3.6 కోట్ల విలువైన డ్రగ్స్ సీజ్ చేసినట్లు వివరించారు.రాష్ట్రంలో 12,438 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని సీఈవో ముఖేశ్ కుమార్ మీనా తెలిపారు. రాష్ట్రంలో 64 శాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ఉంటుందన్నారు. 14 నియోజకవర్గాల్లో పూర్తిగా వెబ్ కాస్టింగ్ చేయాలని పర్యవేక్షకుల నుంచి సిఫార్సులు అందాయన్నారు. ఇందులో మాచర్ల, గురజాల, వినుకొండ, పెదకూరపాడు, ఒంగోలు, ఆళ్లగడ్డ, తిరుపతి, చంద్రగిరి, పుంగనూరు, పీలేరు, విజయవాడ సెంట్రల్, పలమనేరు, రాయచోటి, తంబళ్లపల్లి శాసనసభ నియోజకవర్గాలు ఉన్నాయని ముఖేశ్ కుమార్ మీనా తెలిపారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నాయని సీఈవో ముఖేశ్ కుమార్ మీనా తెలిపారు. అందుకే పోలింగ్ కేంద్రాల వద్ద నీడ ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. మెడికల్ కిట్ లు కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా 28 వేల మంది హోమ్ ఓటింగ్ కు సమ్మతి తెలిపారు. జనసేన పోటీ చేస్తున్న లోక్ సభా నియోజకవర్గాల పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాలు లో గాజు గ్లాసు గుర్తు ఇతరులకు కేటాయింపు లేదు. అలాగే శాసన సభ నియోజక వర్గాల పరిధిలో ఉన్న లోక్ సభ అభ్యర్థులకు గాజు గ్లాస్ గుర్తును ఎవరికీ ఇవ్వము. ఇప్పటికే కేటాయించిన 7 లోక్ సభ, 8 శాసన సభ నియోజక వర్గాల్లో గుర్తు ను మార్పు చేసి ఇతర అభ్యర్థులకు ఇచ్చాం. ఇవాళ్టి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా హోమ్ ఓటింగ్ మొదలు పెట్టాం. పెరిగిన అభ్యర్థుల కారణం గా అదనం గా 15 వేల బ్యాలెట్ యూనిట్ లు అవసరం అయ్యాయి. వీటిని తెప్పించి జిల్లాకు పంపించాం రాష్ట్రంలో 374 మంది ఎమ్మెల్యే అభ్యర్దులు, 64 మంది ఎంపి అభ్యర్దులు భద్రత కావాలని అడిగారు వీటిని డీజీపీకి పంపాము" అని ఎన్నికల ప్రధానాధికారి మీడియాకు వెల్లడించారు.ఎన్నికల పోలింగ్ తేదీ- మే 13, 2024.కౌంటింగ్ తేదీ- జూన్ 4,2024.

## గెలుపుపై సీఎం రేవంత్ వ్యూహం రిజర్వేషన్ల అంశం కాంగ్రెస్ కు కలిసొచ్చేనా ?

మొదటి పేజి తరువాయి



ఈ ఎన్నికల్లో 400 పైగా సీట్లు సాధించాలని బీజేపీ లక్ష్యం విధించుకోవడం వెనుక ఒక కుట్ర దాగి ఉందని, రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఇటీవల ముఖ్యమంత్రి సంచలన ఆరోపణ చేశారు. దానికి ప్రధాని మోదీతో పాటు బీజేపీ అగ్రనాయకులు అమిత్ షా, జేపీ నడ్డా కూడా సమాధానం ఇచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. తాము రిజర్వేషన్లను రద్దు చేయబోమని బీజేపీ నేతలే కాకుండా రిజర్వేషన్లు ఉండాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రకటన చేశారు. అయితే, రిజర్వేషన్ల రద్దుకు బీజేపీ చేస్తున్న కుట్రలకు సంబంధించి తన వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయంటూ సీఎం రేవంత్ రెడ్డి మీడియా ముందుకు వచ్చి సుదీర్ఘంగా వివరించారు. భారత దేశానికి స్వతంత్రం వచ్చిన 50 ఏళ్ళ సందర్భంగా రాజ్యాంగంలో అవసరమైన మార్పులు చేయుటకు సిఫారసులు చేయడం కోసం అప్పటి వాజ్ పేయ్ ప్రభుత్వం 2000లో జస్టిస్ వెంకటాచలయ్య కమిషన్?ను నియమించిందని, ఆ కమిషన్ 2002లో నివేదిక సమర్పించిందని, ఆ నివేదికను ఉపయోగించుకొని ఇప్పుడు బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను రద్దు చేయాలని కుట్ర చేస్తున్నదని వివరించారు. అయితే, తాను లేవనెత్తిన అంశంపై ప్రజల నుంచి స్పందన ఎలా ఉందని ముఖ్యమంత్రి ఆరా తీసినట్లు సమాచారం. ఇంటెలిజెన్స్ వర్గాల నుంచి ప్రజా స్పందనపై నివేదిక కోరినట్లు తెలిసింది. ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారని, ప్రజల్లో ఈ అంశంపై విస్తృతంగా చర్చ జరుగుతోందని నిఘా వర్గాలు నివేదిక ఇచ్చినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. దాంతో అప్పటి నుంచి సీఎం ప్రతీ సభలో పదేపదే రిజర్వేషన్ల రద్దు అంశాన్ని ప్రస్తావిస్తున్నారు. మిగితా అన్ని విషయాల కంటే ఈ అంశాన్నే ఎక్కువగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం రేవంత్ నిర్ణయించుకున్నట్లు తెలిసింది. మరోవైపు, ఎన్నికల ప్రచార సరళిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. క్షేత్ర స్థాయి నుంచి వస్తున్న నివేదికలను ప్రతి రోజూ ఉదయం అధ్యయనం చేసి నాయకులతో చర్చిస్తున్నారు. ప్రచారంలో ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే సంబంధిత నియోజకవర్గ అభ్యర్థి, ఇన్ చార్జిలకు సరిదిద్దుకోడానికి సలహాలు, సూచనలు ఇస్తున్నారు. అభ్యర్థులను ప్రకటించిన తర్వత కాంగ్రెస్ పార్టీ 3 అంతర్గత సర్వేలను చేయించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అత్యధిక సీట్లలో కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉండగా.. దాదాపు 10 సీట్లలో బీఆర్ఎస్ రెండో స్థానంలో ఉందని ఆ సర్వే నివేదిక చెబుతున్నట్టు తెలుస్తోంది. బీజేపీ ప్రభావం పెద్దగా లేని ఖమ్మం, నల్గొండ, మహబూబాబాద్ వంటి నియోజకవర్గాల్లో మాత్రమే బీఆర్ఎస్ రెండో స్థానంలో ఉందని ఆ సర్వే నివేదిక చెబుతున్నాయి.

## ఆస్తి తాలూకు ఒరిజినల్ పత్రాలు తన దగ్గర ఉంచుకుని.. హక్కుదారు చేతికి జిరాక్స్ కాపీ ఇవ్వడం ఏంటి?

సీఎం జగన్‌పై మరోసారి నిప్పులు చెరిగిన టీడీపీ అధినేత

ప్రజల సొంత ఆస్తుల పట్టా పాసు పుస్తకాలపై జగన్ ఫోటో ఎందుకని ధ్వజం

అసలు ప్రజల ఆస్తుల మీద జగన్ అజమాయిషీ ఏంటి? అంటూ ఫైర్



అమరావతి: టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి సీఎం జగన్మోహన్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. ప్రజల సొంత ఆస్తుల పట్టా పాసు పుస్తకాల మీద జగన్ ఫోటో ఎందుకు? అని ప్రశ్నించారు. ప్రజల భూములు ఏమైనా జగన్ తాత కొనిచ్చాడా లేకుంటే ఆయనేమన్నా వారసుడా? అని ధ్వజమెత్తారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరో మాజీ సీఎం కిరణ్‌కుమార్ రెడ్డితో కలిసి ప్రజాగళం సభలో పాల్గొన్న చంద్రబాబు.. తామిద్దరం సీఎంగా ఉన్నప్పుడు ఎప్పుడైనా మీ పట్టా పాసు పుస్తకాలపై మా ఫోటోలు వేసుకున్నామా? అని అక్కడ ఉన్న ప్రజలను చంద్రబాబు అడిగారు. ఆస్తి తాలూకు ఒరిజినల్ పత్రాలు తన దగ్గర ఉంచుకుని, హక్కుదారు చేతికి వాటి జిరాక్స్ కాపీ ఇవ్వడం ఏంటి? అని మండిపడ్డారు. అసలు ప్రజల ఆస్తుల మీద జగన్ అజమాయిషీ ఏంటి? అంటూ దుయ్యబట్టారు. ఇలాంటి వ్యక్తి చేతిలో అధికారం ఉండటం చాలా ప్రమాదకరమని చెప్పారు. ప్రజలు ఇది గ్రహించాలని కోరారు. ఈ మేరకు చంద్రబాబు ట్వీట్ చేశారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శ్రీకాంత్



కొండాపూర్ **(గౌతమ్ న్యూస్ ):** ఎండలో పని చేస్తున్న ఉపాధి హామీ కూలీలకు శుక్రవారం మండల పరిధిలోని శివన్న గూడెం గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్, పంచాయతీ సెక్రెటరీ ఏం.ప్రసన్న ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు దాదాపు 120 మంది ఉపాధి హామీ కూలీలకు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలు ఉదయం తొందరగా వచ్చి పని పూర్తి చేసుకొని ఇంటికి వెళ్ళినట్లయితే వడదెబ్బ బారిన పడకుండా ఉంటామని అన్నారు. గ్రామస్తులు అవసరమైతే తప్ప ఎండలో బయటకు తిరగకూడదని ఎండ తీవ్రత ఎక్కువ నందున ఒక వ్యక్తి రోజు నాలుగు నుండి ఐదు లీటర్ల మంచి నీరు త్రాగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ వసిరామ్ గ్రామ ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలకు సర్వం సిద్ధం!!

### నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాస్ యాదవ్!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్ ):** ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నాగర్ కర్నూల్ పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని కొల్లాపూర్ నాగర్ కర్నూల్ ప్రాంతాలలో ఎన్నికలు ప్రశాంతంగా సజావుగా నిర్వహించేందుకు పోలీసులు సిద్ధంగా ఉన్నట్లు నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాస్ యాదవ్ అన్నారు, నల్లమల్ల అటవీ ప్రాంతంగా రాష్ట్రంలో పేరు ఉన్న నాగర్ కర్నూల్ జిల్లా లోని కొల్లాపూర్ నియోజకవర్గం లోని సమస్యాత్మక గుర్తించడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా అన్నారు, ఇప్పటినుంచి సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందని గ్రామాలలో శాంతి భద్రతల విషయంతో పాటు భద్రత ఏర్పాట్లను పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు, స్థానిక సివిల్ పోలీసుల సహకారంతో కేంద్ర పారా మిలటరీ బలగాలు జిల్లాకు చేరుకున్నాయని ఇప్పటికే పోలీస్ క వత్తు , ఫ్లాగ్ మార్చు ద్వారా ప్రజలను చైతన్యవంతులు చేయడం జరిగిందని ప్రతి రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికలు సజావుగా ప్రశాంతంగా జరిగేది కోసం సహకరించాలని ఎన్నికల ముందు ఒకరోజు ప్రచారాలను ఎన్నికల నిబంధనల ప్రకారం డీజే మైకులతో సహా ప్రచారం గానీ సభలు సమావేశాలు కానీ పెట్టరాదని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు, ఎన్నికల నియమావళి ప్రతి ఒక్కరు పాటించాలని వేసవికాలం సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని ప్రతి ఒక్కరు ఓటింగ్ లో పాల్గొని తమ ఓటు హక్కును వేసి ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలని డీఎస్పీ శ్రీనివాస్ యాదవ్ విజ్ఞప్తి చేశారు, ఎన్నికల సందర్భంగా కొల్లాపూర్ సర్కిల్ పరిధిలోని పెద్దకొత్తపల్లి, కోడేరు, కొల్లాపూర్ నాగర్ కర్నూల్ సర్కిల్ పరిధిలోని బిజినపల్లి, తాడూర్, తెలకపల్లి తదితర పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామాలలో గట్టిగా ఏర్పాటు చేయడం జరిగిందని గతంలో అనుమానితులైన వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం నేర చరిత్ర గల రౌడీషీటర్లను అదుపులో తీసుకోవడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు,

## రాష్ట్రంలో వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచండి , నందిగామ నియోజవర్గంలో మొండితోక జగన్మోహన్ రావు నాయకత్వం బలపరచండి :: జై భీమ్ శ్రీనివాస్ , తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ అధ్యక్షులు



నందిగామ **(గౌతమ్ న్యూస్ ):** రాష్ట్రంలో వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచాల్సిన అవసరం , ఆవశ్యకత బడుగు బలహీన వర్గాలపై ఎంతో ఉందని జై భీమ్ శ్రీనివాస్ తెలిపారు మరొకసారి రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే మరియు నందిగామ నియోజకవర్గం లో మొండితోక జగన్మోహన్ రావు గెలిస్తేనే, అన్ని సంక్షేమ పథకాలు కంటిన్యూ అవుతాయి అన్ని లేకపోతే అన్ని సంక్షేమ పథకాలు ఆగిపోతాయి. అని ఈ సందర్భంగా జై భీమ్ శ్రీనివాస్ తెలిపారు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నందిగామ నియోజకవర్గం లో, మే 13 జరిగే ఎలక్షన్లో 100% పోలింగ్ జరిగే విధంగా నందిగామ నియోజకవర్గ ప్రజలందరూ , సహకరిస్తారని ఆశిస్తున్నట్లు జై భీమ్ శ్రీనివాస్ తెలిపారు

## రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం!!

### కాంగ్రెస్ నాయకులు పగిడాల శ్రీనివాస్ రెడ్డి వెల్లడి!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్ ):** భారతదేశ ప్రధానమంత్రిగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు ప్రియతమ యువ నాయకుడు రాహుల్ గాంధీని దేశ ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేయాలని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి ని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రజా డాక్టర్ పగిడాల శ్రీనివాసరెడ్డి అన్నారు, గత కొన్ని రోజుల నుంచి వనపర్తి జిల్లా కేంద్రంలోని అనేక వార్డులలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు వనపర్తి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కొనసాగుతున్న



ఈ ప్రచారంలో కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజా విశ్వాసం కోల్పోయిన బిజెపి ప్రభుత్వం పార్లమెంట్ ఎన్నికల తర్వాత ఈ దేశంలో కనుమరుగైపోవడం ఖాయమని ఆయన అన్నారు, 10 సంవత్సరాల పాటు దేశాన్ని పరిపాలించిన నరేంద్ర మోడీ పట్ల ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుంది అన్న నమ్మకం ప్రజల్లో కలిగింది అని అన్నారు, కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే అనేక కొత్త సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వాటిని అమలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు, వనపర్తి నియోజకవర్గం లో డాక్టర్ మల్లు రవికి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని ప్రతి కార్యకర్త కూడా శక్తి వంచన లేకుండా పూర్తి చేయాలని ఆయన పిలుపునిచ్చారు, ఎవరు ఎన్ని ప్రయత్నాలు చేసినా వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి టీఆర్ఎస్ పార్టీలు కనిపించకుండా పోతాయని ఆయన ఆశాభావం కృషి చేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు,

# దిగజారుతున్న ప్రజాస్వామ్య విలువలు !!

### ఖద్దరు చొక్కాల నాయకుల చలామణి !!

### బ్రోకర్ నాయకులను నమ్మవద్దు!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో**(గౌతమ్ న్యూస్ ):** ప్రజాస్వామ్యం అనేది ఒక రాజకీయ భావన ప్రభుత్వ ఏర్పాటు విధానం ప్రజల నిర్ణయాలు కలిగి ఉంటాయి, ప్రజాస్వామ్యంలో రెండు ప్రధాన నియమాలను అనుసరిస్తుంది, ఒకటి సమాజంలోని ప్రతి



ఒక్కరు సమానం రెండవదిగా అందరూ స్వాతంత్రాన్ని అనుభవించుట రాజ్యాంగం కల్పించిన హక్కుల్లో ప్రజాస్వామ్య హక్కు ఎంతో కీలకమని చెప్పవచ్చు విలువైంది అయినప్పటికీ అలాంటి ఓటు హక్కు విలువను రాజకీయ అనుభవం లేని కొంతమంది ఖద్దరు చొక్కాల నాయకులుగా చలామణి అవుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు, ప్రజల చేత ప్రజల కొరకు ప్రజలే ఎన్నుకోబడ్డ ప్రభుత్వ విధానాన్ని ప్రజాస్వామ్యం అంటారు, ప్రజల భాగస్వామ్యంతో ఎన్నుకోబడ్డ ప్రజాప్రతినిధులు ప్రజా సమస్యల పైన దృష్టి పెట్టి ప్రజలకు ఎలాంటి కష్టాలు ఆపదలు సమస్యలు వచ్చినా ప్రజాప్రతినిధులుగా ఎన్నుకోబడ్డ రాజకీయ నాయకులు ప్రజలకు రక్షణ కవచంగా నిలబడాలి కానీ ప్రస్తుతం దేశ రాజకీయాలలో ప్రజాస్వామ్యం రాజకీయాలు కలుషితమై పోతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 15 అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవాన్ని జరుపుకోవాలని కానీ ఎక్కడ కూడా ప్రజాస్వామ్య దినోత్సవం అని జరుపుకోకుండా విస్మరిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి, ప్రజలకు ఇప్పటికీ ప్రజాస్వామ్య విలువలు ఓటు ఒక్క విలువ పైన అవగాహన లేకపోవడానికి కారణం గ్రామీణ ప్రాంతాలలో నిరక్షరాశులయిన ఓటర్లను చోటామోటా నాయకులు ఖద్దరు చొక్కాలు పాయింటు చేతిలో సెల్ఫోన్ పెట్టుకొని ప్రజలను ప్రలోభాలకు గురిచేసి మోసపూరితమైన మాటలతో నా ఓట్లు దండుకొని ఈ ప్రజాస్వామ్యాన్ని ప్రజలకు శాపంగా చేస్తున్నారని





విమర్శలు ఉన్నాయి, ఎన్నికల్లో పోటీ చేసే నాయకులు వాళ్ల వాళ్ల సెకండ్ కేడర్ కార్యకర్తలు నాయకులను పెద్ద లీడర్లుగా వాళ్ళు చెప్తే ఓట్లు వేస్తారని నమ్మి లక్షల రూపాయల డబ్బులు ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడానికి ఇస్తున్నప్పటికీ కిందిస్థాయి చోటా నాయకులు అట్టి డబ్బు దిగమింగి ప్రజల నెత్తిన కుచ్చుటోపి పెడుతున్నారని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు తీవ్రస్థాయిలో విమర్శిస్తున్నారు, వెనక ఒక ఓటు లేకపోయినా నేనే రాజు నేనే దొరను నేనే మంత్రి ఈ గ్రామానికి నేనే రా రాజును నేను చెప్పింది ఎమ్మెల్యే మంత్రి వింటాడు అంటూ అమాయక ప్రజలను మాయమాటలతో నట్టేట ముంచుతున్నారని వాళ్ళ వెనుక ఒక ఓటు లేకపోయినా రాజకీయ నాయకులుగా వాళ్ళ పబ్బం గడుపుకోవడానికి గ్రామాలలో రాజకీయ నాయకుల వేషం వేస్తూ చలామణి అవుతున్నారని తెలుస్తుంది, ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రభుత్వం మంత్రులు శాసనసభ్యులు గ్రామస్థాయి లో సర్పంచ్ ఎంపీటీసీలేతో పాటు ప్రజా ప్రతినిధులుగా ఓట్లతో ఎన్నికైన ప్రతి ఒక్కరు ప్రతి ఒక్కరిని సమానంగా చూస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులు ఇతర ఏ చిన్న పని ఉన్న రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలి కానీ ఎన్నికల్లో గెలిచిన తర్వాత ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు లబ్ధి పొందుతున్నారు తప్ప ఏమి ఆశించకుండా ఓట్లు వేసిన అమాయక ప్రజలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరమైపోతున్నారు ,వాళ్ళ గురించి పట్టించుకునే నాధుడే లేడు మొఖం చూసి బొట్టు పెట్టే విధానం ఇప్పుడు ఉన్న రాజకీయ నాయకులలో కనిపిస్తుందని ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రమాణస్వీకారంలు చేస్తున్న నాయకులు ఆ ప్రమాణానికి పంగనామా పెడుతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు, ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులు లబ్ధి పొందకుండా ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని ముఖ్యంగా గ్రామాలలో ఒక్క ఓటు వెనక లేని చోటామోటా నాయకులు తెలిసి తెలియని రాజకీయాలు చేస్తూ ప్రజలను మోసం చేసే విధానానికి స్వస్తి పలకాలని ప్రజలు కోరుతున్నారు, ఎన్నికలు వస్తే చాలు పుట్టలో పాములు బయటికి వచ్చినట్లు ఖద్దరు చొక్కా ఖద్దరు పాయింటు ధరించి దర్జాగా రాజా లాగా తిరుగుతూ మూడు పువ్వులు ఆరుకాయలుగా విరాజిల్లుతున్నారని ప్రజలు అంటున్నారు, ఇప్పటికైనా విలువలు విశ్వసీయత కోల్పోకుండా ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని అధికారంలో ఉన్న ప్రభుత్వం ఎమ్మెల్యేలు మంత్రులు ప్రతి ఒక్కరికి




ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని చోటామోటా నాయకుల మాటలు నమ్మకుండా నేరుగా ప్రజల వద్దకు వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకోవాలని పలువురు కోరుతున్నారు, ఇలాంటి విధానానికి స్వస్తి పలకకుంటే రాబోయే రోజుల్లో ప్రజాస్వామ్యం పై ప్రజలు నమ్మకం కోల్పోయి చివరకు ఓటు వేయడానికి కూడా ముందుకు రావడం కష్టకాలమే అని పలువురు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు,

## మూడు లక్షల 50 వేల మెజారిటీతో బలరాం నాయక్ ను గెలిపించాలి

### 13వ వార్డు కౌన్సిలర్ బుజ్జి వెంకన్న

మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్ ):** మహబూబాబాద్ జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు నందు శుక్రవారం మున్సిపాలిటీ రామచంద్రపురం కాలనీ నందు మానుకోట పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి, గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించిన స్థానిక వార్డు కౌన్సిలర్ బుజ్జి వెంకన్న. బుజ్జి వెంకన్న మాట్లాడుతూ సోనియా గాంధీ ఆశీస్సులతో రాహుల్ గాంధీని ప్రధాన మంత్రిగా చేయడమే లక్ష్యంగా రేవంత్ రెడ్డి ఐదు గ్యారెంటీలను అమలు చేసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో గద్దెనెక్కించే విధంగా అందరం కష్టపడి పని చేయాలి. మాజీ కేంద్రమంత్రి బలరాం నాయక్ మానుకోట జిల్లా కోసం ఎన్నో విధాలుగా కృషి చేశారు. ఏ గడపకు వెళ్లి కదిలించిన రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలి బలరాం నాయక్ ఎంపి కావాలి అని ప్రజలు కోరుకుంటున్నారు. ఈ మెజారిటీ బంపర్ మెజార్టీగా మూడు లక్షల 50 వేలతో గెలిపించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చెయ్యడమే ఏకైక లక్ష్యంగా ముందుకు వెళ్లాలి అని రామచంద్రపురం పార్టీ నాయకులకు సూచనలు ఇచ్చారు. ఆరేంద్ర వెంకటేశ్వర్లు కాంగ్రెస్





పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి అమలు చేసిన ఐదు పథకాలు ప్రతి గడపకు చేరే విధంగా ఉన్నాయి కావున ప్రతి ఇంటికి, ప్రతి గడపకి వెళ్లి ఈ ఐదు గ్యారెంటీ ల గురించి వివరిస్తూ పార్లమెంటు అభ్యర్థిగా బలరాం నాయక్ గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నాం. గతంలో శాసనసభ ఎన్నికల్లో 52 వేల పైచిలుకు ఓట్లతో శాసనసభ్యుల్ని ఎన్నుకున్న అదే విధంగా పార్లమెంట్ సభ్యుని కూడా 3,50,000 పైచిలుకు ఓట్లతో గెలిపించి సోనియాగాంధీకి బహుమతిగా ఇవ్వాలి. గడపగడపకు తిరుగుతూ ప్రతి ఇంటికి నల్ల నీళ్లు వస్తున్నాయా, కరెంట్ బిల్లు జీరో వస్తుందా, మిగతా గ్యారెంటీలు కూడా అమలు చేసే దిశగా కృషి చేస్తాము అని అన్నారు. ఆగస్టు 15వ తారీకు లోపు రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతాం. కుల, మతాలకు అతీతంగా ముందుకు వచ్చి బలరాం నాయక్ చేతి గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించగలరని కోరుతున్నాం. రామచంద్రపురం కాలనీలో ప్రచారంలో పాల్గొన్న ఆరేంద్ర వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, నాగుల మహేందర్, అంబాల లక్ష్మయ్య, దైద రవీందర్, వేల్పుల రాజు, దిండు పోలమ్మ, కొత్తపల్లి కేశవరావు, మహమ్మద్ అప్సరి, గొలుసుల రమ, దుస్సా పూజ, బానోత్ సుజాత, తుమ్మ మహేష్, తప్పెట్ల రాధాకృష్ణ, పసుపులేటి కమలాకర్, దోలి వెంకన్న, రామచంద్రపురం కాలనీలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు అత్యధికంగా పాల్గొని విజయవంతం చేశారు.

## ఎన్టీఆర్ జిల్లా విజయవాడ కమిషనర్ రేట్ మరియునందిగామ ఏసిపి డాక్టర్ రవి కిరణ్ దంపతులు. తిరుపతమ్మ అమ్మవారికి దేవస్థానంలో ప్రత్యేక పూజలు మొక్కుబడి





నందిగామ **(గౌతమ్ న్యూస్ ):** ఎన్టీఆర్ జిల్లా విజయవాడ కమిషనరేట్ పరిధి లోని నందిగామ డివిజన్ ఏసిపి శ్రీ డాక్టర్ రవి కిరణ్ కుటుంబ సమేతంగా శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు వారికి ఆలయ అధికారులు మంగళ వాయిద్యములతో ఘనంగా స్వాగతం పలికి అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేసినారు ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి. రాంబాబు సిబ్బంది పాల్గొన్నారు

## రాష్ట్రంలో వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచండి , నందిగామ నియోజవర్గంలో మొండితోక జగన్మోహన్ రావు నాయకత్వం బలపరచండి :: జై భీమ్ శ్రీనివాస్ , తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ అధ్యక్షులు



నందిగామ **(గౌతమ్ న్యూస్ ):** రాష్ట్రంలో వైయస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచాల్సిన అవసరం , ఆవశ్యకత బడుగు బలహీన వర్గాలపై ఎంతో ఉందని జై భీమ్ శ్రీనివాస్ తెలిపారు మరొకసారి రాష్ట్రంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే మరియు నందిగామ నియోజకవర్గం లో మొండితోక జగన్మోహన్ రావు గెలిస్తేనే, అన్ని సంక్షేమ పథకాలు కంటిన్యూ అవుతాయి అన్ని లేకపోతే అన్ని సంక్షేమ పథకాలు ఆగిపోతాయి. అని ఈ సందర్భంగా జై భీమ్ శ్రీనివాస్ తెలిపారు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నందిగామ నియోజకవర్గం లో, మే 13 జరిగే ఎలక్షన్లో 100% పోలింగ్ జరిగే విధంగా నందిగామ నియోజకవర్గ ప్రజలందరూ , సహకరిస్తారని ఆశిస్తున్నట్లు జై భీమ్ శ్రీనివాస్ తెలిపారు

## వేసవి లో ఆయిల్ పామ్ తోటలను కాపాడుకోవాలి మరియు మార్కెట్ డిమాండ్ ఉన్న పంటలు సాగు చేయాలి......!!

– జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు. మరియన్న





మహబూబాబాద్ బ్యూరో(**గౌతమ్ న్యూస్ ):** శుక్రవారం మహబూబాబాద్ జిల్లా లో పలు ఆయిల్ పామ్ తోటలను జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి జినుగు. మరియన్న సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయిల్ పామ్ రైతులకు వేసవి యాజమాన్యం, కలుపు యాజమాన్యం, గ్రీన్ మ్యాన్యూర్ (పచ్చి రొట్ట ఎరువులు),అంతర్ పంటల గురించి, ఎరువుల వాడకం గురించి రైతుకు పలు సాంకేతిక సలహాలు సూచనలు చేశారు. అలాగే నూతన రైతులు పంట మార్పిడి చేసి, మార్కెట్ డిమాండ్ ఉన్న ఆయిల్ పామ్, ఉద్యాన పంటలు, మల్బరీ తోటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయిల్ ఫెడ్ అధికారి నాగరాజు, రైతులు ప్రతాపనేని. పుల్లయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జాకీర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం



మెట్టుపల్లి (**గౌతమ్ న్యూస్ ):** కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నరసింగరావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ ఎంపీ అభ్యర్థి జీవన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మెట్పల్లి పట్టణంలోని ఏడో వార్డు కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జాకీర్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హఫీజ్ నదీమ్, చాంద్, మాజీద్, జుబేర్, హమీద్, అప్సర్, ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

## నిస్సహాయ స్థితిలో ఉన్న వృద్ధురాలికి సహకారం అందించిన

### సమ్మి గౌడ్ ఫౌండేషన్



మానుకోట జిల్లా నెల్లికుదురు (**గౌతమ్ న్యూస్ ):** మానుకోట జిల్లా, నెల్లికుదురు మండల కేంద్రంలో నిరుపేదరాలు అయినా బుచ్చమ్మ నిస్సహస్థితిలో భర్త, పిల్లలు లేక ఒంటరిగా జీవిస్తున్న ఆమె దీన పరిస్థితి చూసి దాసరి ప్రకాష్ చలించిపోయి తన మిత్రుడైన కేసముద్రం మండలం చెందిన సమ్మయ్య గౌడ్ కి బచ్చమ్మ పరిస్థితి వివరించడంతో సమ్మిగౌడ్ ఫౌండేషన్ ద్వారా బుచ్చమ్మ కి తన జీవితాంతం తినడానికి బియ్యం మరియు నిత్యవసర సరుకులను అందిస్తానని సమ్మి గౌడ్ చెప్పడం జరిగింది. సమ్మిగౌడ్ ఫౌండేషన్ వారు అందించినటువంటి బియ్యం, నిత్యావసర సరుకులను శుక్రవారం దాసరి ప్రకాష్ వారి మిత్ర బృందంతో కలిసి బుచ్చమ్మ కి నిత్యావసర సరుకులు, బియ్యం అందించడం జరిగింది. ఈ సందర్భంగా దాసరి ప్రకాష్ వారి మిత్రబృందం మాట్లాడుతూ పేదల కోసం ఆలోచిస్తూ, వారి కష్టాలను తీరుస్తూ, కలలను సాకారం చేస్తున్నా సమ్మి గౌడ్ ఫౌండషన్ కి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల బాబుగౌడ్, మహేందర్, శ్రీధర్, సరేష్, ప్రశాంత్ ఉన్నారు.

## నర్సాపూర్ మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన సూర్యం చౌహన్

### కేరళ ఎంపీ సురేష్, ఆవుల రాజి రెడ్డి, నర్సాపూర్ మాజీ శాసనసభ సభ్యులు మదన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో



నర్సాపూర్(**గౌతమ్ న్యూస్ ):** శివంపేట మండలంలోని బిక్య తండా గ్రామపంచాయతీకి చెందిన సూర్యం చౌహన్ కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో కేరళ ఎంపీ సురేష్ గారి సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీ నుండి మాజీ శాసనసభ్యులు మదన్ రెడ్డి గారి మరియు ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మహిళా అధ్యక్షురాలు సుహాసిని రెడ్డి గారి ఆధ్వర్యంలో మాజీ నర్సాపూర్ ఆత్మ కమిటీ డైరెక్టర్ సూర్యం చౌహన్ ఈరోజు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకట్రామిరెడ్డి , జాతీయ సేవా రత్న అవార్డు గ్రహీత బండారి గంగాధర్ , వేణు తదితరులు పాల్గన్నారు

## శివంపేట్ మండల కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం నిర్వహించిన

### శివంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్



నర్సాపూర్ (**గౌతమ్ న్యూస్ ):** శివంపేట మండలంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్ గారి ఆధ్వర్యంలో మండల కమిటీలు మరియు గ్రామ కమిటీల అధ్యక్షుల సమావేశము నిర్వహించుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలంమధు ముదిరాజు గారిని గెలిపించుకోవడం కోసం చర్చించి ఇంటింటి ప్రచారం నిర్వహించుకోవాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి లక్ష్మి కాంతారావు సీనియర్ నాయకులు బి శ్రీనివాస్ నారాయణ రమేష్ సత్యనారాయణ కందికొండ అశోక శ్రీనివాస్ రాఘవరెడ్డి తిరుపతి ప్రశాంత్ నరసింహ చారి మహేష రాజు మరియు గ్రామ కమిటీ అధ్యక్షులు మండలానికి చెందిన అనుబంధ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు


# రాజ్యాంగంపై రాద్ధాంతం ఎందుకు!!

## రాజ్యాంగం రద్దు అవుతుందా!!

## ఎన్నికల ప్రచారంలో రాజ్యాంగంపై రాదాంతం!!




నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(**గౌతమ్ న్యూస్ ):** భారత ప్రభుత్వం నిర్మాణం ఎలా ఉండాలి పరిపాలన ఎలా జరగాలి అనే విషయాల తో పాటు అనేక చట్టాలు హక్కులు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజల సంక్షేమం కోసం రెండు సంవత్సరాల 11 నెల 18 రోజులు కష్టపడి రచించిన రాజ్యాంగం ఉంటుందా లేదా అనే అనుమానం దేశ ప్రజల్లో నెలకొన్నది గత కొన్ని రోజుల నుంచి ఎన్నికల ప్రచారంలో బిజెపి అగ్ర నాయకులు స్వార్థం కోసం స్వార్థ స్వలాభాల కోసం అధికార దాహం కోసం రాజ్యాంగాన్ని పూర్తిగా రూపుమాపడానికి కుట్ర చేస్తుందని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేస్తామని ఆ పార్టీ అగ్ర నాయకులు ఎన్నికల ప్రసంగాలలో ప్రసంగించడం తో బిజెపి ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల ప్రచారంలో రాజ్యాంగం రద్దు అంశం ప్రచార అస్త్రంగా మలుసుకున్నారు, పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందడానికి ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం 2024 పార్లమెంటు ఎన్నికల్లో తిరిగి మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ ఎస్టీ ఓబీసీ రిజర్వేషన్ల రద్దుతోపాటు దేశానికి దిక్సూచి లాంటి రాజ్యాంగాన్ని పూర్తిగా రద్దు చేసేందుకు కుట్ర పన్నుతున్నట్లు ప్రతిపక్ష పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో విమర్శలు పెక్కు పెట్టింది ఇటీవల ఎన్నికల ప్రచారంలో భాగంగా స్వయంగా బిజెపి అగ్ర నాయకులు రాజ్యాంగంపై రాద్ధాంతం చేస్తూ ఎన్నికల ప్రచారంలో బిజెపి తిరిగి అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని పూర్తిగా రూపుమాపుతామని తొలగిస్తామని విషయాన్ని ఆ పార్టీ పెద్దలు ప్రచారంలో బహటంగా చెప్పడం మింగుడు పడని ప్రతిపక్ష పార్టీలు రాజ్యాంగం పైన బిజెపి చేస్తున్న కుట్రను బట్టబయలు చేస్తుంది, దేశ నిర్మాణం కోసం 1950 జనవరి 26న రాజ్యాంగం అమల్లోకి వచ్చింది అప్పటినుంచి భారతదేశానికి గణతంత్ర ప్రతిపత్తి వచ్చింది, రాజ్యాంగం అమలు తర్వాత దేశానికి సర్వ సత్వ ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ అవతరించింది అప్పటినుంచి దేశవ్యాప్తంగా జనవరి 26న ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నాం, ఈ సందర్భంలో ఎన్నికల మోజులో అధికార దాహం కోసం రాజ్యాంగం అనే మాటను పదే పదే వాడుకుంటున్నారు ప్రబోద్ధులు రాజ్యాంగాన్ని రచించిన




డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు ఆయన ఆత్మ గోషించకుండా పాలక ప్రభుత్వాలు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని రాజ్యాంగాన్ని రద్దు చేసే అంశము రాజ్యాంగం లోని అంశాలను సవరించడం వంటి తప్పుడు విధానాలను మానుకోవాలని అణగారిన వర్గాల ప్రజలు హెచ్చరిస్తున్నారు, వచ్చే ఎన్నికల తర్వాత ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటుందో రాజ్యాంగంపై ఏ విధమైన నిర్ణయాలు ఉంటాయో వేచి చూడాల్సి ఉంది,

# రోల్లపాడు ప్రాజెక్టుకు ఈసారైనా మోక్షం కలిగేనా

టేకులపల్లి (**గౌతమ్ న్యూస్ ):** టేకులపల్లి మండలం రోల్లపాడు ప్రాజెక్టు శంకుస్థాపన చేసి దశాబ్ద కాలం కావస్తున్న దాని గురించి పట్టించుకున్న నాధుడే లేదని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ టేకులపల్లి మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లు అన్నారు. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ టేకులపల్లి గ్రామ ముఖ్యుల సమావేశంలో కల్తి వెంకటేశ్వర్లు ప్రసంగిస్తు రోల్లపాడు ప్రాజెక్టు గతంలో ఇల్లందు నియోజకవర్గానికి నీళ్లు అందించే విధంగా శంకుస్థాపన చేసిన ఆనాటి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తరువాత ఆ ప్రాజెక్టును డిజైన్ చేసుకొని తన నియోజకవర్గమైన సత్తుపల్లి వైపు మల్లించుకున్నాడని ఎమ్మెల్యే కోరం కనకయ్య కు తెలుసని అయినా దాని గురించి మాట్లాడకపోవడం చిత్రంగా ఉందని వారు అన్నారు.నేడు రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచిన కోరం కనకయ్య గారు ఈసారైనా ఈ ప్రాజెక్టు గురించి మంత్రి తుమ్మల నాగేశ్వరావు గారిని అడుగుతారా లేదా అనేది టేకులపల్లి మండల ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. 2018 లోనే సీతారామ ప్రాజెక్టు రోళ్ళపాడు ప్రాజెక్టుపై ఆందోళన చేసిన శంకుస్థాపన గురించి నిలేసిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ఆవునూరి మధు,టేకులపల్లి మండల కార్యదర్శి కల్తి వెంకటేశ్వర్లతో పాటు మరో పదిమంది మీద కేసు నమోదు చేసి అక్రమంగా జైలులో నిర్బంధించారు. ఆనాడే సీతారాం ప్రాజెక్టుపై అనేక ఆందోళన చేసామని పాలకులు ప్రభుత్వాలు పట్టించుకోలేదని వారన్నారు.తలాపున గోదావరి ఉన్న సుక్క నీరు లేకుండా రైతాంగం మొత్తం నానా ఇబ్బందులు పడుతుంటే రోల్లపాడు ప్రాజెక్టు తీసుకువచ్చి రైతుల కాలు కడుగుతాం అని చెప్పి ప్రగల్బాలు పలికిన మంత్రులు ఎమ్మెల్యేలు రిలీజ్ అని పేరుతోటి వారి నియోజకవర్గాలకు మల్లించుకొని ఇక్కడ మెజార్టీ ఆదివాసి ప్రజలకు అన్యాయం చేశారని ఇది మంచి పద్ధతి కాదని ఆయన అన్నారు ఇప్పటికైనా రోలపాడు ప్రాజెక్టును రీడిజన్ చేసి ఇల్లందు నియోజకవర్గానికి నీళ్లు



అందించాలని రైతాంగాన్ని కాపాడాలని అది కూడా ఈ వ్యవసాయ సంవత్సరానికి అందించాలని ఆయన అన్నారు. గతంలో ఎనిమిది వేల కోట్ల నిధులు సరిపోవటం లేదని మరల 13వేల కోట్లు విడుదల చేయించుకొని ప్రాజెక్టును పట్టించుకునే పరిస్థితుల్లో కూడా లేరని వారి సందర్భంగా తెలియజేశారు రోలపాటు ప్రాజెక్టు ప్రారంభమవుతే లక్షలాది ఎకరాల పంటలకు సస్యశ్యామలం కలుగుతుందని ఇది ప్రభుత్వాలు పాలకులు ఆలోచన చేయాలని వారు అన్నారు. ఒకపక్క ఓసీల పేరుతో టేకులపల్లిని వినాశనం చేస్తూ మరోపక్క రోళ్ళపాడు ప్రాజెక్టు నీళ్లు వస్తే వ్యవసాయం పండించుకుంటారని పాలకులు కుట్రలు ఫన్నీ దీన్ని బూడిదగడ్డగా మార్చడం కోసమే రోల్లపాడు ప్రాజెక్టు చేయడం లేదనేది మాకు అర్థమవుతుంది. ఇప్పటికైనా టేకులపల్లి మండల ప్రజలు ఆలోచన చేసి టేకులపల్లి మండల పరిరక్షణకై రోల్లపాడు ప్రాజెక్టు కట్టే వరకు పోరాటాలు నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జోగా సతీష్ నాగరాజు మోహన్ వెంకటేష్ విష్ణు శంకర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి ఆపేదెవరు.... అడిగేదెవరు

## వాగులో నుండి అక్రమ ఇసుక తోలకాలు

## కమిషన్లు దండుకుంటున్న బ్రోకర్లు

## నిద్రమత్తులో అధికారులు

టేకులపల్లి (**గౌతమ్ న్యూస్ ):** మండలంలో ఇసుకాసురులు రెచ్చిపోతున్నారు. పగలు రాత్రి తేడా లేకుండా ట్రాక్టర్లతో ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు. పొద్దు అదుపూ లేకుండా జరుగుతున్న ఈ వ్యవహారంలో కొందరు అధికారుల పాత్ర కూడా ఉందనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెళ్తే మండలంలో గృహ నిర్మాణం జరిగే వాటికి ఇసుక తరలింపు చూస్తున్నారు. సంబంధిత అధికారుల నుండి అనుమతి పొంది ఇసుకను రవాణా చేసుకోవలసి ఉండగా అవేమీ లేకుండా అక్రమ మార్గంలో స్థానిక ట్రాక్టర్ల యజమానులతో డీల్ కుదుర్చుకొని అక్రమంగా ఇసుక రవాణాకు గుత్తేదారు తెరలేపాడు.రాత్రి పగలు తేడా లేకుండా ఇసుక ట్రాక్టర్లు రయ్యి రయ్యిమంటూ. అడ్డగోలుగా ఇసుక అక్రమ రవాణా వల్ల భూగర్భ జలాలు అడుగంట్టుతున్నాయని చుట్టుపక్కల రైతులు వాపోతున్నారు. సంబంధిత రెవెన్యూ, మైనింగ్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఫలితం మాత్రం శూన్యంగా మారిపోయిందని వాగులో పరిసరాల ప్రాంతాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాల్సిన రెవెన్యూ, మైనింగ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడంతో అక్రమార్కులు అదే అదునుగా ఇసుక రవాణా జోరుగా కొనసాగిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇసుక మాఫియా ఆగడాలకు




అడ్డుకట్ట వేయాలని రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు. తదితర గ్రామాలలో సంబంధిత అధికారుల నిఘా ఉన్నప్పటికీ అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్టు విశ్వాసనీయ సమాచారం. సంబంధిత అధికారుల కొంతమంది సహాయ సహకారాలతో అక్రమ వ్యాపారాలు నిరంతరంగా కొనసాగుతూనే ఉన్నాయి. దాంతో చర్యలు తీసుకోవాల్సిన అధికార యంత్రాంగానికి మండలంలో నిలుపుదలలేని అక్రమ వ్యాపారం ఒక సవాల్ గా మారింది. చాటుమాటున జరిగే వ్యాపారాలపై అధికార యంత్రం ఎంత నిఘా పెంచినప్పటికీ అక్రమాలను నియంత్రించే ఆయా శాఖలలోని అధికారులతో రహస్య ఒప్పందం కుదర్చుకొని అక్రమ వ్యాపారాలు సాగిస్తుండడంతో మండల ప్రజలు అలాంటి అధికారులపై ఉన్నత అధికారులకు సంబంధిత అధికారులు నివేదిక అందజేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రకృతికి విరుద్ధమైన పనులను నియంత్రించకపోతే సహజ వనరులకు తీవ్ర ఆటంకం కలిగే అవకాశం ఉందని మండల ప్రజలు, విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా నియంత్రణ శాఖ అధికారులు అక్రమ వ్యాపారాలను నియంత్రించాలని మండల ప్రజలు సూచిస్తున్నారు.ఒక్క ట్రాక్టర్ లోడుకు దొడ్డు ఇసుకకు రూ.3 వేల నుంచి రూ.5వేల వరకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. సన్న ఇసుక కావాలంటే అదే వాగులో కూలీలతో పట్టపగలే జాలిపట్టి సన్న ఇసుకను ఒక్కో లోడుకు రూ.5 వేల నుంచి రూ.8వేల వరకు విక్రయిస్తున్నారు. ఇంత దర్జాగా అక్రమార్కులు వాగులోనే ఇసుకను జాలి పట్టి మరి సరఫరా చేస్తున్నారంటే ఇదంతా అధికారులకు తెలియకుండానే జరుగుతుందా? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇసుక అక్రమ రవాణాకు అధికారులే తెరలేపుతున్నారెమోనని గ్రామాల్లో పలువురు ఆరోపణలు చేస్తున్నారు. వాగులో ఇసుకాసురులకు ఒక వరప్రదాయినిగా మారిందని, పట్టపగలే ఇసుకను ఇష్టారాజ్యంగా తరలిస్తుండడం గమనార్హం.

# 82 వ వార్డు లో మలసాల భరత్ కుమార్ విస్తృత ప్రచారం

## ఫ్యాన్ గుర్తుకే మా ఓటు అంటూ జై కొడుతున్న జనం

అనకాపల్లి (**గౌతమ్ న్యూస్ ):** జీవీఎంసీ 82 వార్డులో కార్పొరేటర్ మందపాటి సునీత,జానకిరామరాజు ఆధ్వర్యంలో వైఎస్సార్ సిపి పార్టీ కే ఓటు వేయాలని,ఇంటింటికి ఎన్నికల ప్రచారం శుక్రవారం న్యూ కాలనీలో అనకాపల్లి నియోజకవర్గ అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్, పార్లమెంట్ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు కు మద్దతుగా ప్రచారం చేశారు.ఈ కార్యక్రమం ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ పాల్గొని,ఇంటింటికి వెళ్లి వైయస్సార్ పార్టీ కరపత్రాన్ని ఇంటింటికి వెళ్లి అందిస్తూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు అడుగడుగునా మలసాల భరత్ కుమార్ కు ప్రజల నుండి ఆదరణ లభిస్తుంది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మళ్ళీ అధికారుల్లోకి వస్తే ఈ ప్రాంతంలోని యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన చెప్పారు.అనకాపల్లి లో గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా పేదవారికి గృహాలు మంజూరు చేశారని, ప్రభుత్వ



పథకాలన్నీ నేరుగా మహిళలకు అందించారని భరత్ కుమార్ చెప్పారు. ప్రజలకు ఎన్నడు మేలు చేయని తెలుగుదేశం పార్టీ, మళ్లీ ప్రజలను ఓట్లు అడిగేందుకు వస్తోందని,ఆ పార్టీని నమ్మద్దని భరత్ విజ్ఞప్తి చేశారు.. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సిపి నాయకులు డాక్టర్ రామ్మూర్తి, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పలకా రవి, ఉగ్గిన శ్రీనివాసరావు, పలక సత్యనారాయణ, ములును శ్రీనివాసరావు, అల్ల త్రినాథ్,మొగులపల్లి సుభద్ర, మొగులపల్లి సుబ్బారావు, గైపురి రాజు,కుండల రామకృష్ణ,కోండ్రం సత్తిబాబు,చింతా రాంజి, మొల్లేటి మూర్తి, కడిమిశెట్టి సతీష్, కడిమిశెట్టి లక్ష్మణరావు, గుండా రమేష్ గుప్తా,పసుమర్తి రాము, గుండా శ్రీరామ్, కంచర్ల శ్రీను, సుధీర్, రాజేశ్వరి, గ్రంధి శంకర్, పివెంకట్రావు, శ్రీధరాలమనోజ్,సోమోదుల హేమ, డొంక సత్తిబాబు,పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## కోరం పుల్లయ్య పార్థివ దేహం పై పూలమాలవేసి నివాళులర్పించిన బయ్యారం ప్రెస్ క్లబ్ సభ్యులు



బయ్యారం(**గౌతమ్ న్యూస్ ):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య తండ్రి కోరం పుల్లయ్య టేకులపల్లి మండలంలోని వారి స్వగ్రామం కోయగుడెం నందు పరమపదించారని తెలిసి శుక్రవారం వారి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని బయ్యారం మండల ప్రెస్ క్లబ్ తరుపున ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సంకపల్లి సుమన్ రెడ్డి,సభ్యులు నాయిని ఇంద్రారెడ్డి, నీలారపు సంపత్,వల్లేపల్లి కపిల్,చామర్తి వినయ్, దొంతు నర్సయ్య,రచ్చ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పుట్టినరోజు వేడుకలు



ఏటూరునాగారం (**గౌతమ్ న్యూస్ ):** ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: టిఆర్ఎస్వి ములుగు జిల్లా నాయకులు దుర్గం రాజ్ కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులు మరి లక్ష్మణ్ బాబు పుట్టినరోజు సందర్భంగా ముందుగా శుభాకాంక్షలు తెలియజేస్తూ పేదల పెన్నిధి బలుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నేనున్నానని మంచి మనసున్న నాయకుడు కార్యకర్తలకు వెండి ధైర్యం ఇచ్చే నాయకుడు ఏ చిన్న సమస్య వచ్చిన నేనున్నా అని ముందు నడిచే నాయకుడు ఏనుదంటే నాయకుడు ఏ కార్యకర్తకు ఏ సమస్య వచ్చినా నేనున్నానని ధైర్యం చెప్పే నాయకుడు ములుగు జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకుల మరి లక్షణ్ రావు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డి మహేందర్, బి ప్రశాంత్, జై శివాజీ, కే రాజబాబు, బి నరేదర్, జ సాయి , రామ్, చరణ్, తేజ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ ఆలోచించి ఓటు వేయాలి... (ఎంపి అభ్యర్థి)డిప్యూటి సిఎం ముత్యాలనాయుడు

### వైసీపీ ప్రభుత్వ హయాంలోనే ఎనలేని అభివృద్ధి.. ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్

### కాపు జాతిని తాకట్టు పెట్టినా వారిని నమ్మొద్దు.. కొండా రాజీవ్ గాంధీ



అనకాపల్లి (**గౌతమ్ న్యూస్ ):** సబ్బవరం, మే,03. చంద్రబాబుకు సీఎం జగన్ పరిపాలనకు మధ్య ఉన్నపరిపాలన వ్యత్యాసానికి ప్రజలు గమనించి ఆలోచన చేసి సంక్షేమం ప్రభుత్వాన్ని ఏదో మోసం చేసిన ప్రభుత్వం ఏదో గమనించి ఓటు వేయాలని, పార్లమెంట్ అభ్యర్థిగా చిన్న కుటుంబం నుండి వచ్చిన తనకు అవకాశం కల్పించాలని, ప్రతి కార్యకర్తకు ప్రజలకు నిత్యం అందుదుబాటులో ఉంటూ సేవ చేసే అవకాశం కల్పించాలని, అక్కడి నుండో వచ్చిన వలస నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండలేరని, మండలంలోని ఇరువాడ గ్రామంలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ముత్యాలనాయుడు తెలిపారు. కరోనా కష్ట కాలంలో ప్రజలందరినీ ఆదుకున్న ప్రభుత్వాన్ని అందరికీ అందుబాటు అంటూ సేవ చేసిన స్థానికుడినైనా తనని, పేదలందరికీ భాధ్యతగా పింఛను అందించే ప్రభుత్వాన్ని, సంక్షేమ పథకాలు మరింతగా మెరుగు పరచి ప్రజలకు మరో అడుగు ముందుకేసి మంచి చేసే ప్రభుత్వాన్ని ఆదరించి స్థానిక నాయకత్వాన్ని బలపరచాలని ఎమ్మెల్యే అభ్యర్థి అన్నంరెడ్డి అదీప్ రాజ్ తెలిపారు. కాపు జాతిని నిలువునా తాకట్టు పెట్టినా పవన్ కళ్యాణ్ ను ఎట్టి పరిస్థితుల్లోనూ విశ్వసించవద్దని, వార్డు స్థాయి నుండి డిప్యూటీ సీఎం స్థాయి వరకు ఎదిగిన నిజమైన ప్రజానాయకుడు స్థానికంగా నిరంతరం అందుబాటులో ఉండే నాయకులను గెలిపించాలని, గుంపులు గుంపులుగా కూటమి అభ్యర్థులు వచ్చిన ప్రజల గుండెల్లో ఉన్న సిఎం జగన్ గెలుపుని ఆపలేరని జిల్లా గ్రంథాలయ శాఖ ఛైర్మన్ కొండా రాజీవ్ గాంధీ పేర్కొన్నారు. అనంతరం ఎంపి,ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని, తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో.. పెద్ది



నల్లబెల్లి (**గౌతమ్ న్యూస్ ):** మండలంలోని రంగాపురం రామతీర్థం గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రచార సభలో మాట్లాడుతూ.... క్రితం ఏడాది మే 16న చెరువులు మత్తడి పోయించిన చరిత్ర కేసీఆర్ గారిది కానీ ఇప్పుడు నీళ్ల కోసం గొంతెండే పరిస్థితి నెలకొంది .దీనికి కారణం ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో ఉన్న నేటి ప్రాజెక్టుల మీద అవగాహన ముందు చూపు లేకపోవడం కాంగ్రెస్ చెప్పినా 6 గ్యారంటీలు నమ్మి మోసపోయాం అన్న భావన ప్రజల్లో ఇప్పుడు వచ్చింది. ఒకప్పుడు పంటల కోసం కాలం కాకపోతే రైతులు మేఘాల వైపు చూసే వాళ్ళు కానీ ఇప్పుడు కేసీఆర్ వైపు చూస్తున్నారు వడగళ్ల వల్ల పంట నష్టపోయిన రైతులకు పదివేల రూపాయలు నష్టపరిహారం అందించిన మహానుభావుడు కేసీఆర్ ఈరోజు రైతుల కోసం 50 శాతం సబ్సిడీ తో వ్యవసాయ యాంత్రీకరణ పథకాన్ని తీసుకువచ్చాను. ఆ పథకాన్ని అమలు చేస్తే ఎవరో ఒకరు రైతులు బాగుపడే వాళ్ళు కదా నేను ఇంత కష్టపడి ప్రజల కోసం చరిత్రలో నిలిచిపోయే పనులు చేస్తే ప్రజలుగా నన్ను పక్కన పెట్టి ఇంత నష్టపరుస్తారని కలలో కూడా అనుకోలేదు నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు డిపిఎం 38 ద్వారా నీళ్లు పొలాల్లోకి ఎలా వచ్చాయో ఒకసారి మీరే ఆలోచించుకోండి తెలంగాణలోని 18 సంవత్సరాల పైబడిన ప్రతి మహిళకు మహాలక్ష్మి పథకంలో నెలకు 2500 రూపాయలు ఇస్తానని చెప్పి ఇప్పటికి ఐదు నెలలు గడుస్తున్నా కానీ ఇంతవరకు ఒక్క రూపాయి కూడా మహిళల ఖాతాలో వేయలేదు ఒకసారి ఓడిపోయిన పరవాలేదు నేను ప్రజల మనిషిని 24 గంటలు ప్రజలు పక్షాన ఉండి ప్రజల కోసమే కొట్లాడుతాను అని ఉద్వేగంగా ప్రసంగించారు.కారు గుర్తుకే ఓటు వేసి మాలోత్ కవిత గారిని గెలిపించి మొన్న నాకు జరిగిన నష్టాన్ని పూరించాలి మోసంతో గద్దెనెక్కి రైతులను ప్రజలను ఇంత ఇబ్బందులు పెడుతున్న కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలంటే ఈసారి కారు గుర్తుకే ఓటేసి మాలోత్ కవితను గెలిపించాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న ,మండల పార్టీ అధ్యక్షులు ,ఎంపీపీ ,పి ఎస్ సి ఎస్ చైర్మన్ ,వైస్ చైర్మన్, ఎంపిటిసిలు, తాజా మాజీ సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ఆర్ఎస్ఎస్ కన్వీనర్లు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ



ఏటూరునాగారం(ములుగు)(**గౌతమ్ న్యూస్ ):** ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: ములుగు కలెక్టర్ ఆఫీస్ లోని సమావేశ మందిరంలో ములుగు జిల్లాలోని జిల్లా ఆసుపత్రి వైద్యాధికారులకు, జిల్లాలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ ఏటూరు నాగారం, వెంకటాపురం వైద్యాధికారులకు మరియు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నీ వైద్యాధికారులకు జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ నెలవారీ రివ్యూ సమావేశము నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ వైద్యాధికారులు నెల, నెల వారి సేవలను మెరుగుపరుచుకోవాలని జిల్లాలోని గిరిజన ప్రజలకు ఉత్తమ సేవలు అందించాలని ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 100 శాతం ప్రసవాలను జరిగేలా చూడాలని , ప్రైవేట్ ఆసుపత్రులందు ప్రసవాలు ప్రోత్సహించకూడదని, క్లిష్టతరమైన గర్భిణీలకు ఉత్తమ సేవలు అందించాలని, వారిపట్ల పక్కా ప్రణాళికలు ఏర్పాటు చేసుకొని



వారికి రవాణా సౌకర్యాలు ముందస్తుగా ఏర్పాటు చేసుకునే విధంగా ఆశా కార్యకర్తలను, ఏఎన్ఎం లను సమన్వయంతో రూపొందించుకోవాలని కోరారు . ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవానికి చేరువలో ఉన్న వారి వివరాలను ప్రదర్శించాలని తెలిపారు. తరచుగా ఆశ కార్యకర్తలతో గర్భిణీ స్త్రీలు వారి సేవలపై సమావేశాలు ఏర్పాటు చేసి , వైద్యాధికారులు సిబ్బంది వారికి తగు సూచనలు అందించాలని తెలిపారు. డిప్యూటీ డిఎంహెచ్ ఓ జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించాలని, మాతా శిశు సంరక్షణ సేవలపై వారు పర్యవేక్షించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు ఉన్నతమైన సేవలు అందేలా తగు సూచనలు చేయాలని తెలిపారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని సమీక్షిస్తూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని సిబ్బంది సమన్వయంతో, వ్యాధి నిరోధక టీకాలకు సంబంధించిన వివరాలను ఎంట్రీస్ టీకాలకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్డేట్ చేయాలని తెలిపారు . జాతీయ క్షయ వ్యాధి నివారణ కార్యక్రమాన్ని సమీక్షిస్తూ ఉన్నతమైన సేవలు అందించాలని, క్షయ రహిత సమాజాన్ని నిర్మించాలని కోరారు. తెలంగాణ డయాగ్నొస్టిక్ హబ్ యొక్క సేవలు మెరుగుపరచుకోవాలని రోగులకు ఎప్పటికప్పుడు వారి రోగనిర్ధారణ టెస్టులు, వాటికి సంబంధించిన వివరాలను అందించాలని ఆదేశించారు. రాబోవు వర్షాకాలం ని ఉద్దేశించి మాట్లాడుతూ జాతీయ కీటక జనత నియంత్రణ కార్యక్రమం పై దానికి సంబంధించిన యాక్షన్ ప్లాన సిద్ధం చేసుకోవాలని, క్లిష్టతరమైన గ్రామాలపై ప్రత్యేకమైన దృష్టి పెట్టాలని, జ్వరాలకు సత్వర చికిత్సలు అందించాలని వైద్యాధికారులను కోరారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వెంకటాపురం వైద్యాధికారులతో ఆసుపత్రి నందు సమస్యలపై ఆరా తీశారు. ఆసుపత్రికి కావలసిన పరికరాలు ఇన్ఫ్రా స్ట్రక్చర్ గురించి వివరాలు అందించాలని వైద్యాధికారులను కోరారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఏటూర్ నాగారం ను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రత్యేక వైద్యం నిపుణుల సేవలు ప్రజలకు అందే విధంగా చూడాలని దంత వైద్య సేవలు, స్త్రీ వైద్య నిపుణుల సేవలు, పల్మనాలజీ సేవలు, పీడియాట్రిక్స్ సేవలు, ఫిజియోథెరపీ సేవలు ,అనెస్తీషియా సేవలు మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు. ప్రతి రివ్యూ మీటింగ్ నందు ప్రతి ప్రోగ్రాం ఆఫీసర్ తప్పకుండా హాజరు కావాలని ఆదేశించారు. వచ్చే నెలలో జరగబోయే మీటింగ్కు వైద్యాధికారులు మెరుగైన ప్రగతి తీరుతో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ యొక్క సమావేశంలో డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ జగదీష్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ డాక్టర్ సురేష్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వెంకటాపురం వైద్యాధికారులు ప్రోగ్రాం ఆఫీసర్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన వైద్యాధికారులు జిల్లా కార్యాలయం డెమో తిరుపతయ్య మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సంపతిపురం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న టీడీపీ మాజీ ససనసభ్యలు పీలా గోవింద సత్యనారాయణ



అనకాపల్లి (**గౌతమ్ న్యూస్ ):** సంపతిపురం పంచాయతీ లో ఉపాధి హామీ పథకం పనిచేసే ప్రజలు తో మన ఉమ్మడి పార్టీలు అనకాపల్లి అసంబ్లీ అబ్యర్ది. కొణతాల రామకృష్ణ కి, ఉమ్మడి పార్టీలు అనకాపల్లి పార్లమెంట్ అబ్యర్ది. సీఎం రమేష్ కి మద్దతు గా మన ప్రియతమ నాయకులు అనకాపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జి . పీలా గోవింద సత్యనారాయణ ప్రచారంలో పాల్గొవడం జరిగింది ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున తెలుగుదేశం, జనసేన, బీజేపి పార్టీలు నాయకులు,గ్రామ పెద్దలు మహిళలు .యువకులు .ప్రజలు పాల్గొన్నారు

## నెల రోజులు అయినా కూలీలకు అందని డబ్బులు




నల్లబెల్లి(**గౌతమ్ న్యూస్ ):** గ్రామాల్లో వలసలను నివారించేందుకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న జాతీయ ఉపాధి హామీ పథకం నేడు కూలీల పొట్ట నింపడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి గతంలో ఈజీఎస్ పథకము రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉన్నపుడు పనులు చేసే ప్రతి చోట తాగునీటి వసతితో పాటు మెడికల్ కిట్లు, నీడ కోసం టెంట్లు, టార్పాలిన్లు ఏర్పాటు చేసేవారు. అలాగే గడ్డపారలు పారలు తట్టలకు సైతం కూలీలకు డబ్బులు మంజూరయ్యేవి. నేడు ఉపాధి హామీ పనులు కేంద్ర ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకున్న తర్వాత పైన పేర్కొన్న ఏ ఒక్క వసతి కల్పించకపోవడంతో మండుటెండలో మగ్గుతూ కనీస వసతులు కల్పించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కూలీలు వాపోతున్నారు. అంతేకాకుండా మహిళలు, పురుషులకు ఒకే కూలి చెల్లించేందుకు కేంద్రం నిర్ణయం తీసుకోవడంపై పురుషులు ఉపాధి పనులు ఏట్టికి చేసినట్లు అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే పనుల్లో ఉపయోగించే గడ్డపారను ఒకసారి సాన పెడితే వంద రూపాయలు ఖర్చు అవుతుందని దీంతో తమకు నష్టం కలుగుతుందని చెబుతున్నారు . ఇదిలా ఉంటే ,....మండలంలోని 29 గ్రామపంచాయతీలో 682 జాబు కార్డులు ఉన్నాయి 11,204 మంది కూలీలు ఉపాధి పనులు చేస్తున్నారు. గత ప్రభుత్వాలు ఒక్కో కూలికి రూ .272 చెల్లిస్తే నేడు కేంద్రము రూ. 300 చెల్లిస్తుంది. ఇందులో మూడు మీటర్ల పొడవు మీటర్ వెడల్పు అర మీటర్ లోతు తవ్వి మట్టి తరలిస్తే ఒక్కో కూలీకి రూ. 300 గిట్టుబాటు అవుతుంది. లేదంటే కూలి డబ్బులు తగ్గిస్తారు అయినా సరే నెలరోజుల నుంచి మండలంలోని కూలీలు ఉపాధి పనులు చేస్తున్న నేటికీ కేంద్రం చిల్లి గవ్వ కూడా చెల్లించలేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ స్పందించి తమ కూలీ డబ్బులు మంజూరు చేయాలని కూలీలు వేడుకుంటున్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో 150 మంది కాంగ్రెస్ లో చేరికలు



శంషాబాద(**గౌతమ్ న్యూస్ ):** రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని టిఆర్ఎస్ శంషాబాద్ మండల మాజీ అధ్యక్షులు టీ. రమేష్ . పెద్ద తుప్పర మాజీ వార్డ్ సభ్యులు సురేష్ గౌడ్, రాములు, ఎండీ గౌస్ పాషా, ఆజి పాషా లతో పట్టు 150 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు ఈరోజు బి ఆర్ఎస్ పార్టీని విడి చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధి కార్యక్రమాలు, కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన ఆరు సంక్షేమ గ్యారెంటీ పథకాలు నిరుపేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నందున ఈరోజు బి ఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది అని అన్నారు. చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికలలో తమ వంతు కృషి చేసి డాక్టర్ రంజిత్ రెడ్డి గారిని భారీ మెజారిటీతో చేవెళ్ల గడ్డపైన కాంగ్రెస్ జెండా ఎగరడం



ఖాయమని వారు అన్నారు బిజెపి బీఆర్ఎస్ రెండు ఒకటే పార్టీ అన్ని అసత్య ప్రచారాలతో ప్రజలను మోసం చేయొద్దు అన్ని 10 ఏండ్లు అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చిలకమర్రి మహేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కస్తూరి నరేందర్ , మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్య,ఉపాధ్యక్షులు కోటేష్ గౌడ్, జీవన్ గౌడ్, మాజీ సర్పంచ్ అస్లీ రాములు నాయక్, ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి జిల్లా ఆనంద్,లింగం, ఇంద్ర రెడ్డి, సాత్విక్ నాయక్,కుమార్, మైనార్టీ ప్రెసిడెంట్ ఫక్రుద్దీన్ ,యాదిరెడ్డి, రాజు,సురేష్, విక్కీ, శివ, సాయి, వేణు, గణేష్, అశోక్,శ్రీను, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు

## బి ఆర్ ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరిన పలువురు నేతలు



తిరుమలగిరి(**గౌతమ్ న్యూస్ ):** సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ క్యాంప్ ఆఫీస్ దగ్గర తుంగతుర్తి నియోజకవర్గం లోని తిరుమలగిరి మండలం పి ఎ సి ఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, ఉమ్మడి నల్లగొండ జిల్లాల డీ సీ సీ బీ, డీ సీ ఎం ఎస్ డైరెక్టర్ చైర్మెన్ గుడిపాటి సైదులు, వెంపటి గ్రామనికి చెందిన ఝాన్సీరెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ నుండి బిజెపి పార్టీ నుండి రాజీనామా చేసి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

## ఎంపీగా జీవన్ రెడ్డి ని గెలిపించాలని ప్రచారం



మెట్పల్లి (**గౌతమ్ న్యూస్ ):** బిస్మిల్లా మసీదు వద్ద కాంగ్రెస్ నాయకులు ఎంపీగా జీవన్ రెడ్డి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే వ్యక్తిని ఎంపీగా గెలిపించినట్లయితే పలు సమస్యలు పరిష్కారం అవుతూ నియోజకవర్గంలో అభివృద్ధి చెందుతుందని ప్రతి ఒక్కరికి జీవన్ రెడ్డి వ్యక్తిత్వం ఏంటో తెలుసు కాబట్టి అందరూ టీ. జీవన్ రెడ్డి గారిని ఎంపీగా గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ, బ్లాక్ కాంగ్రెస్, మండల, అధ్యక్షులు జెట్టి లింగం, అల్లూరి మహేందర్ రెడ్డి, అంజిరెడ్డి, కౌన్సిలర్ యమ రాజయ్య , మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ మార్గం గంగాధర్ ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అల్లూరి సురేందర్ రెడ్డి,జాజాల రాజగోపాల్ రావు, పుల్లెందుల రమేష్, షేక్ మహమ్మద్, బర్ల వంశీ, గాజా రాజ రెడ్డి, పుల్లూరి వెంకటేష్ ,బుర్ర మహేందర్, సుంకే ప్రసాద్, ఐలేష్, చరణ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు......


## హెూం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ద్వార ఓటు హక్కు వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.

### మే 4 నుంచి 8 వరకు పోలింగ్ ప్రక్రియ.



ఏటూరునాగారం(ములుగు) (**గౌతమ్ న్యూస్ ):** ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వర్తించే ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కోసం ములుగు జిల్లా కేంద్రం లోని సంక్షేమ భవన్ లో ఫెలిసిటేషన్ కేంద్రం ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 4 తేదీ నుంచి 8వ తేదీ వరకు అర్హులైన ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవాలని పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోనున్న ఓటర్లు ఎన్నికల సంఘం సూచించిన విధంగా ఏదేని గుర్తింపుకార్డుతో పాటు ఓటరు స్లిప్పు వెంట తెచ్చుకోవాలని తెలిపారు. ఓటర్లు ఇబ్బంది పడకుండా నీడ కొరకు షామియానాలు, కుర్చీలు, మంచినీరు, ఫ్యాన్లు ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటలకు వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి సమయం కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. ములుగు నియోజకవర్గంలో ఫారం 12 డి ద్వారా 85 ఏళ్ల వయసు పైబడ్డ వృద్ధులు, దివ్యాంగులు, ఎస్సెన్షియల్ ఓటర్లు మొత్తం 78



మంది ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ మంజూరు చేయగా నేడు 44 మంది ఓటర్లు ఇంటి వద్దనే ఉండి తమ ఓటు హక్కు నియోగించుకున్నారన్నారు. 4వ తేదీ మరియు 6 వ తేదీ లలో నిర్వహించనున్న హెూమ్ ఓటింగ్ ను మిగిలిన 33 మంది వినియోగించు కోవలని ప్రకటనలో పేర్కొన్నారు.

గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

శనివారం - 04 - మే - 2024

# పార్టీ జెండాల ఎజెండాగా మారొద్దు

## యువత మేలుకో-బంగారు భవిష్యత్తును కాపాడుకో
## రాజకీయ నేత చేతిలో కీలు బొమ్మలుగా నేటి యువత
## అవసరాలకు వాడుకుంటున్న రాజకీయ నేతలు,

**(గౌతమ్ న్యూస్ ):** పుట్టిన ప్రతి మనిషి జీవితంలో ఏదైనా సాధించాలంటే అతనికి యుక్త వయసు ఎంతో ప్రధానమైనది. జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని దాన్ని సాధించడానికి కృషి యుక్తవయసులోనే చేయాల్సి చేసే ఉంటుంది. అయితే ఇటీవల కాలంలో రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు యువతను వినియోగించుకోవడానికి అవసరమైన ప్రయత్నాలు చేస్తున్నారు. రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు యువతను మధ్య పెడుతూ తమ అవసరాలకు వాడుకుంటు న్నారు. సరిగ్గా జీవితంలో సెటిల్ అయ్యే వయసులో కొంతమంది రాజకీయ నాయకులను యువత నమ్మి మోసపోతున్న సందర్భాలు ఇటీవల కాలంలో జరుగుతున్నవి. ఎన్నికల సందర్భాల్లో, రాజకీయ ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో, ర్యాలీలు నిరసన కార్యక్రమాల్లో యువతను అత్యధికంగా వినియోగించుకుంటున్నారు. ఎక్కువ మొత్తంలో కొంత మంది యువతను మందు, బిర్యానిలతో మభ్యపెట్టి రాజకీయ నేతలు తమ వెంట తిప్పుకుంటున్నారన్న విమర్శలు స్థానికంగా వ్యక్తమవుతున్నాయి. దీంతో తమ బంగారు భవిష్యత్తును సైతం వక్కన పెట్టి తమ నాయ కుని సేవలో యువత మునిగితేలుతున్నారు. తమ కోసం విచ్చలవిడిగా ఖర్చు చేసేవారు ఉ అన్ని ఒడడంతో కొంత యువత సైతం వారి వైపే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ప్రతీ రోజు తాగడానికి, తినడానికి దోకా లేకపోవడంతో కొంత మంది యువత రాజకీయ నేతల చుట్టూ తిరుగుతున్నట్లు తెలుస్తోంది. అదే విధంగా రాజకీయ నాయకులపై, ప్రజాప్రతినిధులపై ఉ న్న ప్రేమను, అభిమానాన్ని చాటుకోవడానికి తమ వద్దకు వస్తున్న యువకులను రాజకీయ నాయకులు వాడుకుంటున్నారు. తెల్లారిలేస్తే ఆ సమయం నుంచి సాయంత్రం వరకు నేతల చుట్టూ తిరుగుతూ తమ సేవలను అందిస్తున్నారు. పార్టీ కార్యక్రమాలకు హాజరు కావడం మొదలు ఆయా కార్యక్రమాల నిర్వహణ వరకు అన్ని తామై ముందుండి చూసుకుంటున్నారు. రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులను నమ్మి వస్తున్న యువతకు వారి భవిష్యత్తుపై భరోసా మాత్రం కనిపించడం లేదని తెలుస్తోంది. కేవలం తమ వెంట ఉండే కొంతమందికి మాత్రమే ప్రభుత్వం నుంచి లబ్ది చేకూరుస్తూ ఇతర యువతను విస్మరిస్తున్నారన్న విమర్శలు సైతం వ్యక్తమవుతున్నాయి. కొంత మంది యువత తమ పట్ల వ్యవహరిస్తున్న తమ రాజకీయ నేత యొక్క స్వభావం నచ్చకపో వడంతో దూరంగా ఉండే వారిని గుర్తించి వారిని మచ్చిక చేసుకోకపోవడంతో పాటు కక్ష సాధింపు చర్యలకు సైతం పాల్పడుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాము అభిమానించే రాజకీయ నేత లేదా ప్రజాప్రతినిధికి అన్నివిధాలుగా సేవలు అందించినప్పటికీ అవన్నీ మరిచిపోయి తమపై కక్ష సాధింపు. చర్యలకు పాల్పడుతుండడం పట్ల యువత నిరుత్సాహానికి గురవుతున్నారు తెలుస్తోంది. తమ భవిష్యత్తుకు స్పష్టమైన హామీ ఇస్తే తమ అభిమాన నాయకుడి కోసం ఏదైనా చేయ దానికి సిద్ధంగా ఉండే కొంత మంది యువత ను పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా యువత రాజకీయ నేతల మాయలో పడి తమ బంగారు. భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని పలువురు అంటున్నారు...

# శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో
## ఏడు రోజుల తర్వాత బోనులోకి చిక్కిన చిరుత



శంషాబాద్**(గౌతమ్ న్యూస్ ):** శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో గొల్లపల్లి చుట్టుపక్కల గ్రామస్తులు ఊపిరి పీడ్చుకున్నారు చిరుత భయంతో వ్యవసాయ భూములకు వెళ్లలేని పరిస్థితిలో ఉన్నారు చిరుత బోన్ లో చిక్కడంతో ఊపిరి పీల్చుకున్నారు.అటవీ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన బోనులో చిక్కిన చిరుత.5 రోజులుగా బోను వరకు వచ్చి వెళ్ళిన చిరుత .ఎర గా వేసిన మేక ను తినేందుకు వచ్చి బోనులో చిక్కిన చిరుత.5 రోజుల క్రితం ఎయిర్పోర్ట్ రన్ వే పైకి వచ్చిన చిరుత .గొల్లపల్లి మీదుగా.. ఎయిర్పోర్ట్ వైపు వచ్చి ఫెన్సింగ్ దూకి రన్ వే పైకి వచ్చిన చిరుత .అలార్మ్ మోగడంతో.. సీసీ కెమెరాల్లో చూసి చిరుత ఫెన్సింగ్ దూకినట్లు గుర్తించిన ఎయిర్పోర్ట్ అధికారులు . అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వడంతో బోన్ లు, ట్రాప్ కెమెరాలు ఏర్పాట చేశారు. 20 కి పైగా ట్రాప్ కెమెరాలు, 5 బోన్లు ఏర్పాటు చేసిన అటవీ శాఖ అధికారులు 5 రోజులుగా బోన్ వరకు వచ్చి వెళ్ళిన చిరుత ట్రాప్ కెమెరాల్లో రికార్డ్ అయిన చిరుత దృశ్యాలు.ఎట్టకేలకు బోన్ లో చిక్కిన చిరుత ఎయిర్పోర్ట్ నుంచి చిరుత ను నెహ్రూ జూ పార్క్ తరలించనున్న అధికారులు వైద్య పరీక్షలు నిర్వహించి ఒకరోజు పాటు పర్యవేక్షణ లో ఉంచనున్న జూ అధికారులు. తర్వాత నల్లమల అడవిలో వదిలేస్తామన్న అటవీ శాఖ అధికారులు

# పోలీసులు వాహనాలు తనిఖీ




మెట్టుపల్లి**(గౌతమ్ న్యూస్ ):** ఎన్నికలు సమీపిస్తునడంతో నగదు ప్రవాహనం మొదలై పోయింది. మెట్పల్లి పోలీసులు ఓల్డ్ బస్టాండ్ దగ్గర నిర్వహించిన తనిఖీలు 1,50,000 పోలీసులు స్వాధీనం చేసుకున్నారు ఒక వ్యక్తి వెళ్తున్న బైక్ ను సోదా చేయగా బైక్ డిక్కీలో నగదు బ్యాగ్ బయటపడింది ఆ బ్యాగ్ లో రూపాయలు 1,50,000 ఉన్నాయి ఆ డబ్బుకు సంబంధించిన సరైన ఆధారాలు . లేక.ఆ డబ్బు ఎవరిది. ఎక్కడిది...ఎక్కడికి తీసుకెళ్తున్నారు. ఎందుకు తీసుకెళ్తున్నారు. అని ప్రశ్నించగా...వారి నుంచి సమాధానం రాలేదు.. దీంతో డబ్బు సీజ్ చేశారు.. పోలీసులు ఎలక్షన్ సెల్ వాళ్ళకి డబ్బులు. అప్పగించడం జరిగింది..

# గంగారం ఉపాధి హామీ పనులు
## ఆకస్మిక తనిఖీ చేసిన సి ఆర్ డి స్వామి



కొండాపూర్ **(గౌతమ్ న్యూస్ ):** మండల పరిధిలోని గంగారం గ్రామంలో ఉపాధి హామీ పదకం పని ప్రదేశానికి సి ఆర్ డి స్వామి ఆకస్మికంగా తనిఖీ చేసి పని ప్రదేశంలో కూలీలకు కలిపించే కనీస సౌకర్యాల గురించి కూలీలను అడుగి తెలుసుకున్నారు. కూలీలకు నీడ, నీరు ఓ ఆర్ ఎస్ పాకెట్ లు, ప్రధమ చికిత్స మొదలైన అన్ని సౌకర్యాలు చూసి సంతృప్తి వ్యక్తం చేయడం జరిగింది, సర్ వెంట ఉపాధి సిబ్బంది ఏపీవో వీరప్ప ఈ ఈసీ గణేష్ నాయక్ , టెక్నికల్ అసిస్టెంట్ ప్రభాకర్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఫీల్డ్ అసిస్టెంట్ రవి లతోపాటు ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

# ఉపాధి హామీ కూలీలకు
## ఓఆర్ఎస్ పంపిణీ చేసిన సెక్రెటరీ,ఫీల్డ్ అసిస్టెంట్



కొండాపూర్**(గౌతమ్ న్యూస్ ):** మండల పరిధిలోని మన్ గ్రామంలో గ్రామీణ ఉపాధి పనులు ముమ్మారంగా కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సెక్రెటరీ నవీన్,స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ బందయ్యా మాట్లాడుతూ.. ప్రతిరోజు పనికి 180 పైగా కూలీలు పనిని వినియోగించుకుంటున్నారని, కొలతలు ప్రకారం పనులు చేర్పించడం జరుగుతుందన్నారు.వేసవి కాలనీ దృష్టిలో పెట్టుకొని అందరికీ ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలుఉన్నారు.

# నేడు శివ్వంపేట మండల కేంద్రానికి భారతీయ జనతాపార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావు రోడ్ షో ... కార్నర్ మీటింగ్



నర్సాపూర్**(గౌతమ్ న్యూస్ ):** శివ్వంపేట మండల కేంద్రంలో రేపు సాయంత్రం నాలుగు గంటలకు పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా భారతీయ జనతా పార్టీ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు మండల కేంద్రంలో రోడ్ షో మరియు కార్నర్ మీటింగ్ లో పాల్గొంటారని భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షులు పెద్దపులి రవి గారు, మండల ప్రధాన ప్రధాన కార్యదర్శి అశోక్ సాదుల గార్లు తెలియజేశారు. ఈ యొక్క రోడ్ షోలో మండలంలోని ప్రతి పోలింగ్ బూత్ నుంచి భారతీయ జనతా పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఈ యొక్క కార్నర్ మీటింగ్ మరియు రోడ్ షోను విజయవంతం చేయగలరని మండలంలోని నాయకులకు మరియు కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోద రాజేందర్ , అసెంబ్లీ కన్వీనర్ హనుమంతు రమణారావు , సీనియర్ నాయకులు కొండల్ రావు , మండల ప్రధాన కార్యదర్శి సుదర్శన్ , మండల ఉపాధ్యక్షులు వినోద్ కుమార్ , వెంకట్ రెడ్డి , బీజేవైఎం నాయకులు బల్కంపేట భాస్కర్, వంజరి శ్యామ్, శ్రీధర్ గౌడ్ తదితరులు ఉన్నారు .

# ఐక్యత తో కాంగ్రెస్ ను గెలిపిద్దాం
### నేడు మే 4న జరిగే సీఎం రేవంత్ రెడ్డి జన జాతర సభను జయప్రదం చేద్దాం.
### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి **(గౌతమ్ న్యూస్ ):** కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని స్థానిక కొత్తగూడెం శేషగిరి భవన్ నందు అఖిలపక్షం ఆధ్వర్యంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు మాట్లాడుతూ దేశంలో మోడీ నిరంకుశ పాలను వ్యతిరేకంగా జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న ఎంపీ అభ్యర్థులని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. నియోజకవర్గంలోనీ ఎన్ఎండిసి లాంటి మూతపడిన పరిశ్రమలను పునరుద్ధరింప చేయాలని పాల్వంచ కేటీపీఎస్ నందు ఎనిమిది వందల మెగావాట్ల విద్యుత్ కేంద్రాన్ని నిర్మించాలని నియోజకవర్గంలోని సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తారని చెప్పారు.రేపు ప్రకాశం స్టేడియం నందు జరుగు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె షాబీర్ పాషా, జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాసరావు, చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, మాచర్ల శ్రీనివాస్, చారి, బోయిన విజయ్, గిద్దాడ నగేష్,కాంగ్రెస్ జిల్లా నాయకులు కోనేరు సత్యనారాయణ, నాగ సీతారాములు, జేవీఎస్ చౌదరి, తూము చౌదరి, కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, సిపిఎం నాయకులు అన్నవరపు సత్యనారాయణ, రమేష్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి
## కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కోసం ఇంటింటా ప్రచారం



శంషాబాద్**(గౌతమ్ న్యూస్ ):** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తొండుపల్లి పదవ వార్డులో కౌన్సిలర్ పెద్దిరిపాటి ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమగంటి రాజు గౌడ్. బీ మహేష్ కుమార్ యాదవ్. రిపోర్టర్ పోల్లపల్లి రమేష్ గౌడ్. పెదిరిపాటి సుధాకర్ గౌడ్. పెద్దిరిపాటి ప్రసాద్ గౌడ్. మంద రవి. పోలపల్లి చిట్టి నాయకులు యువ నాయకులు పాల్గొన్నారు

# రైలు కింద పడి భూక్య మాజీ మృతి



నర్సంపేట (గౌతమ్ న్యూస్ ): నెక్కొండ మండల్ రైల్వే స్టేషన్ల మధ్య, టీక్యతండకు చెందిన భూక్య మాజీ బుధ వారం సాయంత్రం రైలు కింద పడి మృతి చెందింది మృతురాలు వయస్సు 55 సంవత్సరాలు, మృతురాలి కుటుంబ సభ్యులు విషయాన్ని తెలిపారు మృతురాలికి కుమారుడు కుమార్తె ఉన్నారు వారి కుటుంబ సభ్యులకు భూక్య రవి. కల్పన, అన్నదమ్ముల కుటుంబ సభ్యులు ఉన్నారు

# ఎన్నికల ప్రచారంలో బి ఆర్ ఎస్ అధినేత చంద్రశేఖర్ రావు





కమాన్పూరు **(గౌతమ్ న్యూస్ ):** పెద్దపల్లి జిల్లా కమాన్పూర్ మండలంలోని కమాన్పూర్ నుండి రామగుండం నియోజకవర్గం ప్రాంతంలో నిర్వహించే బస్సు యాత్రలో భాగంగా తెలంగాణ రాష్ట్ర సమితి బి ఆర్ ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఎంపీ అభ్యర్థి కొప్పులేశ్వర్ మాజీ ఎమ్మెల్యే కోరుగంటి చందర్ బాల్క సుమన్ ఓరుగంటి రమణ రావు బస్సు యాత్రలో భాగంగా వచ్చిన చంద్రశేఖర రావుకు ఘన స్వాగతం పలికినారు పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని కమాన్పూర్ కేసీఆర్ బస్సు యాత్ర కోసమని పార్టీ నాయకులు టిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ఉండాలని కార్యకర్తలు యువకులు తరలి వెళ్లారు కమాన్పూర్ మండల పార్టీ నాయకులు ఇనగంటి రామారావు నీలం శ్రీనివాస్ గుర్రం లక్ష్మళ్ళు విజయ్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్ళారు.

# పధాని మోడీ సభకు సన్నాహాలు..
### మే 8న వరంగల్ కు రానున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ
### లక్ష్మీపూర్ మైదానంలో సభ



వరంగల్ (గౌతమ్ న్యూస్ ) : ఈ నెల 8 వ తేదిన ప్రధాని నరేంద్ర మోదీ గారి పర్యటన నేపథ్యంలో గ్రేటర్ వరంగల్ పరిధిలోని 44 డివిజన్ లక్ష్మీపురం భారీ బహిరంగ సభకు సన్నాహాలు జరుగుతున్నాయని బీజేపీ పార్టీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించే ఈ సభలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొంటారని వారు తెలిపారు. ఉదయం 11.30 నిమిషాలకు ప్రధాని మోడీ గారు మామునూరు ఎయిర్ పోర్ట్ కు చేరుకుంటారు.. 11.50 నిమిషాలకు సభ ప్రాంగణానికి చేరుకొని అభ్యర్థి గెలుపుకోసం ప్రసంగిస్తారనీ తెలిపారు... ఈ సభకు వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల ప్రజలు పార్టీలకు అతితంగా వచ్చి సభను విజయవంతం చేయగలరని



రమేష్ గారు కోరారు. సభ ప్రాంగణ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సభ కి పార్లమెంట్ నియోజకవర్గల నుండి లక్ష మంది తరలివస్తారనీ,సభకు వచ్చే వాహనాల కోసం పార్కింగ్, ఇతర ఏర్పాట్లను నేతలతో కలిసి పరిశీలించారు.. ఈ కార్యక్రమంలో బీజేపీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు, హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, మాజీ ఎమ్మెల్యేలు రాజేశ్వర్ రావు, శ్రీరాములు, కొండేటి శ్రీధర్, వరంగల్ తూర్పు ఇంచార్జ్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తి రెడ్డి,కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు తిరుపతి రెడ్డి, స్థానిక కార్పొరేటర్ అనిత - రంజిత్,జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు అసెంబ్లీ కన్వీనర్ కేశవ రెడ్డి,నాయకులు, బన్న ప్రభాకర్, సంపత్ రెడ్డి,దేవేందర్ రెడ్డి,అర్చన,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణపై భాజపా నేతలది సవతి తల్లి ప్రేమ



ధర్మపురి: రిజర్వేషన్లే ప్రధాన అంశంగా లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణకు మద్దతుగా ధర్మపురిలో నిర్వహించిన జనజాతర సభలో సీఎం ప్రసంగించారు. నేతకాని కార్పొరేషన్, సింగరేణి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో భారాసకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. పోటీ చేసే అభ్యర్థి లేక .. ధర్మపురి ప్రజలు తిరస్కరించిన కొప్పుల ఈశ్వర్‌నే మళ్లీ ఎంపీ అభ్యర్థిగా భారాస నిలబెట్టిందని ఆక్షేపించారు. భాజపా నేతలు నోరు తెరిస్తే అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. మోదీ వాట్సాప్ వర్సిటీలో అన్నీ అబద్ధాలే ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. పదేళ్లు దేశ ప్రధానిగా ఉన్న మోదీ, ఐదేళ్లు కేంద్రమంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి రాష్ట్రానికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. విభజనచట్టంలో సోనియాగాంధీ ఇచ్చిన బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని కాలగర్భంలో కలిపేశారన్నారు. కాజీపేటకు ఇచ్చిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీని లాతూర్‌కు తరలించుకుపోయారని ఆరోపించారు. "నాలుగువేల మెగావాట్ల సామర్థ్యంలో ఎన్‌టీపీసీ విద్యుత్ ఉత్పత్తి సంస్థను నిర్మించాల్సింది. పదేళ్లలో 1600 మెగావాట్లతో నిర్మించారు. రంగారెడ్డి జిల్లాకు ఐటీఐఆర్ కారిడార్‌ను సోనియాగాంధీ ఇస్తే దానిని రద్దు చేశారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించకుండా మొండి చేయి చూపించారు. గిరిజన యూనివర్సిటీ, ఐఐటీ, ఐఐఎం ఇలా చెప్పుకొంటూ పోతే పెద్ద జాబితానే ఉంది. గుజరాత్‌కు మాత్రం బుల్లెట్ రైలు, సబర్మతి రివర్ ఫ్రంట్ తీసుకెళ్లారు. రూ.లక్ష కోట్ల నిధులు తరలించుకు పోయారు. గుజరాత్‌లో ఉన్నవారేనా? తెలంగాణలోఉన్న వాళ్లు మనుషులు కాదా? ఈ రాష్ట్రంపై భాజపా నేతలు సవతితల్లి ప్రేమ చూపిస్తున్నారు. కులగణన చేపట్టి.. ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు పెంచాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు చేయాలని భాజపా కుట్ర చేస్తోంది. 400 సీట్లు గెలిస్తే లోక్‌సభలో మూడో వంతు మెజార్టీతో రిజర్వేషన్లు రద్దు చేస్తారు. రిజర్వేషన్ల రద్దుకు దేశంలోని 50శాతం రాష్ట్రాలు ఆమోదించాలి. అందుకే 8 రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీ ప్రభుత్వాలను పడగొట్టి భాజపా ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకున్నారు. భాజపాకు ఓటు వేస్తే రిజర్వేషన్ల రద్దుకు ఉపయోగపడుతుంది. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే రిజర్వేషన్లు పెంచేందుకు దోహదపడుతుంది" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# మల్కాజ్‌గిరి కాంగ్రెస్ అభ్యర్థి డమ్మీ అభ్యర్థి

సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో రాజకీయ పార్టీల నేతలు ప్రచారంలో భాగంగా గడపగడపకు వెళ్తూ.. తమ పార్టీ చేసిన మంచి పనులను వివరిస్తూ, ఓటేయాలని ఓటర్లను కోరుతున్నారు.ఇందులో భాగంగానే.. బీఆర్ఎస్ మల్కాజ్?గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా.. గురువారం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూకట్?పల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మల్కాజ్?గిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు కేటీఆర్. కూకట్?పల్లిలో బీఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల్లో ఉన్న ఊపే పార్లమెంటు ఎన్నికల్లో ఉందని,మళ్ళీ కేసీఆర్ రావాలి అంటే పార్లమెంట్?కి.. 10 నుండి 12 సీట్లు గెలిపిస్తే 6 నెలల్లో సాధ్యమౌతుందని అన్నారు .కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు, హైదరాబాద్?లో నాలుగు సార్లు కరెంటు పోతుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కొత్త పరిశ్రమలు రావడం కాదు.. ఉన్నా పరిశ్రమలు పోతున్నాయని తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.మల్కాజ్?గిరి కాంగ్రెస్ అభ్యర్థి డమ్మీ అభ్యర్థి అని విమర్శించారు. అధికారం కోసం అడ్డగోలుగా హామీలు ఇచ్చిన రేవంత్ రెడ్డి ,చేసింది ఏమీ లేదని మండిపడ్డారు.16 అసెంబ్లీ స్థానాలు ఇచ్చిన నగర వాసులను మరిచిపోమని కేటీఆర్ తెలిపారు.

### 'పెద్దన్నా పెద్దన్నా' అని వెంటపడితే కుదరదు..

## సియం రేవంత్‌కు ప్రధాని మోడీ కౌంటర్



ఢిల్లీ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం పలువురు మీడియా ప్రతినిధులతో మోడీ చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్(జీహెచ్ఎంసీ) ఎన్నికల అనంతరం కేసీఆర్ నా వద్దకు వచ్చారు. ఎన్డీఏలో చేరాలనుకుంటున్నట్లు తన అభిప్రాయాన్ని నాతో చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో అపోజిషన్‌లో ఉండి కొట్లాడాం.. వచ్చే ఎన్నికల్లో కూడా విపక్షంగానే పోరాడుతాం అని కేసీఆర్‌కు చెప్పాను. ఆ తర్వాత ఆయన దారి ఆయన చూసుకున్నారు' అని ప్రధాని వెల్లడించారు. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై స్పందించారు. అవినీతిలో కాంగ్రెస్‌కు గోల్డ్ మెడల్, బీఆర్ఎస్‌కు సిల్వర్ మెడల్ ఇవ్వొచ్చు అని సెటైర్ వేశారు. తనను 'పెద్దన్నా' అని సీఎం రేవంత్ రెడ్డి సంబోధించినందుకు సంతోషిస్తున్నట్లు తెలిపారు. పెద్దల నుంచి చిన్నవాళ్లు నేర్చుకోవాలి. తరచూ 'పెద్దన్నా పెద్దన్నా' అంటూ వెంటపడితే కుదరదు అని చురకలు అంటించారు. ప్రభుత్వం.. ప్రభుత్వమే - పర్సనల్.. పర్సనలే అని అన్నారు. దేశంలోని ప్రాంతీయ రాజకీయ ఆకాంక్షలకు సంపూర్ణ గౌరవం దక్కాలనేదే తమ సిద్ధాంతమని చెప్పారు. తమతో ఎవరు కలిసి వచ్చినా.. రాకున్నా తాము ప్రాంతీయ రాజకీయ ఆకాంక్షలకు విలువ ఇస్తామని అన్నారు. ఇంద పెద్ద దేశాన్ని నడిపించాలంటే అది అవసరం అని అభిప్రాయపడ్డారు.

## సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వానికి ఎదురుదెబ్బ




ఢిల్లీ: స్పెక్ట్రమ్ వంటి అరుదైన దేశ సహజ వనరుల కేటాయింపులు, బదిలీలకు పారదర్శకమైన వేలం విధానాన్ని మాత్రమే అనుసరించాలన్న 2012 నాటి సుప్రీంకోర్టు తీర్పులో మార్పులు కోరుతున్న కేంద్ర ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. స్పష్టత కోసమని దాఖలు చేసిన పిటిషన్ అసలు ఉద్దేశం తీర్పును సమీక్షించాలన్నట్టుగా కనిపిస్తోందని సుప్రీంకోర్టు రిజిస్ట్రీ అభిప్రాయపడింది. దీంతో కేంద్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ను స్వీకరించేందుకు నిరాకరించింది. సర్వోన్నత న్యాయస్థానం 2013లో జారీ చేసిన ఉత్తర్వులను అనుసరించి ప్రభుత్వ అభ్యర్థనను రిజిస్ట్రీ తిరస్కరించింది. 'ఏదైనా పిటిషన్ సహేతుకమైన కారణాన్ని వివరించకున్నా, యోగ్యతలేకున్నా, మోసపూరితంగా ఉన్నా రిజిస్ట్రీ దానిని తిరిస్కరించవచ్చు'నని ఆ నిబంధన చెబుతోంది. రిజిస్ట్రీ నిర్ణయంపై అభ్యంతరాలుంటే పిటిషనర్ 15 రోజుల్లోగా ఆ విషయాన్ని అప్పీలు ద్వారా న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉంది. దేశ సార్వభౌమత్వానికి సంబంధించిన వాణిజ్యేతర అవసరాలకు 2జీ స్పెక్ట్రమ్ను వేలం లేకుండానే కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోందని అటార్నీ జనరల్ ఆర్.వెంకటరమణి ఏప్రిల్ 22న సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్, జస్టిస్ జె.బి.పార్దీవాలా ధర్మాసనానికి తెలిపారు. దీని కోసం 2012 తీర్పులో మార్పులు చేయాలని, ఈ అంశాన్ని అత్యవసరంగా విచారణకు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. చట్ట నిబంధనలను పాటిస్తూనే పాలనా విధానాల ప్రకారం స్పెక్ట్రమ్ను కేటాయించే విషయమై స్పష్టతను కోరుతున్నట్టు ఆయన న్యాయస్థానానికి తెలిపారు. ప్రజాప్రయోజనాలు, ప్రభుత్వ విధుల నిర్వహణ కోసం సాంకేతిక, ఆర్థిక కారణాలకు అతీతంగా స్పెక్ట్రమ్ కేటాయింపులకు అవకాశం ఉండాలని అటార్నీ జనరల్ అభిప్రాయపడ్డారు. ఈ అభ్యర్థనకు సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ అభ్యంతరం తెలిపారు. కేంద్ర మంత్రిగా ఎ.రాజా ఉన్న సమయంలో జరిగిన 2జీ స్పెక్ట్రమ్ కేటాయింపులన్నింటినీ సుప్రీంకోర్టు రద్దు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. వేలం విధానం ద్వారానే దేశ సహజ వనరుల కేటాయింపులు జరగాలని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసిందన్నారు. అయితే, కేంద్ర ప్రభుత్వ పిటిషన్ను ఈమెయిల్ చేస్తే పరిశీలిస్తామని సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ అప్పుడు తెలిపారు. సుప్రీంకోర్టు రిజిస్ట్రీ ఈ పిటిషన్పై సందేహాలు వ్యక్తం చేస్తూ తిరస్కరించింది.

## వన్ నేషన్, వన్ ఎలక్షన్ విషయంలో తాను ప్రధాని మోదీకి జగన్ మద్దతు




ఢిల్లీ : రాష్ట్రంలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల ప్రచార వేడి ఉధృతమైంది. అన్ని పార్టీలు ఎన్నికల సంగ్రామంలో చావో రేవో తేల్చుకోనున్నాయి. ఈ నెల 29వ తేదీ నాటితో నామినేషన్ల ప్రక్రియ మొత్తం ముగిసింది. మే 13వ తేదీన పోలింగ్. రాష్ట్రంలోని 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ నియోజకరవర్గాలకు ఒకే రోజున పోలింగ్ ప్రక్రియ పూర్తవుతుంది. జూన్ 4వ తేదీన ఓట్లను లెక్కిస్తారు. పోలింగ్ గడువు దగ్గర పడుతోండటం అన్ని పార్టీలు కూడా జనంలోకి చొచ్చుకెళ్తోన్నాయి. ఇంటింటి ప్రచారాన్ని చేపట్టాయి. 2019 నాటి ఎన్నికల్లో సాధించిన పట్టును నిలుపు కోవడానికి అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వ్యూహాలను రూపొందించుకుంది. అప్పటి ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ 151 అసెంబ్లీ, 22 లోక్‌సభ స్థానాలను గెలుచుకున్న విషయం తెలిసిందే. ఈ సంఖ్యను మరింత పెంచుకునే ప్రయత్నాల్లో ఉందా పార్టీ అగ్రనాయకత్వం. వైనాట్ 175/25 అనే నినాదంతో ప్రచార కార్యక్రమాలను చేపట్టింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చివరి విడత ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొంటోన్నారు. రోడ్ షోలతో హోరెత్తిస్తోన్నారు. ఈ పరిస్థితుల మధ్య టైమ్స్ నౌ న్యూస్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడారు వైఎస్ జగన్. పలు అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. రాష్ట్ర రాజకీయాలు, ఎన్నికల ఫలితాలు, తమ ప్రభుత్వం అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలు, ఎన్నికల మేనిఫెస్టో గురించి వివరించారు. 16 నెలల జైలు జీవితాన్నీ గుర్తు చేసుకున్నారు. వైఎస్ షర్మిల అంశాన్నీ ఆయన ప్రస్తావించారు. కేంద్రంలో ప్రస్తుతానికి తాము ఏ పార్టీకి కూడా మద్దతు ఇవ్వట్లేదని జగన్ స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అయినా, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ అయినా రాష్ట్రానికి ప్రయోజనాలు కలిగించే అంశాలపైనే తమ మద్దతు ఉంటుందని, వ్యక్తిగతంగా ఎవ్వరికీ అండగా ఉండట్లేదని పేర్కొన్నారు. తమది ప్రాంతీయ పార్టీ అని, జాతీయ స్థాయిలో ఎవరికీ సపోర్ట్ చేయట్లేదని అన్నారు. ఏ పార్టీతోనూ పొత్తు కోసం ప్రయత్నాలు చేయలేదని చెప్పారు. వన్ నేషన్, వన్ ఎలక్షన్ విషయంలో తాను ప్రధాని మోదీకి మద్దతు ఇస్తున్నానని జగన్ తేల్చి చెప్పారు. అదే సమయంలో మైనారిటీల విషయంలో ఆయన అనుసరిస్తోన్న విధానాలతో విభేదిస్తోన్నానని చెప్పారు. గతంలో కాంగ్రెస్‌లో కొనసాగిన మాట వాస్తవమే అయినప్పటికీ- ఆ పార్టీ నాయకులే తప్పుడు కేసులు బనాయించి తనను జైలుకు పంపారని గుర్తు చేశారు. రాహుల్ గాంధీ నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నాడని తాను అనుకోవట్లేదని జగన్ వ్యాఖ్యానించారు. కేంద్రంలో ఏ పార్టీ అధికారంలోకి రావాలనేది ప్రజల చేతిలో ఉందని, తమకు నచ్చిన నాయకులనే వాళ్లు ఎన్నుకుంటారని అన్నారు ఆస్తుల కేసులో కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలు కలిసి తనపై అక్రమ కేసులను బనాయించారని వైఎస్ జగన్ స్పష్టం చేశారు. కన్నుమూసిన తన తండ్రి పేరును సైతం ఛార్జిషీట్‌లో పెట్టారని విమర్శించారు. ఎలాంటి కారణాలు లేకుండా 16 నెలల పాటు తాను జైలు జీవితాన్ని గడపాల్సి వచ్చిందని పేర్కొన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తామంటూ పార్లమెంట్‌లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ సారథ్యంలోని యూపీఏ ప్రభుత్వం.. దాన్ని చట్టంగా మార్చడంలో విఫలమైందని జగన్ విమర్శించారు. హోదా అనే హామీ చట్టంగా రూపుదాల్చకపోవడం వల్ల బీజేపీ నాయకత్వం వహిస్తోన్న ఎన్డీఏ ప్రభుత్వం దాన్ని అమలు చేయట్లేదని అన్నారు. వైఎస్ షర్మిల ప్రస్తావన వచ్చినప్పుడు వైఎస్ జగన్ భావోద్వేగానికి గురయ్యారు. తెలుగుదేశం పార్టీ అధినేత, ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు ఆడే డర్టీ గేమ్స్‌లో ఆమె పావుగా మారారరని వ్యాఖ్యానించారు. తన సొంత కుటుంబం, తోబుట్టువుల మధ్య తిరుగుబాటు చెలరేగేలా చంద్రబాబు ఆమెను ప్రభావితం చేశారని ఆరోపించారు. వైఎస్ఆర్సీపీలో వైఎస్ షర్మిలకు రాజకీయంగా ఎలాంటి ప్రాధాన్యత ఇవ్వకపోవడంపై జగన్ స్పందించారు. పార్టీ అనేది కుటుంబం నడిపేది కాదని అన్నారు. పార్టీకి వారసత్వ సమస్య అనేది రాబోదని తేల్చి చెప్పారాయన. తన వయస్సు చిన్నదేనని, సుదీర్ఘకాలం పాటు పార్టీని నడిపే అవకాశం ఉన్నందున తన తరువాత వైఎస్ఆర్సీపీ వారసుడు ఎవరనే ప్రశ్న ఇప్పట్లో తలెత్తదని అన్నారు.

## భారత్ పై విషం కక్కిన జో బైడెన్...



ఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు మరోసారి వర్తమాన దేశాలపై విషం కక్కాడు. తమ దేశం ఎంత గొప్పదో చెప్పడానికి పక్క దేశాలను తక్కువ చేసి మాట్లాడటం పాశ్చాత్య దేశాధినేతలకు అలవాటు. ఇప్పుడు జో బైడెన్ కూడా అదే పని చేశాడు. చైనా, భారత్, జపాన్ ఆర్థిక వ్యవస్థలు జెనోఫోబియా(విద్వేషం) కారణంగా అభివృద్ధి చెందకుండా ఆగిపోయాయని, అమెరికా ఆర్థిక వ్యవస్థ మాత్రం వలసదారులు ఇబ్బడిముబ్బడిగా రావడం వల్ల బలపడినట్లు భావిస్తున్నట్లు జో బైడెన్ అన్నారు. "చైనా ఎందుకు ఆర్థికంగా అంతగా వెనుకబడి ఉంది, జపాన్ ఎందుకు ఇబ్బంది పడుతోంది, రష్యా, భారత్ కూడా వెనకబడి పోతున్నారు. ఎందుకో మీకు తెలుసా అంటూ .. వారు జెనోఫోబిక్" తో బాధపడుతున్నారు. అందుకే వారి ఆర్థిక వ్యవస్థలన్నీ మందగమనంలో ఉన్నాయి" అని బుధవారం వాషింగ్టన్ లో జరిగిన నిధుల సేకరణ కార్యక్రమంలో బైడెన్ అన్నారు.

వలసదారుల వల్లే ఆర్థిక వ్యవస్థ..

"వారు( ఆసియా దేశాలైన భారత్, చైనా, జపాన్) వలసదారులను కోరుకోరు" అని వార్తా సంస్థ రాయిటర్స్ ఆయనను ఉటంకిస్తూ పేర్కొంది. "(కానీ) వలసదారులే మమ్మల్ని బలపరుస్తారు." ఆసియా అమెరికన్లు, ఇతర వలసదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, "మా ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందడానికి మీరు, అనేక ఇతర కారణాల వల్ల సాధ్యమైంది." ఎందుకంటే మేము వలసదారులను స్వాగతిస్తున్నాము." అని బైడెన్ వ్యాఖ్యానించారు.

ఐయంయఫ్ అంచనా

అంతర్జాతీయ ద్రవ్య నిధి గత నెలలో అంచనా వేసిన దాని ప్రకారం, ప్రతి దేశం 2024లో దాని వృద్ధిని మునుపటి సంవత్సరంతో పోల్చితే, కేవలం 0.9 శాతం మేర అభివృద్ధిని సాధిస్తుంది. అదే భారత వృద్ధిరేటు 6.8 శాతంగా ఉంటుంది. అయితే గడచిన క్వాటర్ లో భారత్ అంచనాలు మించి వృద్ధి నమోదు చేసింది. యుఎస్ 2.7 శాతం వృద్ధి చెందుతుందని ఐఎంఎఫ్ అంచనా వేసింది. గత సంవత్సరం దాని వృద్ధి రేటు 2.5 శాతం గా ఉంది. అది ఆర్థికవేత్తలు ఊహించిన దానికన్నా బాగుందని తేలింది. వలసదారుల వల్ల దాని శ్రామిక శక్తి పెరిగిందని, దాని ఉత్పత్తి విధానాలల్లో వేగంగా మార్పులు వస్తున్నాయని డెమోక్రాటిక్ పార్టీ ప్రచారం చేస్తోంది.

బైడెన వర్సెస్ ట్రంప్

అమెరికా ఎన్నికల్లో ప్రధానంగా వలసదారులు చుట్టే తిరుగుతున్నాయి. పాత ప్రత్యర్థులైన బైడెన్, ట్రంప్ వలసలపై తమతమ విధానాలను ఇప్పటికే ప్రకటించారు. డెమొక్రాట్లు అక్రమ వలసలను ప్రొత్సహించేలా ప్రచారం చేస్తుండగా, ట్రంప్ మాత్రం వలసలకు అడ్డుకట్ట వేసి తీరతానని ప్రతిజ్ఞ చేశారు. ఇంతకుముందు అధికారంలో ఉన్న ఆయన.. అమెరికా, మెక్సికో సరిహద్దులో గోడ కట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు దాని పూర్తి చేస్తానని వాగ్దానం చేస్తున్నారు. మరో వైపు సరిహద్దు రాష్ట్రమైన టెక్సాస్ ప్రభుత్వం కూడా వలసలతో తీవ్రంగా ఇబ్బంది పడుతోంది. వెంటనే ఈ అక్రమ వలసలను నిరోధించాలని ఫెడరల్ ప్రభుత్వంపై ఒత్తిడి పెడుతోంది.

# ఇండియన్ నేవీ చేతికి మోస్ట్ అడ్వాన్స్‌డ్ మిస్సైల్ సిస్టమ్..

# 'స్మార్ట్' హిందూ మహాసముద్రంలో చైనా లెక్క తేలుస్తుందా?



ఢిల్లీ : సూపర్ సోనిక్ మిస్సైల్ అసిస్టెడ్ రిలీజ్ ఆఫ్ టార్పెడో. సింపుల్‌గా షార్ట్‌కట్‌లో చెప్పాలంటే స్మార్ట్.! డ్రాగన్ గుండెల్లో దడ పుట్టిస్తున్న మోస్ట్ అడ్వాన్స్‌డ్ మిస్సైల్ ఇది. పేరుకు తగినట్టుగానే ఇది చాలా స్మార్ట్. గత కొంత కాలంగా హిందూ మహా సముద్రంలో రెచ్చిపోతున్న చైనాకు చెక్ పెట్టాలనే లక్ష్యంతోనే డీఆర్డీవో ఈ డెడ్లీ మిస్సైల్‌ను అభివృద్ధి చేసింది. స్మార్ట్ ట్రయల్స్ కూడా సూపర్‌సక్సెస్ అయ్యాయి. ఇక మిగిలిందల్లా హిందూ మహాసముద్రంలో యాక్షన్ షురూ చేయడం ఒక్కటే. ఇంతకూ, అసలేంటీ సూపర్ సోనిక్ మిస్సైల్ అసిస్టెడ్ రిలీజ్ ఆఫ్ టార్పెడో? హిందూ మహాసముద్రంలో చైనా ఆక్రమణ కుట్రలకు ఎలా చెక్ పెడుతుంది? సముద్రంలో బలాన్ని పెంచుకునేందుకు భారత నావికాదళం సూపర్‌సోనిక్ మిస్సైల్ అసిస్టెడ్ రిలీజ్ ఆఫ్ టార్పెడో వ్యవస్థను రూపొందించింది. తాజాగా ఈ ట్రయల్స్ నిర్వహించింది. ఒడిశా తీరంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపం నుండి స్మార్ట్ వ్యవస్థను విజయవంతంగా పరీక్షించారు. స్మార్ట్ అనేది నెక్స్ట్ జనరేషన్ మిస్సైల్ ఆధారిత తేలికపాటి టార్పెడో డెలివరీ సిస్టమ్.. ఇది తేలికపాటి టార్పెడోల సాంప్రదాయ శ్రేణికిమించి ఇండియన్ నేవీ యాంటీ సబ్‌మెరైన్ వార్‌ఫేర్ సామర్థ్యాన్ని మెరుగుపరచేందుకు డీఆర్డీవో అభివృద్ధి చేసింది. సూపర్‌సోనిక్ క్షిపణి వ్యవస్థ అనేక అధునాతన ఉప వ్యవస్థలను కలిగి ఉంటుంది. ఇందులో రెండు దశల సాలిడ్ ప్రొపల్షన్ సిస్టమ్, ఎలక్ట్రోమెకానికల్ యాక్యుయేటర్ సిస్టమ్, నావిగేషన్ సిస్టమ్ మొదలైనవి ఉన్నాయి. అంతేకాకుండా.. ఎలక్ట్రోమెకానికల్ యాక్యుయేటర్ సిస్టమ్, ప్రెసిషన్ ఇనర్షియల్ నావిగేషన్ సిస్టమ్ కలిగి ఉంది. ఈ సిస్టమ్ పారాచూట్-ఆధారిత విడుదల వ్యవస్థతో పేలోడ్‌గా అధునాతన తేలికపాటి టార్పెడోను కలిగి ఉంటుంది. గ్రౌండ్ మొబైల్ లాంచర్ నుంచి క్షిపణిని ప్రయోగించారు. పరీక్షలో సిమెట్రిక్ సెపరేషన్, ఇంజెక్షన్ మరియు వెలాసిటీ కంట్రోల్ వంటి అనేక స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ మెకానిజమ్‌లు ఉన్నాయి. ఈ క్షిపణి వ్యవస్థ సుదూర లక్ష్యాలను ఛేదించగలదు. స్మార్ట్ క్షిపణిని యుద్ధనౌకల నుండి అలాగే తీర ప్రాంతాల నుండి ప్రయోగించవచ్చు. దేశ ప్రాదేశిక సముద్ర జలాల్లోకి ప్రమాదకరంగా చొచ్చుకొచ్చే శత్రు దేశాల సబ్‌మెరైన్లను దూరం నుంచే గమనించి ధ్వంసం చేయడానికి ఈ టార్పిడోను వాడతారు. బ్రహ్మోస్ మాక్-3 యాంటీషిప్ మిసైల్ తర్వాత చేపట్టిన అత్యంత కీలకమైన ప్రాజెక్టు ఇదే కావడం విశేషం. 2016లో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు 340 కోట్లను కేటాయించింది. భారత్ ఇప్పటికే టార్పిడోలు, క్షిపణులను ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తోంది. తాజాగా ఈ రెండు టెక్నాలజీలను కలిపి సరికొత్త హైబ్రీడ్ ఆయుధాన్ని రూపొందించింది. సాధారణంగా భారీ టార్పిడోలు కూడా నీటిలో గరిష్టంగా 50 కిలోమీటర్ల వేగంతోనే ప్రయాణిస్తాయి. రాకెట్ అసిస్టెడ్ విధానంలో 150 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదిస్తాయి. కానీ, ఈ సరికొత్త హైబ్రీడ్ విధానంలోని టార్పిడో 600 కిలోమీటర్లకు పైగా దూరంలోని లక్ష్యాలను ఛేదిస్తుంది. ఇదే దీని ప్రత్యేకత. సూపర్ సోనిక్ మిసైల్ అసిస్టెడ్ రిలీజ్ ఆఫ్ టార్పిడో మిస్సైల్ వ్యవస్థను బ్రహ్మోస్ తర్వాత అతిపెద్ద ప్రాజెక్టుగా నిపుణులు పేర్కొంటున్నారు. ఈ ఆయుధానికి చాలా ప్రత్యేకతలు ఉన్నాయని, బాలిస్టిక్ క్షిపణి ప్లస్ టార్పిడో కలిస్తే స్మార్ట్‌గా రూపుదిద్దు కుంటుందని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. మరోవైపు.. స్మార్ట్‌ను శత్రువుపై ప్రయోగించిన తర్వాత లక్ష్యానికి సమీపంగా వెళ్లేంతవరకు గాల్లో క్షిపణి మాదిరిగా ప్రయాణిస్తుంది. సబ్‌మెరైన్ సమీపానికి రాగానే గాలిలో నుంచి నీటిలోకి టార్పిడోను పడే స్తుంది. అది వెళ్లి లక్ష్యాన్ని ఢీకొంటుంది. దాడికి కొన్ని నిమిషాల ముందు వరకు కూడా ఈ టార్పిడోను శత్రుదేశాల సబ్‌మెరైన్లు గుర్తించలేవు. గుర్తించే సమయానికి పెను విధ్వంసమే సృష్టిస్తుంది. సింపుల్‌గా చెప్పాలంటే.. స్మార్ట్ విషయంలో అప్రమత్తమై తప్పించుకునే అవకాశాలు శత్రు సబ్‌హెరైన్లకు ఉండవన్న మాట. ఇది గాల్లో తక్కువ ఎత్తులో ప్రయాణించడంతో రాడార్లకు కూడా అంత తేలిగ్గా దొరకదు. దీనికి డేటా లింక్‌లు కూడా ఉండటంతో నియంత్రణ ఉంటుంది. ఇప్పటివరకు అమెరికా, రష్యాకు ఇలాంటి అత్యాధునిక వ్యవస్థలు ఉన్నాయి. చైనా వద్ద వైయూ-8 పేరుతో ఇప్పటికే ఒక వ్యవస్థ ఉంది. కానీ, దీని రేంజ్ చాలా తక్కువ. దీంతో పోలిస్తే భారత్ అభివృద్ధి చేసిన స్మార్ట్ ఎన్నో రెట్లు ఉత్తమమైన వ్యవస్థ. అందుకే ఇండియన్ నేవీకి స్మార్ట్ పేరుకు తగ్గట్టుగా స్మార్ట్‌గా ఉపయోగపడుతుందనేది. నిజానికి.. ఇటీవలి కాలంలో హిందూ మహాసముద్రంలో చైనా రెచ్చిపోతోంది. మాల్దీవుల్లో చైనా అనుకూల ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డ్రాగన్ తోక జాడింపులు పెరిగిపోయాయి. భారత్‌తో మాల్దీవులకు దౌత్యపరంగా తీవ్ర వివాదం కొనసాగిస్తున్న వేళ.. ఇటీవల చైనాకు చెందిన పరిశోధక నౌక కొన్నిరోజుల పాటు మాల్దీవుల జలాల్లో తిష్ట వేసింది. ఆ తర్వాత అది చైనాకు వెళ్లిపోగా.. తాజాగా మరోసారి మాల్దీవుల జలాల్లోకి ప్రవేశించడం తీవ్ర చర్చకు దారి తీస్తోంది. దాదాపు 4500 టన్నుల బరువు ఉన్న ఈ షియాంగ్ యాంగ్ హాంగ్-03 నౌక.. ఈ ఏడాది జనవరిలో చైనాలోని సన్యా నుంచి బయల్దేరింది. మాల్దీవుల ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్ సరిహద్దుల్లో నెల రోజుల పాటు తిరిగిన ఈ రీసెర్చ్ షిప్.. ఫిబ్రవరి 23న తిలాఫుషీ పోర్టుకు చేరుకుంది. అక్కడ వారం రోజుల పాటు ఉన్న ఆ నౌక.. తర్వాత తిరిగి వెళ్లింది. ఇది జరిగిన దాదాపు 2 నెలల పాటు వివిధ పోర్టులకు వెళ్లిన ఈ షియాంగ్ యాంగ్ హాంగ్-03.. ప్రస్తుతం మళ్లీ మాల్దీవులుకు చేరుకుంది. ఈ నౌక మాలె తీరానికి చేరుకున్న విషయాన్ని మాల్దీవుల విదేశాంగ శాఖ మంత్రి వెల్లడించారు. సిబ్బంది రొటేషన్ కోసం చైనా ప్రభుత్వం నుంచి దౌత్యపరమైన అభ్యర్థన వచ్చిన మేరకు ఆ నౌకను తమ జలాల్లోకి అనుమతించినట్లు తెలిపారు. వాస్తవానికి.. డ్రాగన్ నిఘా నౌక మాల్దీవుల్లో మకాం వేయడానికి శాస్త్రీయ పరిశోధనలను రీజన్‌గ చూపిస్తున్నా.. అసలు లక్ష్యం మాత్రం హిందూ మహాసముద్ర ప్రాంతంలోని విస్తారమైన ప్రాంతాల్లో సర్వే చేయడమే. ఈ నౌకల నుంచి సేకరించిన డేటా మలక్కా జలసంధి, తూర్పు హిందూ మహాసముద్రం జలాల ద్వారా నావిగేట్ చేయడానికి ప్రయత్నిస్తున్న చైనా సబ్‌మెరైన్లకు కీలకం. దీని వల్ల భారత్‌కు చాలా ఇబ్బందులు ఎదురవుతాయి. సర్వే నౌక సీఫ్లూర్ మ్యాపింగ్‌లో పాల్గొంటుందని, సముద్రగర్భ వాతావరణం ఆకృతు లను అర్థం చేసుకోవడానికి హైడ్రోలాజికల్ డేటాను రికార్డ్ చేయడం, సముద్రగర్భ కేబుల్స్, క్షిపణి వీక్షణలు మొదలైన వాటి నుంచి ఇంటెలిజెన్స్ వివరాలను సేకరిస్తుందని రక్షణ నిపుణులు ఎప్పట్నుంచో ఆందోళనలు వ్యక్తం చేస్తున్నారు. హిందూ మహా సముద్రంలో చైనా నేవీ చేస్తున్న సర్వే ఈ ప్రాంతంలో ఆ దేశ సైనిక కార్యకలాపాలకు సహాయపడతాయని నిపుణులు చెబుతున్నారు. మరోవైపు.. విదేశాంగ మంత్రి జైశంకర్ సైతం గత 20-25 ఏళ్లుగా హిందూ మహాసముద్రంలో చైనా నావికాదళ ఉనికి క్రమంగా పెరుగుతోందని గతంలో ప్రకటించారు. చైనా నేవీ పరిమాణంలో చాలా వేగంగా పెరుగుదలఉందని చెబుతూ.. పాకిస్తాన్‌లోని గ్వాదర్, శ్రీలంకలోని హంబన్‌టోటలో చైనా ఓడరేవు నిర్మాణాన్ని ఉదహరించారు. దక్షిణాసియాలో చైనా నిర్వహిస్తున్న మూడు నౌకాశ్రయాలు, బంగ్లాదేశ్‌లోని చిట్టగాంగ్, శ్రీలంకలోని హంబన్‌టోట, పాకిస్తాన్‌లోని గ్వాదర్‌ను భారత్‌ను చుట్టుముట్టే మృత్యు త్రిభుజంగా పిలుస్తారు. 2022లో చైనా గూఢచారి నౌక యువాన్ వాంగ్ 5 శ్రీలంకలోని దక్షిణ ఓడరేవు హంబన్‌టోటకు చేరుకుంది. ఈ నిఘా నౌక ఉపగ్రహ ట్రాకింగ్, రాకెట్ పర్యవేక్షణ, ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి ప్రయోగాలకు ఉపయోగించబడుతుంది. యువాన్ వాంగ్ నౌకను చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీకి చెందిన స్ట్రాటజిక్ సపోర్ట్ ఫోర్స్ నిర్వహిస్తోందని అమెరికా రక్షణ మంత్రిత్వ శాఖ పెంటగాన్ తెలిపింది. దీన్నిబట్టి డ్రాగన్ కంట్రీ రీసెర్చ్ కుట్రలేంటో అర్థం చేసుకోవచ్చు. వాస్తవానికి.. భారత్ ప్రభావ పరిధిలో చైనా సర్వే నౌకలు సర్వసాధారణం అయ్యాయి. హిందూ మహాసముద్రం అడుగుభాగంలో ఉన్న శిఖరంపై చైనీయులకు ప్రత్యేక ఆసక్తి ఉందని నివేదికలు సూచిస్తు న్నాయి. ఈ శిఖరం హిందూ మహాసముద్రాన్ని పశ్చిమ, తూర్పు సముద్రంగా విభజిస్తుంది. సబ్‌మెరైన్ కార్యకలాపాలకు ఈ శ్రేణి చాలా కీలకమని నౌకాదళ నిపుణులు చెబుతున్నారు. హిందూ మహా సముద్రంలో చైనా సబ్‌మెరైన్లు తమ కార్యకలాపాలను పెంచుకోవడానికి దాని డేటా సహాయం చేస్తుంది. హిందూ మహాసముద్రంలో చైనా మ్యాపింగ్ చేయడంలో విజయం సాధిస్తే.. ఆ దేశ సబ్‌మెరైన్లు మన నేవీ కళ్లుగప్పి స్వేచ్ఛగా తిరగడం మొదలవుతుంది. సముద్రంలో యుద్ధంలోనూ పై చేయి సాధించడానికి ఆనుపానులన్నీ తెలుసుకునే వీలుంటుంది. అందుకే, మాల్దీవుల్లో డ్రాగన్ రీసెర్చ్ కుట్రలను తిప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అందుకే, మోడీ సర్కార్ స్మార్ట్‌ను అభివృద్ధి చేసింది. ఇప్పుడు స్మార్ట్ ఎంట్రీతో హిందూ మహాసముద్రంలో రెచ్చిపోదాం అనుకున్న డ్రాగన్ తోక ముడవక తప్పదు.



# కైకలూరు బహిరంగ సభలో పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు



రాష్ట్ర భవిష్యత్‌కు ఈ ఎన్నికలు ఎంతో కీలకమని, ఆలోచించి ఓటేయాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఏలూరు జిల్లా కైకలూరులో నిర్వహించిన వారాహి విజయభేరి సభలో ఆయన ప్రసంగించారు. భవన నిర్మాణ కార్మికుల కోసం గళమెత్తిన పార్టీ జనసేన అని.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఠా కూలీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని పవన్ హామీ ఇచ్చారు. ప్రజలు భయం లేకుండా బతకాలన్నదే తన కోరిక అన్నారు. జగన్ అబద్దాల కోరు అని పవన్ కల్యాణ్ విమర్శలు గుప్పించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్యే కొడుకుకి ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. కైకలూరు ఎమ్మెల్యేది కాదు, ఆయన కొడుకుది కాదన్నారు. వైఎస్ జగన్ కుతంత్రాలతో గాజు గ్లాసు గుర్తు స్వతంత్ర్య అభ్యర్థికి ఇచ్చారని ఆరోపించారు. కూటమి తరపున బీజేపీ నుంచి కామినేని పోటీ చేస్తున్నారని.. కాంటూరు సమస్యపై కామినేని కేంద్రంతో మాట్లాడతారన్నారు. గంజాయి, అమ్మాయిల అదృశ్యం, యువత గంజాయికి బానిసలుగా మారుతున్నారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రం కోసం తాను ఎంత తగ్గాలో అంత తగ్గానన్నారు. లాండ్ టైటిలింగ్ యాక్టు కాదు జగన్ ల్యాండ్ గ్రాబింగ్ యాక్టు అది అని ఆయన ఆరోపించారు. అసెంబ్లీలో చర్చ లేకుండానే చట్టాన్ని తీసుకొచ్చారన్నారు. అధికారంలోకి రాగానే కైకలూరు నియోజకవర్గంలో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మిస్తానని పవన్ హామీ ఇచ్చారు.

# చంద్రబాబుకు ఓటేస్తే చంద్రముఖిని తలుపు తట్టి లేపటమే..




మరో 10 రోజులలో ఎన్నికల కురుక్షేత్ర యుద్ధం జరగనుందని ఈ యుద్ధంలో వైసీపీని గెలిపించాలన్నారు. ఈ ఎన్నికలలో చంద్రబాబుకు ఓటు వేస్తే కొండ చిలువ నోట్లో తల పెట్టినట్టే అన్నారు. చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలకు ముగింపు పలికినట్టే అన్నారు సీఎం జగన్, నేడు నరసాపురంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న జగన్ చంద్రబాబు కూటమిని ఓడించాలన్నారు. రాబోయే ఐదేళ్ళలో పథకాల కొనసాగింపును నిర్ణయించే ఎన్నికలు ఈ ఎన్నికలు రాబోయే ఐదేళ్ళలో పథకాల కొనసాగింపును నిర్ణయించే ఎన్నికలన్నారు. జగన్ కు ఓటు వేస్తేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయని, చంద్రబాబుకు ఓటేస్తే మాత్రం పథకాలు రద్దు అవుతాయని అన్నారు. చంద్రబాబుకు ఓటు వేస్తే చంద్రముఖిని తలుపు తట్టి లేపటమే అని అన్నారు. ఇప్పటివరకు చంద్రబాబు ప్రజల కోసం చేసిన ఒక్క మంచి పని చెప్పమన్నారు. ఇంటింటికీ కేజీ బంగారం, బెంజ్ కారు ఇస్తారంట.. నమ్ముతారా 14ఏళ్ళు సీఎంగా పని చేసిన చంద్రబాబు హిస్టరీలో ఒక మంచి పని చేశారా? చెప్పాలన్నారు. చంద్రబాబు పేరుచెప్తే పేదలకు ఆయన అందించిన ఒక్క స్కీం అయినా గుర్తొస్తుందా అన్నారు. రాష్ట్రంలో జరుగుతుంది కులాల మధ్య యుద్ధం కాదన్న జగన్ రాష్ట్రంలో క్లాస్ వార్ జరుగుతుందన్నారు. కొత్త కొత్త మోసాలతో కూటమి ఎన్నికల్లో వస్తుందని ఇంటింటికీ కేజీ బంగారం, బెంజ్ కారు ఇస్తారంట .. మీరు నమ్ముతారా అని జగన్ ప్రశ్నించారు. నిరుపేదలకు, పేద కుటుంబాల విద్యార్థులకు మీ జగన్ చేసిందిదే తన పాలనలో నిరుపేదలకు, పేద కుటుంబాల విద్యార్థులకు ఎంతో చేశానని అన్నారు. అవ్వా తాతలకు ఇంటికే మూడు వేల రూపాయల పెన్షన్, రాష్ట్రంలో 93 శాతం పిల్లలకు పూర్తి ఫీజు రియంబర్స్మెంట్, ప్రభుత్వ స్కూళ్ళలో ఆరవ తరగతి నుంచి డిజిటల్ క్లాస్ రూములు, ఇంగ్లిష్ మీడియం బైజూస్ కంటెంట్, ప్రభుత్వ స్కూల్లో విద్యార్థులకు బైలింగువల్ టెక్ట్స్ బుక్స్ ఇస్తున్నామన్నారు. రెండు బటన్లు ఆలోచించి నొక్కాలన్న జగన్ గ్రామ సచివాలయాలు ద్వారా గ్రామ స్వరాజ్యం తీసుకువచ్చామని, నేరుగా పేదల ఖాతాలోనే 2 లక్షల 70వేల కోట్ల రూపాయలు డిబిటి ద్వారా ఇచ్చామని జగన్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటివరకు మొత్తం 2లక్షల 31వేల ఉద్యోగాలు ఇచ్చామని చెప్పారు. వాలంటీర్ల సేవలు కొనసాగాలంటే రెండు బటన్లు ఫ్యాన్ పై నొక్కాలని, పేదవాడి భవిష్యత్ కోసం లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి రెండు బటన్లు ఫ్యాన్ గుర్తుపై నొక్కాలని ఓటర్లకు పిలుపునిచ్చారు.

# కేజ్రీవాల్ బెయిల్‌పై కీలక పరిణామం.. సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు..



ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో అరెస్టైన సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కి బెయిల్ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. కేజ్రీవాల్ ఏప్రిల్ 1 నుంచి ఢిల్లీలోని తీహార్ జైలులో ఉన్నాడు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న కేజ్రీవాల్‌కి మధ్యంతర బెయిల్ పరిశీలించవచ్చని సుప్రీంకోర్టు శుక్రవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)కి తెలిపింది. ఈ కేసులో ఈడీ తనను అరెస్ట్ చేసి రిమాండ్ చేయడాన్ని సవాల్ చేస్తూ అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ సంజీవ్ ఖన్నా, దీపాంకర్ దత్తాలతో కూడిన ధర్మాసనం విచారిస్తోంది. ఈ రోజు విచారణ సందర్భంగా కేజ్రీవాల్ మధ్యంతర బెయిల్‌పై ఇంకా నిర్ణయం తీసుకోలేదని ధర్మాసనం తెలిపింది. మే 7న మరోసారి దీనిపై విచారణ జరపుతామని చెప్పింది. "మేము ఓపెన్‌గా ఉండాలి. తద్వారా ఏ పక్షమూ ఆశ్చర్యానికి గురికాకుండా ఉండాలి" అని కోర్టు పేర్కొంది. ఏప్రిల్ 1 నుంచి ఢిల్లీలోని తీహార్ జైలులో ఉన్న కేజ్రీవాల్ అధికారిక ఫైళ్లపై సంతకం చేయగలరా లేదా అని కోర్టు ప్రశ్నించింది. సార్వత్రిక ఎన్నికలకు ముందు కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన సమయం సహా, దానికి సంబంధించిన ప్రశ్నలకు మే 3 వరకు సమాధానం ఇవ్వాలని సుప్రీంకోర్టు మంగళవారం ఈడీని కోరింది. ఏప్రిల్ 9న ఢిల్లీ హైకోర్టు కేజ్రీవాల్ అరెస్టు చట్టవిరుద్ధంగా ఏం లేదని తేల్చి చెప్పింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో మార్చి 21న ఈడీ కేజ్రీవాల్‌ని అరెస్ట్ చేసింది. మే 7 వరకు జ్యుడీషియల్ కస్టడీలో ఉండనున్నారు. ఈ కేసులో ప్రధాన సూత్రధారి కేజ్రీవాల్ అని ఈడీ ఆరోపిస్తోంది. ఈ స్కామ్‌లో వచ్చిన డబ్బును ఆప్ గోవా ఎన్నికల్లో ఖర్చు చేసినట్లు ఈడీ పేర్కొంది.

# ఏపీలో ఈ నెల 6, 8 తేదీల్లో మోడీ పర్యటన



ఏపీలో అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల వేడి మొదలైంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారం జోరు పెంచుతున్నారు. ఇటీవల నామినేషన్ ప్రక్రియ సైతం ముగిసింది. ఈ నేపథ్యంలో దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఏపీకి రానున్నారు. ఈ నెల 6, 8 తేదీల్లో మోడీ పర్యటన ఉన్నట్లు బీజేపీ ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్ తెలిపారు. రెండవ దశ ప్రచార పర్యటనలో భాగంగా ఈనెల 6న రాజమండ్రి, అనకాపల్లి లో బీజేపీ నిర్వహించే బహిరంగ సభలో ప్రధాని ప్రసంగించనున్నారు. 6న మధ్యాహ్నం రాజమమడ్రి పార్లమెంటుకు చేరుకుంటారు. 6న సాయంత్రం అనకాపల్లి పార్లమెంటుకు వస్తారు. కూటమిలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్ తో కలిసి రాజమండ్రి, అనకాపల్లి పార్లమెంటుల పరిధిలో నిర్వహిచే సభలో మోడీ పాల్గొంటారు. ఈనెల 8న ఉదయం రాజంపేట పరిధిలో పీలేరు సభలో చంద్రబాబు పవన్ లతో కలిసి ప్రసంగిస్తారు. చంద్రబాబు, పవన్ తో కలిసి 8న సాయంత్రం 4 గంటలకు విజయవాడలో 2.5 కిలోమీటర్ల రోడ్ షో నిర్వహించనున్నారు.

# కడపలో దద్దమ్మలకు ఓటు వేస్తారా

## వైఎస్ షర్మిలకు సైకిల్ గుర్తుకు ఓటు వెయ్యండి, డీఎల్ రెడ్డి !



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు, లోక్ సభ ఎన్నికలు ఒకే రోజులు జరుగుతున్న సందర్బంగా నాయకులు తీరికలేకుండా ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో అధికారంలె ఉన్న వైసీపీ, ప్రతిపక్ష పార్టీల కూటమి టీడీపీ, జనసేన, బీజేపీ నాయులు ఎవరికి వాళ్ల ఎన్నికల ప్రచారం చేస్తూ ఎలాగైనా ఎన్నికల్లో గెలవాలని అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలు ఒకే సారి జరుగుతున్న సందర్బంగా ఆంధ్రప్రదేశ్ లోని అన్ని నియోజక వర్గాల్లో వైసీపీ అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఇక టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులు పొత్తులో భాగంలో సీట్లు పంచుకుని పోటీ చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ లో 10 ఏళ్ల తరువాత వైఎస్ షర్మిలను ముందు పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నది. కాంగ్రెస్ పార్టీకి ఎంత శాతం ఓట్లు వస్తాయో అనే విషయం ఆ దేవుడకే తెలియాలి. ఈ సందర్బంలో వైసీపీ నాయకులు లోక్ సభ, అసెంబ్లీ స్థానాల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. టీడీపీ సైకిల్ గుర్తుకు, జనసేన గాజుగ్లాస్ గుర్తుకు, బీజేపీ కమలం గుర్తుకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హస్తం గుర్తుకు ఓటు వెయ్యాలి అంటూ ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఇదే సందర్బంలో క్రాస్ ఓటింగ్ జరిగే అవకాశం ఉందని వెలుగు చూసింది. ఈ సందర్బంలో కడప జిల్లాకు చెందిన సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి డీఎల్ రవీంద్రా రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కడప లోక్ సభ నియోజక వర్గం వైఎస్ఆర్ సీ పీ ఎంపీ అభ్యర్థి అవినాష్ రెడ్డి ఓ నిందితుడు అని, అవినాష్ రెడ్డిని మీరు మరోసారి గెలిపించినా అతనికి ఏపని చేతకాదని, అందుకని కడప కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వైఎస్ షర్మిలకు ఓటు వెయ్యాలని మాజీ మంత్రి డీఎల్ రవీంద్రా రెడ్డి బహిరంగంగా ప్రజలకు మనవి చేస్తున్నారు. కడపలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి వారసురాలు వైఎస్ షర్మిలకు ఓటు వెయ్యడం ఎంతో మేలు అని మాజీ మంత్రి డీఎల్ రవింద్రా రెడ్డి కడప ఓటర్లకు మనవి చేశారు. వైఎస్ఆర్ వారసురాలు పార్లమెంట్ లో అడుగుపెడితే కనీసం ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హెూదా కోసం పోరాటం చేస్తోందని, ఈ దద్దమ్మలను గెలిపిస్తే ఏపని చేతకాదని డీఎల్ రవీంద్రా రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇదే సమయంలో డీఎల్ రవీంద్రా రెడ్డి వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. లోక్ సభ ఎన్నికల్లో మీరు వైఎస్ఆర్ వారసురాలు వైఎస్ షర్మిలకు ఓటు వెయ్యాలని, మైదకూరు అసెంబ్లీ నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ గెలుపుకోసం పని చెయ్యాలని డీఎల్ రవీంద్రా రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మైదకూరులో సైకిల్ గుర్తుకు అందరూ ఓటు వెయ్యాలని మాజీ మంత్రి డీఎల్ రవీంద్రా రెడ్డి ఎన్నికల ప్రచారం చెయ్యడం కలకలం రేపింది. మైదకూరు నియోజక వర్గం ప్రజలు సైకిల్ గుర్తుకు ఓటు వేసి పుట్టా సుధాకర్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని, ఆయన ఎమ్మెల్యే అయితే మీకే మంచిది అంటూ మాజీ మంత్రి డీఎల్ రవీంద్రా రెడ్డి ఎన్నికల ప్రచారం చెయ్యడం హాట్ టాపిక్ అయ్యింది. మాజీ మంత్రి డీఎల్ రవీంద్ర రెడ్డి స్వయంగా ప్రజలకు క్రాస్ ఓటింగ్ కు పాల్పడాలని చెప్పడంతో ఆ ప్రాంతంలో రాజకీయాలు రసవత్తరంగా మారిపోయాయి.

# గెలుపు గ్యారెంటీ ఎవరికో!?

మోదీ గ్యారెంటీతో సంజయ్ ముందుకు


సొంత గ్యారెంటీలూ ప్రకటించిన వెలిచాల

హ్యాట్రిక్ కొట్టిన పార్టీ గ్యారెంటీతో వినోద్

కరీంనగర్‌లో ముక్కోణం

ఒకరిది మోదీ గ్యారెంటీ!






మరొకరిది సొంత గ్యారెంటీ! ఇంకొకరిది పార్టీ గ్యారెంటీ! గతంలో కేసీఆర్‌కు హ్యాట్రిక్ ఇచ్చిన జిల్లాలో వరుసగా రెండోసారి గెలవాలని ఒకరు! తొలిసారి గెలిచి పార్లమెంటులో అధ్యక్షా..! అనాలని మరొకరు! గత ఎన్నికల్లో పరాజయానికి ప్రతీకారం తీర్చుకుని మరోసారి లోక్‌సభలో అడుగు పెట్టాలని ఇంకొకరు! వెరసి, కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో ప్రధాన పార్టీల మధ్య ముక్కోణపు పోరులో ఓటర్ల గ్యారెంటీ ఎవరికో!

కరీంనగర్, హైదరాబాద్: తెలంగాణ ఉద్యమ సాధనలో ముందుండి గర్జించిన జిల్లా ఇది. ఉద్యమాన్ని ముందుండి నడిపించిన కేసీఆర్ హ్యాట్రిక్ విజయాల నియోజకవర్గమిది. కాంగ్రెస్ అభ్యర్థిని అత్యధికంగా ఏడుసార్లు.. బీఆర్ఎస్ అభ్యర్థిని నాలుగుసార్లు.. బీజేపీ అభ్యర్థిని మూడుసార్లు పార్లమెంటుకు పంపింది! గత మూడు ఎన్నికల్లో ఒక్కోసారి ఒక్కొక్కరిని గెలిపిస్తున్న నియోజకవర్గం కూడా! అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు, సీట్లు రాకపోయినా.. లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం కమలం పార్టీని గెలిపిస్తోంది! అంతేనా.. అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని సెగ్మెంట్లలో కలిపి బీఆర్ఎసకు 5,249 ఓట్లు ఎక్కువగా వచ్చినా.. ఏడింట నాలుగు సీట్లను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. అందుకే, ఈసారి కరీంనగర్ లోక్‌సభ స్థానంలో పోటీ రసవత్తరంగా మారింది. సిటింగ్ ఎంపీ బండి సంజయ్ కుమార్ బీజేపీ నుంచి మరోసారి పోటీలో ఉండగా.. గతంలో ప్రజారాజ్యం తరపున పోటీ చేసి ఓడిపోయిన వెలిచాల రాజేందర్ రావు కాంగ్రెస్ నుంచి బరిలో ఉన్నారు. వరుసగా గత మూడు ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి ఒకసారి విజయం సాధించిన బోయినపల్లి వినోద్‌కుమార్ మరోసారి అదృష్టం పరీక్షించుకుంటున్నారు.

### గెలిస్తే.. కేంద్ర మంత్రి పదవి!

రాష్ట్రంలో డబుల్ డిజిట్ స్థానాలను సాధించి దక్షిణాదిలో పట్టు బిగించాలని చూస్తున్న బీజేపీ కరీంనగర్ స్థానంలో విజయంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. రెండోసారి గెలిస్తే పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిలో హెూదాలో ఉన్న తనకు కేంద్ర మంత్రి పదవి దక్కుతుందన్న భావనతో ఇక్కడ గెలుపును సంజయ్ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. మోదీ గ్యారెంటీ పేరుతో బీజేపీ విడుదల చేసిన మ్యానిఫెస్టోతో.. అన్ని సెగ్మెంట్లలో రెండేసిసార్లు ప్రచారం పూర్తి చేశారు. పోలింగ్ బూత్ స్థాయిలో, శక్తి కేంద్రాల స్థాయిలో కార్యకర్తలు, నాయకులతో సమావేశాలు నిర్వహించి ఓటర్ లిస్టులోని ఒక్కో పేజీకి ఒక్కో కమిటీ వేసి పన్నా కమిటీల పేరిట వారికి బాధ్యతలు అప్పగించి ఓటరును నిత్యం కలిసే ఏర్పాట్లు చేసుకున్నారు. తన హయాంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా వివిధ పథకాలకు మంజూరైన నిధులెన్ని!? పనులేవి!? అన్న వివరాల బుక్‌లెట్లను ఇంటింటికీ అందించడమే కాకుండా గ్రామాల్లో ఫ్లెక్సీలను ఏర్పాటు చేశారు. ఇప్పటికే ప్రధాని మోదీ సభలో ప్రసంగించి వెళ్లగా.. త్వరలో హెూం మంత్రి షా వస్తారని చెబుతున్నారు. నిజానికి, అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్లు, సీట్లు రాకపోయినా లోక్‌సభ ఎన్నికల్లో ఇక్కడ జాతీయ స్థాయి అంశాలే ప్రభావం చూపుతుండడం.. ఇదే కారణంతో గతంలో మూడుసార్లు పార్టీ విజయం సాధించడం.. ఇప్పుడు మోదీ గ్యారెంటీతో ముందుకు పోతుండడంతో సంజయ్ గెలుపుపై ఆశలు పెంచుకున్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని సెగ్మెంట్లలో కలిపి లక్ష ఓట్లు మాత్రమే సాధించినా.. 2019 లోక్‌సభ ఎన్నికల్లో 90 వేల ఓట్ల మెజారిటీతో నెగ్గడం, అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన సానుభూతి కూడా కలిసి వస్తుందని అంచనా వేస్తున్నారు. ఐదేళ్లలో పార్టీ ప్రాబల్యం మరింత పెరిగిందని, అసెంబ్లీ ఎన్నికల్లో 2.5 లక్షల ఓట్లు రావడమే ఇందుకు నిదర్శనమని అంటున్నారు.

### సొంత గ్యారెంటీలతో 'వెలిచాల విజన్'

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతోపాటు 'కోహినూర్ కరీంనగర్' పేరిట రాజేందర్‌రావు 'వెలిచాల విజన్' పేరుతో 23 సొంత గ్యారెంటీలను విడుదల చేశారు. సమస్యల పరిష్కారానికి 'కరీంనగర్ సహాయక్ యాప్', విద్యార్థులకు పోటీ పరీక్షలకు శిక్షణ, మెగా జాబ్ క్యాంప్స్, ఉచిత ఆరోగ్య పరీక్షలు, సామూహిక వివాహాలు, ఉచిత డ్రైవింగ్ స్కూల్స్ వంటి 23 గ్యారెంటీలు ప్రకటించారు. సెగ్మెంట్‌కు ఉచితంగా జేసీబీ, ట్రాక్టర్, పంట కోత యంత్రాలు, రెండు డ్రోన్లు, ట్యాంకర్, రోడ్డు రోలర్ ఇస్తానన్నారు. తన అభ్యర్థిత్వం చివరి నిమిషంలో ఖరారైనా.. ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకునే రీతిలో మంత్రి పొన్నం వ్యూహం మేరకు అవిశ్రాంతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్‌లో ప్రముఖ ప్రజా ప్రతినిధిగా పేరుగాంచిన జగపతిరావు కుమారుడే రాజేందర్‌రావు. జగపతిరావు 1972లో జగిత్యాలలో, 1989లో కరీంనగర్ నుంచి గెలిచి అనేక సంస్కరణలకు ఆద్యుడిగా నిలిచారు. తండ్రి పేరు, పార్టీ, సొంత గ్యారెంటీలు గెలిపిస్తాయని రాజేందర్‌రావు ఆశలు పెట్టుకున్నారు.

# బీ నా తప్పుంటే జైలుకు వెళ్తా

లేదంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెళ్తారా?

క్రిశాంక్‌ను కాదు.. జైలుకు పంపాల్సింది రేవంత్‌నే

బీజేపీ కనుసన్నల్లో ఎన్నికల కమిషన్: కేటీఆర్

బడేభాయ్ బడా మోసం..

ఛోటాభాయ్ దొంగమాటలు

హైదరాబాద్ నగరంలో కరెంటు, తాగు నీటి కష్టాలు

జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రోడ్ షో



హైదరాబాద్, : "ఉస్మానియా యూనివర్సిటీకి సంబంధించి సీఎం రేవంత్ ఫేక్ నోటీసులు పోస్టుచేశారు.. ఆ తప్పును బయటపెట్టినందుకే బీఆర్ఎస్ నేత క్రిశాంక్‌పై అక్రమ కేసు మోపి జైల్లోపెట్టారు" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు ఆరోపించారు. తాను చెప్పింది తప్పయితే చంచల్‌గూడ జైలుకైనా వెళ్తానని.. కాదంటే సీఎం రేవంత్‌రెడ్డి వెళ్తారా? అని సవాల్ విసిరారు. గురువారం తెలంగాణభవన్‌లో మీడియాతో మాట్లాడిన కేటీఆర్.. రేవంత్ తన ఎక్స్ ఖాతాలో ఫేక్ నోటీసును పోస్ట్ చేశారని మండిపడ్డారు. ఫోర్జరీ డాక్యుమెంటు పెట్టిన సీఎంపై కేసు పెట్టాలన్నారు. తప్పు చేసింది సీఎం అయితే... తమ పార్టీ నాయకుడు క్రిశాంక్‌ను అరెస్ట్ చేసి జైల్లో పెట్టడం సరికాదన్నారు. 2023లో ఇచ్చిన నిజమైన నోటీసు ఓయూ విద్యార్థుల వాట్సాప్ గ్రూపులో చక్కర్లు కొట్టిందని.. ప్రభుత్వం తప్పులను సోషల్ మీడియాలో బయట పెడుతున్నందుకే క్రిశాంక్ మీద కక్షగట్టి అరెస్ట్ చేశారని మండిపడ్డారు. క్రిశాంక్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇక.. మతవిద్వేషాలు రెచ్చగొట్టేలా ఎన్నికల ప్రచారంలో వ్యాఖ్యలు చేస్తున్న ప్రధాని మోదీపై చర్యలు తీసుకునే ధైర్యం ఎన్నికల సంఘానికి లేదని.. అందుకే ఆయనకు బదులుగా బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాకు నోటీసులిచ్చిందని.. కేటీఆర్ వ్యాఖ్యానించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ బీజేపీ కనుసన్నల్లో నడుస్తోందని, అందుకే మోదీ, అమిత్‌షా, రేవంత్ దారుణమైన వ్యాఖ్యలు చేసినా చర్యలు చేపట్టడంలేదని, తమ పార్టీ అధినేతకు మాత్రం రెండురోజులు ఎన్నికల ప్రచారాన్ని నిషేధించిందని విమర్శించారు. నోటికొచ్చినట్లు బూతులు మాట్లాడుతూ, ప్రజలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేస్తున్న సీఎం రేవంత్‌పై కూడా చర్యలు చేపట్టడంలో ఈసీ ఎందుకు వెనుకంజ వేస్తోందని ఆయన ప్రశ్నించారు. వారిపై చర్యలు తీసుకోని ఎన్నికల కమిషన్ కేసీఆర్ విషయంలో మాత్రం.. ఆగమేఘాల మీద నోటీసులు ఇచ్చిందని మండిపడ్డారు. రేవంత్‌పై తాము 21కి పైగా ఫిర్యాదులు చేసినా ఈసీ పట్టించుకోలేదని ఆగ్రహం వెలిబుచ్చారు. "తుక్కుగూడ సభలో ఆయన మాట్లాడిన దుర్మార్గపు మాటలు నీతి సూక్తులు, ప్రవచనాలు, సుభాషితాలా?" అని కేటీఆర్ ప్రశ్నించారు. రాజ్యాంగం ఇచ్చిన స్వయం ప్రతిపత్తిని అపహాస్యం చేసేలా ఈసీ వ్యవహరిస్తోందన్నారు. ఎన్నికల సంఘానికి వెన్నెముక ఉంటే మోదీకి నోటీసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

### బీజేపీ, కాంగ్రెస్ పాలనలో చచ్చేదిన్

సికింద్రాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి టీ పద్మారావుగౌడ్‌కు మద్దతుగా గురువారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రచారం చేసిన కేటీఆర్.. అబద్ధపు హామీలతో 2014లో కేంద్రంలో బడే భాయ్ మోదీ అధికారంలోకి వస్తే.. ప్రజలను మోసం చేసి ఇక్కడ ఛోటా భాయ్ గెలిచాడన్నారు. "అచ్చేదిన్ కాదు.. బీజేపీ, కాంగ్రెస్ పాలనలో చచ్చేదిన్ వచ్చాయ"న్నారు. రేవంత్ రాహుల్ బాటలో కాక.. మోదీ బాటలో నడుస్తున్నాడని విమర్శించారు. కేసీఆర్ ఉన్నన్నాళ్లూ లేని కరెంట్ కష్టాలు, మంచినీటి గోస ఇప్పుడు మొదలైందని, పదేళ్లు కనిపించని ట్యాంకర్లు నగరంలో ఇప్పుడు కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించారు. 10-12 ఎంపీ సీట్లు బీఆర్ఎసకు ఇస్తే.. ఏడాదిలో రాష్ట్ర రాజకీయాలను కేసీఆర్ శాసిస్తారన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులపై కేటీఆర్ విమర్శనాస్త్రాలు గుప్పించారు. అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ కండువాతో గెలిచిన దానం నాగేందర్ ఇప్పుడు సిగ్గులేకుండా కాంగ్రెస్ కండువా కప్పుకొని వస్తున్నారని, రేపు ఎన్నికల్లో గెలిస్తే బీజేపీ కండువా కప్పుకోడన్న గ్యారంటీ ఏంటని ప్రశ్నించారు. రేవంత్‌తోపాటు కమలం పార్టీలో చేరే వారిలో ముందు వరుసలో నాగేందర్ ఉంటారన్నారు. "కిషన్‌రెడ్డి నయాపైసా పని హైదరాబాద్‌కు చేయలేదు. వరదలు వస్తే రూపాయి సాయం తీసుకురాలేదు. మెట్రోకు పైసా నిధులు తీసుకురాలేదు. అక్కరకు రాని చుట్టం లాంటి బీజేపీని, కిషన్‌రెడ్డిని ఓడించాలి" అని నిప్పులు చెరిగారు. తమ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

## మరోసారి కిరణ్‌కుమార్‌రెడ్డిపై పెద్దిరెడ్డి హాట్ కామెంట్లు..



మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అన్నమయ్య జిల్లా రాజంపేట లోక్‌సభ స్థానానికి పోటీ చేస్తున్న బీజేపీ–టీడీపీ–జనసేన కూటమి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది.. ముఖ్యంగా కాళ్లు పట్టుకున్న పంచాయితీ ఇద్దరు నేతల మధ్య కాకరేపుతోంది.. పెద్దిరెడ్డి నా కళ్లు పట్టుకున్నాడు.. రాత్రి కళ్లు పట్టుకున్న ఆయన.. మరుసటి రోజు ఉదయం వచ్చి మరోసారి కాళ్లు పట్టుకున్నాడు.. తనకు పదవి ఇప్పించాలంటూ.. అని కిరణ్‌కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.. ఇక, కిరణ్ కుమార్ రెడ్డి.. అప్పట్లో చిదంబరం కాళ్లు పట్టుకుని ముఖ్యమంత్రి అయ్యారని విమర్శిస్తూ వస్తున్న మంత్రి పెద్దిరెడ్డి.. అవే కామెంట్లు మళ్లీ రిపీట్ చేశారు.. రాష్ట్ర విభజనకు సహకారం, వైఎస్ జగన్ ను అడ్డుకుంటా అని చెప్పి కిరణ్‌కుమార్ రెడ్డి.. ముఖ్యమంత్రి అయ్యారని ఆరోపించారు.. ఇక, వైఎస్ రాజశేఖర్ రెడ్డి.. నమ్మి కిరణ్ కుమార్ రెడ్డిని స్పీకర్ ను చేస్తే.. వైఎస్ కుటుంబానికి వెన్నుపోటు పొడిచి, వైఎస్ జగన్ ను 16 నెలలు జైలులో పెట్టారంటూ ఫైర్ అయ్యారు పెద్దిరెడ్డి.. ఇక, తమ్ముళ్ళను పెట్టుకుని హైదారాబాద్ లో ఆఫీస్ ఓపెన్ చేసి కమీషన్లు దండుకున్నారని ఆరోపించారు. తర్వాత చెప్పుల పార్టీ పెట్టుకుని సొంత తమ్ముడిని కూడా గెలిపించుకులేక పోయారంటూ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిపై విమర్శలు కురిపించారు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి.

### ఏపీ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ..

## పూర్తి షెడ్యూల్ విడుదల..



ఏపీలో ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నికల ప్రచార షెడ్యూల్ ఖరారైంది. ఈ విషయాన్ని బీజేపీ అధికారికంగా ప్రకటించింది. దేశ వ్యాప్తంగా లోక్ సభ ఎన్నికలతో పాటు పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ మూడో సారి బీజేపీని అధికారంలోకి తీసుకురావడం కోసం దేశ వ్యాప్తంగా చాలా పార్లమెంట్ నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. ఈ క్రమంలోనే మరో 10 రోజుల్లో ఏపీలో అసెంబ్లీతో పాటు లోక్ సభ ఎన్నికలు జరుగుతున్న వేళ ఆంధ్రప్రదేశ్ లో పర్యటించి ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. మే 6, 8 తేదీల్లో రోడ్ షోలు, బహిరంగ సభల్లో టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్?తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నట్లు పార్టీ వర్గాలు ప్రకటించాయి. మే 6న మధ్యాహ్నం మూడు గంటలకు ముందుగా రాజమండ్రి విమానాశ్రయానికి చేరుకోనున్నారు ప్రధాని మోదీ. అక్కడినుండి చంద్రబాబు, పవన్?లతో కలిసి వేమగిరి సభా ప్రాంగణానికి వెళ్లనున్నారు. రాజమండ్రి బీజేపీ పార్లమెంటు అభ్యర్థి దగ్గుబాటి పురంధేశ్వరి, ఎమ్మెల్యే అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ సభలో ప్రసంగించనున్నారు. రాజమండ్రిలో సభ అనంతరం సాయంత్రం 5.45 గంటల విశాఖపట్నం ఎయిర్ పోర్టుకు చేరుకోనున్నారు. అదే రోజు సాయంత్రం అనకాపల్లిలో సీఎం రమేష్, ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాల్సిందిగా ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ సభలో కూడా చంద్రబాబు, పవన్ పాల్గొననున్నారు. మే 8న మధ్యాహ్నం రెండు గంటలకు తిరుపతి విమానాశ్రయానికి చేరుకోనున్న ప్రధాని మోడీ పీలేరు అసెంబ్లీ పరిధిలో కలికిరి వద్ద ఏర్పాటుచేసి బహిరంగ సభలో పాల్గొననున్నారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్దకు చేరుకుని బెంజ్ సర్కిల్ వరకు రోడ్ షోలో పాల్గొననున్నారు. ఈ మూడు సభలు, రోడ్ షోలలో ప్రధాని మోదీతో పాటు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కలిసి ప్రచారం చేయనున్నారు. దీనికి సంబంధించిన అన్ని భద్రతాపరమైన చర్యలను చేపట్టారు పోలీసు అధికారులు.

### ఒడిస్సాలో తెలంగాణ మంత్రి ప్రచారం..

## ఎన్నికల వేళ బీజేపీపై విమర్శనాస్త్రాలు..



ఒరిస్సా రాష్ట్రంలో బాక్సైట్ తవ్వకాలకు వేదాంత కంపెనీ సిద్ధం కాగా ఢిల్లీ నుంచి రాహుల్ గాంధీ వచ్చి ఓ సైనికుడిలా ఆ తవ్వకాలను అడ్డుకున్నారు. స్థానికులు వేదాంత కార్పొరేట్ కంపెనీతో పోరాటానికి దిగగా రాహుల్ గాంధీ నాయకత్వం వహించి ఆ తవ్వకాలను అడ్డుకున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేశారు. ఒరిస్సా వనరులు స్థానిక ప్రజలకే చెందాలన్న ఆయన పోరాటం మూలంగానే బాక్సైట్ గనులు సురక్షితంగా ఉన్నాయన్నారు. దూర ప్రాంతమైన హైదరాబాద్ నుంచి వచ్చి ఇక్కడ మీతో కలిసి భారీ సభలో పాల్గొనే అవకాశం వచ్చినందుకు సంతోషంగా ఉందని ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం ఒరిస్సా రాష్ట్రం రాయగఢ్ లోక్ సభ పరిధిలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. రాహుల్ గాంధీ ఈ బహిరంగ సభకు హాజరు కావలసి ఉన్న రాయబరేలిలో నామినేషన్ కార్యక్రమం ఉండడంతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు ప్రధాన వక్తగా స్థానికులను ఉద్దేశించి ప్రసంగించారు. అద్వానీ, అమిత్ షా, మోడీ, నవీన్ పట్నాయక్ ఓవైపు ఉండగా మరోవైపు రాహుల్ గాంధీ ఈ ఎన్నికల్లో పోరాడుతున్నారని తెలిపారు. మోడీ దేశ సంపదను అంబానీ, ఆదానీ వంటి కొద్ది మంది తన మిత్రులు, క్రోనీ క్యాపిటల్స్?కు పంచి పెట్టడాన్ని రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. ఈ దేశ సంపద ఈ దేశ వాసులకే జనాభా దామాషా ప్రకారం చెందాలని యువ నేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారని తెలిపారు. కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు, అరుణాచల్ ప్రదేశ్ నుంచి ముంబై వరకు ఆయన పాదయాత్ర చేపట్టారని తెలిపారు. కరువు ప్రాంతమైన ఒరిస్సా రాష్ట్రానికి గాంధీ కుటుంబం ఆది నుంచి అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఇక్కడ కరువు ఏర్పడినప్పుడు ప్రధాని నెహ్రూ పర్యటించి నిధులు మంజూరు చేశారన్నారు. 1980లో ఇందిరాగాంధీ ప్రభుత్వ రంగ సంస్థలను జాతీయం చేసి పేదలకు అండగా నిలిచారన్నారు. 1987లో రాజీవ్ గాంధీ, సోనియా గాంధీలు స్థానికంగా పర్యటించారని గుర్తు చేశారు. గాంధీల కుటుంబం మాట ఇస్తే తప్పదని ప్రతి మాటను నిలబెట్టుకుంటుందన్నారు. ఆ క్రమంలోనే వేదాంత కంపెనీ తవ్వకాలను జరగనివ్వనని చెప్పిన రాహుల్ గాంధీ అక్షరాల ఆచరణలో చూపించారన్నారు. ఒరిస్సాలో జరుగుతున్న వనరుల దోపిడిని అడ్డుకునేందుకు ఉన్నత విద్యావంతుడు, అమెరికాలో నివసిస్తున్న విఎస్ సప్తగిరి ఎంపీగా పోటీ చేస్తున్నారు ఆయనను గెలిపించాల్సిందిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. పేదలకు సేవ చేయాలనే ఉద్దేశంతో వచ్చిన సప్తగిరిని గెలిపిస్తే పార్లమెంట్?లో ఆయన మన గొంతుకగా పనిచేస్తారని తెలిపారు. ప్రతి ఓటు చేతి గుర్తుకు వేయండి, ఇండియా కూటమిని గెలిపించి దేశ సంపదను కాపాడుకుందామని పిలుపునిచ్చారు. బిజెపి అధికారంలోకి వస్తే ఇందిర గాంధీ తెచ్చిన రిజర్వేషన్లు రద్దువుతాయి. ఒరిస్సాలో 70 శాతం జనాభా బీసీ, ఎస్సీ, ఎస్టీలు ఉన్నారు. రిజర్వేషన్లను కాపాడుకునేందుకు కాంగ్రెస్?కు మద్దతు ఇవ్వాలని కోరారు. బిజెపి, నవీన్ పట్నాయక్?లు ఓ కుటుంబంలో కలిసి ఉంటున్నారు. వారి కలయిక దశాబ్దాలుగా ఒరిస్సా ప్రజలకు నష్టం చేకూరుస్తుందని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు నెలకు రూ.2000, ఎస్సీ, ఎస్టీ మహిళలకు మరో వెయ్యి రూపాయలు జోడించి రూ.3000 ఆర్థిక సాయం అందిస్తామన్నారు. నిరుద్యోగ యువతీ యువకులకు ప్రతినెలా రూ.3000 నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. ప్రతి క్వింటా ధాన్యానికి మూడు వేల రూపాయలు అందేలా కృషి చేస్తామన్నారు. ప్రతి ఇంటికి లక్ష రూపాయల సాయం అందించే ప్రణాళిక కాంగ్రెస్ వద్ద ఉందన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం శరవేగంగా అమలు చేస్తుందన్నారు. స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని, రూ.500 కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచామన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందిస్తున్నామన్నారు. అత్యధికంగా తెలుగువారు ఉన్న ఈ ప్రాంతంలో సభకు పెద్ద ఎత్తున హాజరయ్యారు. కాంగ్రెస్ పెద్దలు ఇచ్చిన సందేశాన్ని ప్రతి ఇంటికి తీసుకువెళ్లాలని విజ్ఞప్తి చేశారు. సభలో ఏఐసీసీ నాయకులు భక్త చరణ్ దాస్, ఆర్ సి కుంతియా, మీనాక్షి నటరాజన్ తదితరులు పాల్గొన్నారు.


# 20 లక్షల ఉద్యోగాల కల్పన బాధ్యత నాది

### యూనిఫైడ్ పోర్టల్‌ను ఏర్పాటు చేస్తాం
### యువతకు నారా లోకేశ్ భరోసా



చంద్రగిరి, : 'ఏటా సింగిల్ జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తాం. నిరుద్యోగులు పేపర్లు తీసుకుని వెతుక్కోవాల్సిన అవసరం లేదు. నోటిఫికేషన్‌లో ప్యూన్ నుంచి గ్రూప్1, 2 వరకు పోస్టులు వరకూ అన్నీ ప్రకటిస్తాం. యూనిఫైడ్ పోర్టల్ తీసుకొస్తాం. వెబ్‌సైట్‌లో మీ వివరాలు నమోదు చేస్తే ఏ పరీక్షకైనా హాజరయ్యేలా వెసులుబాటుకల్పిస్తాం' అని టీడీపీ జాతీయ ప్ర?ధాన కార్యదర్శి నారా లోకేశ్ యువతకు భరోసా ఇచ్చారు. తిరుపతి జిల్లా చంద్రగిరి పరిధిలోని ఐతేపల్లి వద్ద గురువారం ఆయన 'హలో లోకేశ్' కార్యక్రమం ద్వారా స్థానిక యువతతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. 'సూపర్ సిక్స్'లో మొదటి హామీగా ఉన్న 20 లక్షల ఉద్యోగాల కల్పన ప్రభుత్వం ఏర్పాటైన ఐదేళ్లలో కల్పించే బాధ్యత తాను తీసుకుంటానన్నారు. రూ.15 లక్షల కోట్ల పెట్టుబడులతో 30 లక్షల ఉద్యోగాలు కల్పించేందుకు గత టీడీపీ ప్రభుత్వంలో వివిధ కంపెనీలతో ఎంవోయూలు కుదుర్చుకున్నట్టు లోకేశ్ తెలిపారు. తిరుపతికి టీసీఎల్, డిక్సన్, సెల్‌కాన్ తదితర పరిశ్రమలు టీడీపీ హయాంలోనే వచ్చాయని గుర్తు చేశారు. తమ ప్రభుత్వంలో రెండు డీఎస్సీల ద్వారా 32 వేల పోస్టులు భర్తీ చేశామన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే 2.35 లక్షల పోస్టులు భర్తీ చేస్తామని చెప్పిన జగన్ ఒక్క జాబ్ క్యాలెండర్ కూడా ప్రకటించలేదన్నారు. జగన్ తన ఇద్దరు బిడ్డల నూ విదేశాల్లోనే చదివిస్తున్నారని, కానీ మన బిడ్డలు మాత్రం విదేశాల్లో చదువుకోకూడదా అని ప్రశ్నించారు. "జగన్మోహన్‌రెడ్డి పదేపదే చంద్రబాబును ముసలోడని అంటున్నారు. ఈ రోజుతో అది తేలిపోవాలి. కొబ్బరికాయ ఇస్తే కనీసం వంగి కొట్టలేని, బస్సు నుంచి స్టూలు లేనిదే కిందకు దిగలేని.. ముసలోడు ఈ సైకో జగన్. ఆయనకు ఓ సవాల్ విసురుతున్నా. మై డియర్ జగన్.. టైం, డేట్ నువ్వు ఫిక్స్ చేయ్. నేను చంద్రబాబును తీసుకొస్తా. ఇక్కడే తిరుమల ఉంముందు ఎక్కుతాది. నువ్వు ముందు మెట్లు ఎక్కుతావో, చంద్రబాబు రో చూద్దాం. అప్పుడు ముసలోడు ఎవరో ప్రజ లే నిర్ణయిస్తారు" అని అన్నారు. 'గతంలో కోడికత్తిలా తాజాగా గులకరాయి డ్రామా ఆడారు. అదో ఇంపోర్టెడ్ రాయి. కోడికత్తి డ్రామా జరిగిన 15 రోజుల తర్వాత బాబాయ్ శవమయ్యారు. ఇప్పుడు మళ్లీ తాడేపల్లి నుంచి ఏ శవం బయటికి వస్తుందోనని కుటుంబసభ్యులు భయంగా ఉన్నారు. సొంత తల్లి, చెల్లే జగన్‌ను చూసి భయపడుతున్నారు. రాష్ట్రంలో ఇక మహిళల పరిస్థితి ఏంటి' అని లోకేశ్ ప్రశ్నించారు.

## సీఎస్ జవహర్ రెడ్డికి టీడీపీ అధినేత బహిరంగ లేఖ



సీఎస్ జవహర్ రెడ్డికి టీడీపీ అధినేత చంద్రబాబు బహిరంగ లేఖ రాశారు. పెన్షన్ దారులు పడుతున్న ఇబ్బందులపై లేఖలో ప్రస్తావించారు. సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు ముందు సామాజిక పెన్షన్ల లబ్దిదారుల్ని వేధిస్తున్నారని.. అధికార పార్టీకి లబ్ది చేకూర్చేలా వ్యవహరించడం బాధాకరమని లేఖలో చంద్రబాబు తెలిపారు. ప్రజల కోసం పని చేయాల్సిన బాధ్యత కలిగిన ప్రభుత్వ అధికారులు ఆ దిశగా ఆలోచన చేయడం లేదన్నారు. ప్రజలకు మేలు చేసే అవకాశాలను కనీసం ఆలోచించడం లేదన్నారు. ఒక రాజకీయ పార్టీకి కొమ్ము కాసేలా, ప్రజల్ని ఇబ్బందులకు గురి చేసేలా నిర్ణయాలు తీసుకోవడం అభ్యంతరకరం, అత్యంత దుర్మార్గమన్నారు. వృద్దులు, దివ్యాంగులు, వితంతువులు, ఇతర పెన్షన్ దారులు ఇబ్బందులు పడుతున్నారని.. పెన్షన్ పంపిణీ సకాలంలో జరగాలని ఎన్నికల కమిషన్ 02.04.2024న ఇచ్చిన మెమోలో పేర్కొన్నదన్నారు. అయినా ఆ ఉత్తర్వుల్ని తుంగలో తొక్కుతూ, గత నెలలో సచివాలయాల వద్ద బారులు తీరేలా చేసి 33 మంది ప్రాణాలు కోల్పోవడానికి కారణమయ్యారన్నారు. లక్షలాది మందిని వేధించారని.. ఈ నెల కూడా అదే విధంగా పెన్షన్ దారులను రోడ్లపై మండుటెండల్లో బ్యాంకుల చుట్టూ తిరిగేలా చేసి, నరకయాతనకు గురి చేస్తున్నారన్నారు. ఒక్క రోజులో పెన్షన్ల పంపిణీ పూర్తి చేసేంత వ్యవస్థ గ్రామస్థాయిలో ఉన్నా.. ఇళ్ల వద్ద ఇవ్వకుండా బ్యాంకు ఖాతాల్లో జమ చేశారని ఆరోపించారు. పైగా, బ్యాంకు ఖాతాల్లో జమ చేశాం.. వెళ్లి తీసుకోండి అంటూ సచివాలయ ఉద్యోగులను ఇళ్లకు పంపించి చెప్పిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. అలా చెప్పే సమయంలో పెన్షన్ పంపిణీ పూర్తి చేసే అవకాశం ఉన్నా అలా చేయకుండా రాజకీయ కుట్రలకు ప్రాధాన్యమివ్వడం దుర్మార్గమన్నారు. రాజకీయంగా అధికార పార్టీ నాయకులు చేస్తున్న కుట్రలో అధికారులు భాగమవుతున్నారని చంద్రబాబు ఆరోపించారు. పెన్షన్ నగదును బ్యాంకుల్లో జమ చేయడం వల్ల పెన్షన్ సొమ్ము తీసుకోవడానికి వృద్ధులు ముప్పతిప్పలు పడుతున్నారన్నారు. చాలా కాలంగా బ్యాంకు ఖాతాల నిర్వహణ లేకపోవడంతో లక్షలాది ఖాతాలు ఫ్రీజ్ అయ్యాయన్నారు. మరోవైపు బ్యాంకులకు వెళ్లిన వారికి కేవైసీ పేరుతో బ్యాంకు సిబ్బంది ఆధార్ కార్డు, పాన్ కార్డు తీసుకురమ్మని చెబుతున్నారన్నారు. వాటి కోసం మండుటెండలో లబ్దిదారులు రోడ్లపై తిరగాల్సి వస్తోందని చంద్రబాబు లేఖలో చెప్పుకొచ్చారు. మరోవైపు జాయింట్ ఖాతాలు, వ్యక్తిగత ఖాతాలు రెండూ ఉన్నవారికి ఏ ఖాతాలో నగదు జమయ్యిందో తెలియక బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారన్నారు. గత నెల మండుటెండలో సచివాలయాల చుట్టూ తిప్పారని.. ఇప్పుడు భారీగా మండిపోతున్న ఎండల్లో బ్యాంకుల చుట్టూ తిప్పుతూ వేధిస్తున్నారని సీఎస్‌కు చంద్రబాబు లేఖ రాశారు.

# గాజాపై మారణకాండకు విద్యార్థుల నిరసన !




గాజాలో పాలస్తీనియన్లపై ఇజ్రాయిల్ జరుపుతున్న మారణకాండకు వ్యతిరేకంగా అనేక చోట్ల ముఖ్యంగా అమెరికా విశ్వవిద్యాలయాల్లో వెల్లడైన విద్యార్థుల నిరసన ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. దాని ప్రభావం ఇతర దేశాల మీద కూడా పడుతుండటంతో మొగ్గలోనే తుంచి వేయాలన్నట్లుగా అణచి వేసేందుకు దమనకాండ జరుపుతున్నారు. జనాన్ని తప్పుదారి పట్టించేందుకు వక్రీకరణలతో ప్రచారం చేస్తున్నారు. విద్యార్థులు, వారికి మద్దతు ఇస్తున్న అకడమీషియన్లు ముందుకు తెస్తున్న డిమాండ్లేమిటి? మొత్తంగా చూసినపుడు గాజా మీద ఇజ్రాయిల్ మారణకాండను తక్షణమే నిలిపివేయాలన్నది ప్రాథమిక అంశం. ఇజ్రాయిల్‌తో సంబంధం ఉన్న లేదా ప్రస్తుత దాడులతో లబ్ధి పొందుతున్న ఆయుధ సంస్థలలో వున్న వందల కోట్ల డాలర్ల పెట్టుబడులను విశ్వవిద్యాలయాలు ఉపసంహరించాలి. ఇజ్రాయిల్‌తో ఉన్న అకడమిక్ సంబంధాలను తెగతెంపులు చేసుకోవాలి. గాజాలో దాడుల నిలిపివేతతో సహా మానవ హక్కుల పరిరక్షణ ఉద్యమాలకు విశ్వవిద్యాలయాలు మద్దతు ఇవ్వాలి. పాలస్తీనాకు మద్దతు ఇస్తున్న విద్యార్థులపై దమనకాండ నిలిపివేయాలి. విద్యార్థుల ఆందోళన ఒక్క అమెరికాకే పరిమితం కాలేదు. ఐరోపాకూ విస్తరించాయి. లండన్ విశ్వవిద్యాలయ కాలేజీ విద్యార్థులు ప్రదర్శన చేశారు. గాజా మారణకాండ నిలిపివేయాలని, ఇజ్రాయిల్ నేరాలకు నిధులు ఇవ్వరాదంటూ బ్రిటన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫ్రెంచి రాజధాని పారిస్‌లోని ప్రఖ్యాత పో యూనివర్సిటీలో పాలస్తీనా అనుకూల విద్యార్థుల ప్రదర్శనకు పోటీగా ఇజ్రాయిల్ అనుకూలురు రావటంతో ఘర్షణ వాతావరణం తలెత్తింది. పాలస్తీనా అనుకూలురు క్యాంపస్‌లోని భవనాన్ని ఆక్రమించి జెండాలను ఎగురవేశారు. విశ్వవిద్యాలయ పాలకవర్గం ఇజ్రాయిల్ దుశ్చర్యలను ఖండించాలని డిమాండ్ చేశారు. అన్ని విశ్వవిద్యాలయాలకూ ఆందోళన విస్తరించనున్నదని చెప్పారు. టర్కీ, ఆస్ట్రేలియాలో కూడా నిరసన వెల్లడైంది. కెనడాలోని మాంట్రియల్, కాంకోర్డియా విశ్వవిద్యాలయాల విద్యార్థులు కూడా ఆందోళనకు దిగారు. పాలస్తీనాకు సంఘీభావం తెలుపుతూ మెక్‌గిల్ విశ్వవిద్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు 5,964 (మొత్తంలో 80 శాతం) మంది ఆమోదించిన విధానాన్ని




విశ్వవిద్యాలయం గౌరవించాలని డిమాండ్ చేస్తూ ధర్నా ప్రారంభించారు. ఇజ్రాయిల్ కంపెనీలలో ఉన్న పెట్టుబడులను వెనక్కు తీసుకోవాలని, సంబంధాలను తెంచుకోవాలనేది కూడా ఆమోదించిన విధానంలో ఉందని వారు గుర్తు చేశారు. విద్యార్థుల అభిప్రాయ సేకరణను వ్యతిరేకిస్తూ దాఖలైన పిటీషన్‌పై విచారణ ముగిసేవరకు పాలస్తీనాకు అనుకూలంగా ఎలాంటి వివాదాస్పద విధానాన్ని ఆమోదించకూడదని విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘాన్ని క్విబెక్ ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. దీన్ని అవకాశంగా తీసుకొని విశ్వవిద్యాలయం విద్యార్థులను బెదిరిస్తున్నది. ఇజ్రాయిల్‌కు యుద్ధ విమానాలను సరఫరా చేసిన లాక్‌హీడ్ మార్టిన్, సాఫ్రాన్ అనే ఒక ఫ్రెంచి కంపెనీలో రెండు కోట్ల డాలర్లకు పైగా ఉన్న మెక్ గిల్ విశ్వవిద్యాలయ పెట్టుబడులను వెనక్కు తీసుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు. ఓటింగ్‌ను గౌరవించేంత వరకు ధర్నా కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. లండన్‌లో వివిధ తరగతులకు చెందిన వారు రెండు లక్షల మంది ప్రదర్శన చేశారు. పాలస్తీనాకు సంఘీభావంగా జరుగుతున్నవాటిలో ఇది పన్నెండవది. అమెరికా విశ్వవిద్యాలయాల్లో యూదు వ్యతిరేక ప్రచారం జరుగుతున్నదని ఆరోపించిన అధికార యంత్రాంగం ఆ సాకుతో విద్యార్థులను అణచేందుకు పూనుకుంది. పలు చోట్ల వందలాది మందిని అరెస్టు చేసింది. అనుమతి లేకుండా ప్రాంగణాలలో ప్రవేశించారంటూ తప్పుడు కేసులు బనాయించారు. గుడారాలను తొలగించి ధ్వంసం చేశారు. ఈ చర్యలకు నిరసనగా బోస్టన్ తదితర చోట్ల అనేక మంది విద్యార్థులకు మద్దతుగా నినాదాలు చేశారు. తమ కాలేజీతో సంబంధం లేని వారు విద్యార్థుల్లో చొరబడి యూదు వ్యతిరేకతను రెచ్చగొట్టారని, యూదులను చంపాలని ప్రేరేపించారని దీన్ని సహించేది లేదంటూ కాలేజీ యాజమాన్యం ప్రకటన చేసింది. అలాంటిదేమీ లేదని విద్యార్థులు ఖండించారు. ఇజ్రాయిల్ అనుకూల ప్రదర్శకులే రెచ్చగొడుతూ మాట్లాడారని పేర్కొన్నారు. మసాచుసెట్స్ సాంకేతిక సంస్థ కూడా అలాంటి ఆరోపణలే చేసింది. తొలుత కొలంబియా విశ్వవిద్యాలయ విద్యార్థులు నిరసన ప్రారంభించారు. తరువాత దేశమంతటా వ్యాపించింది. దక్షిణ కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం పట్టాల ప్రదాన కార్యక్రమాన్ని అడ్డుకుంది. సినీదర్శకుడు జాన్ ఎం చు ప్రధాన వక్తగా చేయాల్సిన ప్రసంగాన్ని రద్దు చేశారు. పాలస్తీనియన్లకు బహిరంగంగా మద్దతు తెలపటమే అతను చేసిన తప్పిదం. ఇజ్రాయిల్ దురాగతాలకు వ్యతిరేకత వెల్లడిస్తున్న విద్యార్థుల నిరసనలను అణచివేస్తున్న తీరు అమెరికా చెప్పే మానవ హక్కులు, భావ ప్రకటనా స్వేచ్ఛ, ప్రజాస్వామ్య కబుర్ల వంచను వెల్లడిస్తున్నది. విద్యార్థుల మీదనే కాదు. కొన్ని చోట్ల రోడ్ల మీద ఉన్న ఇతర పౌరులను కూడా అమెరికా పోలీసులు వదల్లేదు. అట్లాంటా ఎమోరీ విశ్వవిద్యాలయంలో టాసర్ (విద్యుత్) తుపాకులు, భాష్ప వాయు ప్రయోగం కూడా చేశారు. కొన్ని చోట్ల రబ్బరు బుల్లెట్లను కాల్చారు, అశ్విక దళాన్ని మోహరించారు. మరికొన్ని చోట్ల విద్యా సంస్థల పరిసర భవనాలపై తుపాకులతో కాపాలా ఉన్న భద్రతా సిబ్బందిని ఏర్పాటు చేశారు. పలు చోట్ల మిలిటరీ దుస్తులతో ఉన్న దళాల కవాతు జరిపి భయపెట్టాలని చూశారు. టెక్సాస్ విశ్వవిద్యాలయాన్ని పోలీసులు అదుపులోకి తీసుకోవటంతో తాము తరగతులను నిర్వహించేది లేదని, ఇతర విద్యా సంబంధ పని కూడా చేసేది లేదని అక్కడి సిబ్బంది ఒక ప్రకటనలో తెలిపారు. ఒకవైపు ఎన్నికలు, మరోవైపు ఇజ్రాయిల్‌కు మద్దతుగా మరింతగా ముందుకెళితే నిరసనలు హింసాత్మకంగా మారితే తన పరిస్థితి ఏమిటన్న ఆందోళనలో జో బైడెన్ ఉన్నట్లుగా చెబుతున్నారు. న్యూయార్క్ విశ్వవిద్యాలయ గౌల్డ్ ప్లాజా భవనాన్ని ఆక్రమించి ధర్నాకు దిగిన వారు ఖాళీ చేయకపోతే శిక్షలను ఎదుర్కోవాల్సి ఉంటుందని అధికారులు చేసిన బెదిరింపులను ఖాతరు చేయలేదు. ఇలా అనేక చోట్ల జరిగింది. గాజా పౌరులు ఎదుర్కొంటున్న ముప్పు కంటే తామెదుర్కొంటున్నది చాలా స్వల్పమని విద్యార్థులు బదులు చెబుతున్నారు. కొలంబియా విశ్వవిద్యాలయంలో నిరసన తెలుపుతున్న విద్యార్థులకు మద్దతుగా వెయ్యి మంది బోధనా సిబ్బంది విశ్వవిద్యాలయ అధ్యక్షుడికి ఒక లేఖ రాశారు. సమాజంలో ఆర్థిక పరమైన అంశాలతో జరిగే ఆందోళనలకు విద్యార్థులు మినహాయింపు కాదు. గత కొద్ది రోజులుగా అమెరికా, ఐరోపాల్లో జరుగుతున్న ఆందోళనల వెనుక ఆర్థిక డిమాండ్లు లేవు. గాజాలో మారణకాండ సాగిస్తున్న యూదు దురహంకార ఇజ్రాయిల్, దానికి సంపూర్ణ వత్తాసు పలుకుతున్న తమ పాలక వర్గాలకు వ్యతిరేకంగా చైతన్యయుతంగా సాగిస్తున్న ఉద్యమం ఇది. గతంలో వియత్నాంలో అమెరికా సాగించిన దురాక్రమణ మీద పెద్ద ఎత్తున విద్యార్థులు వెల్లడించిన తరువాత ఒక అంతర్జాతీయ సమస్య మీద మరోసారి ఈ పరిణామం సంభవించింది. ఇది కేవలం ఇజ్రాయిల్ తీరునే కాదు దానికి మద్దతుగా ఉన్న అమెరికా మధ్యప్రాచ్య వైఖరిని కూడా వ్యతిరేకించటమే.

## పట్టభద్రుల ఎంఎల్‌సికి నామినేషన్లు

హైదరాబాద్ : నల్గొండ - ఖమ్మం -వరంగల్ పట్టభద్రుల ఎంఎల్‌సి ఉప ఎన్నికకు నో టిఫికేషన్ విడుదలైంది. గురువారం నుంచే నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. మొత్తం 12 జి ల్లాలతో కూడిన ఈ నియోజకవర్గంలో పోటీ చే యాలనుకునే అభ్యర్థులంతా నల్గొండ కలెక్టరేట్‌లోనే తమ నామినేషన్లను సమర్పించాల్సి ఉంది. నల్గొండ కలెక్టర్ హరిచందన ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తున్నారు. నామినేషన్‌ను దా ఖలు చేసే అభ్యర్థులు సెలవు దినాలు మినహా, మి గతా అన్ని ప్రభుత్వ పని దినాల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నా మినేషన్లు దాఖలు చేయవచ్చు. ఈ నెల 9 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. ఈ నెల 10న నామినేషన్ల పరిశీలన, 13న నామినేషన్ల ఉప సంహరణకు అవకాశం ఉంది. ఈ నెల 27న పోలింగ్, జూన్ 5న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ నియోజకవర్గం పరిధిలో 4,61,806 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదయ్యారు. 2027 వరకు పదవీ కాలం : 2021 మార్చిలో పల్లా రాజేశ్వర్ రెడ్డి ఈ స్థానానికి ఎంఎల్‌సిగా ఎన్నికయ్యారు. 2027 మార్చి వరకు ఆయన పదవీ కాలం ఉండగా, ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన జనగామ శాసనసభ్యుడిగా ఎన్నికయ్యారు. దాంతో డిసెంబర్ 9న తన ఎంఎల్‌సి పదవికి రాజీనామా చేశారు. పల్లా రాజీనామా చేయడంతో ఈ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యం కాగా, మే 27న పోలింగ్ నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుండగా, జూన్ 5న ఓట్లు లెక్కించి, అదే రోజు ఫలితాలు ప్రకటించనున్నారు.

## కవితకు మళ్లీ నిరాశే...



హైదరాబాద్ : ఢిల్లీ లిక్కర్ స్కాంకు సంబంధించి మనీ లాండరింగ్ కేసులో బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కవితకు మరోసారి నిరాశే ఎదురైంది. ఇడి, సిబిఐ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని ఆమె దాఖలు చేసిన పిటిషన్లపై గురువారం రౌస్ అవెన్యూ కోర్టు విచారణ చేపట్టింది. ఈ బెయిల్ పిటిషన్లపై ఈ నెల 6న తీర్పు వెలువరిస్తామని న్యాయమూర్తి జస్టిస్ కావేరి బవేజా తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. కాగా, కవిత బెయిల్ పిటిషన్లపై ఏప్రిల్ 22న కోర్టులో వాదనలు జరగ్గా, తీర్పును మే 2 గురువారంకు రిజర్వ్ చేసింది. గురువారం విచారణ సంద ర్భంగా మే 6వ తేదీకి తీర్పు రిజర్వ్ చేసింది. ఈ కేసులో కవితను మార్చి 15న ఇడి అరెస్ట్ చేయగా ఏప్రిల్ 11న సిబిఐ అరెస్ట్ చేసింది. ఈ క్రమంలో ఆమె 2 బెయిల్ పిటిషన్లు వేశారు. ప్రస్తుతం ఆమె 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా తీహార్ జైలులో ఉన్నారు. ఏప్రిల్ 22న విచారణ సందర్భంగా ఇరువర్గాలు తమ వాదనలు వినిపించాయి. 'మహిళగా కల్వకుంట్ల కవిత బెయిల్‌కు అర్హురాలు. ఆమె అరెస్ట్ నుంచి విచారణ వరకు ఎటువంటి సాక్ష్యం లేదు. కవిత అరెస్ట్‌కు సరైన ఆధారాలు లేవు. ఆధారాలు లేకుండానే కవితను అరెస్ట్ చేశారు' అంటూ కవిత తరపు న్యాయ వాది సింఘ్వి వాదించారు. ఇడి కస్టడీలో ఉండగానే ఎందుకు సిబిఐ అధికారులు ఆమెను అరెస్ట్ చేశారని, అరెస్ట్ చేయాల్సిన అవసరం లేదన్నారు. తమ రాజకీయ పార్టీకి కవిత స్టార్ క్యాంపెయినర్ అని, ఇప్పుడు ఆమె ప్రతిపక్షంలో ఉన్నారని వాదించారు. ఆమె పార్టీ రూలింగ్‌లో ఉన్నప్పుడే కేసును ప్రభావితం చేయలేదని గుర్తు చేశారు. ఏడేళ్ల లోపల పడే శిక్ష ఉన్న కేసులో అరెస్ట్ అవసరం లేదని కోర్టు దృష్టికి తెచ్చారు. ఈ క్రమంలో సిబిఐ తన వాదనలు వినిపించింది. లిక్కర్ కేసును కవిత ప్రభావితం చేయగలరని వాదించారు. ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత కీలకంగా ఉన్నారని బెయిల్ ఇస్తే సాక్ష్యులను ప్రభావితం చేస్తారని, సాక్ష్యాలను ధ్వంసం చేసే అవకాశం కూడా ఉందని కోర్టుకు వెల్లడించారు. ఈ కేసులో కవిత కింగ్ పిన్ అని, కవితకు బెయిల్ ఇవ్వొద్దన్నారు. ఈ వాదనలు విన్న ధర్మాసనం తీర్పు రిజర్వ్ చేసింది. తాజాగా, మే 6కు వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకుంది.

## రేపిస్టు ప్రజ్వల్‌కు ప్రధాని మద్దతు



శివమొగ్గ : మాజీ ప్రధాని దేవెగౌడ మనవ డు, హసన ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ పై రా హుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశా రు.దాదాపు 400 మంది మహిళలపై ప్ర జ్వల్ అఘాయిత్యానికి పాల్పడ్డాడని , వారి వీడియోలు చిత్రీకరించాడని అన్నారు . అ టువంటి వ్యక్తికి ఓట్లు వేయాలని కోరిన ప్రధాన మంత్రి నరేంద్రమోడీ దేశ మహిళలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చే శారు. శివమొగ్గలో జరిగిన ఎన్నికల ప్రచారసభలో పాల్గొన్న ఆయన ప్రజ్వల్‌ను మో స్ట్ రేపిస్ట్‌గా పేర్కొన్నారు. "ప్రజ్వల్ రేవణ్ణ 400 మంది మహిళలపై అఘాయిత్యానికి పాల్పడి , వారి వీడియోలు చిత్రీకరించాడు. ఇది సెక్స్ కుంభకోణం కాదు. ఇది అతిపెద్ద అత్యాచార సంఘటన. ఓట్ల గురించి వాళ్లు (బీజేపీ కూటమి) అడుగుతున్నప్పుడు ప్రజ్వల్ ఏం చేశాడో ప్రతీ మహిళ తెలుసుకోవాలి. అతడి గురించి ప్రధానికి ముందే తెలుసు. అటువంటి వ్యక్తికి కర్ణాటక వేదికగా మోడీ మద్దతు పలికారు" అని రాహుల్ గాంధీ ఆరోపించారు. ప్రజ్వల్ ఒక మాస్ రేపిస్ట్ అని బీజేపీకి చెందిన ప్రతీఒక్క నేతకు తెలుసునని రాహుల్ ఆరోపించారు. అయినప్పటికీ అతడికి మద్దతు పలకడమే కాకుండా అతడి పార్టీతో పొత్తు పెట్టుకున్నారని విమర్శించారు. అటువంటి వ్యక్తికి ప్రచారం చేసినందుకు గాను దేశంలో ప్రతీ మహిళకు ప్రధాని మోడీ , అమిత్‌షా సహా బీజేపీ నేతలు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మరోవైపు ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ, ఎమ్ఎల్ఏ రేవణ్ణపై లైంగిక దౌర్జన్యం అభియోగాలపై కేసు నమోదైంది. దీనిపై పూర్తిస్థాయి విచారణ చేపట్టేందుకు కర్ణాటక ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్ ) ఏర్పాటు చేసింది. కేసు విచారణకు హాజరు కావాలని వీరిద్దరికీ సిట్ ఇప్పటికే నోటీసులు జారీ చేసింది. వారం రోజుల సమయం కావాలని ప్రజ్వల్ చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చిన దర్యాప్తు బృందం , ఆయనపై తాజాగా లుక్‌అవుట్ నోటీస్ జారీ చేసింది.

## బంగ్లాదేశ్ అధికారులకు భారత్ శిక్షణ

ఢిల్లీ : బంగ్లాదేశ్‌కు చెందిన 1,500 మంది అధికారులకు భారతదేశం వచ్చే ఐదేళ్లలో శిక్షణ ఇస్తుంది. ఈ విషయాన్ని ప్రభుత్వ ఉన్నతాధికారి ఒక్కరు గురువారం వెల్లడించారు. అక్కడి బ్యూరోక్రాట్ల పనితీరు సమీక్ష, తగు మెళకువలు. సుపరిపాలన దిశలో వారికి తర్ఫీదువంటివి ఈ ఐదేండ్ల కార్యక్రమంలో భాగంగా ఉంటాయని వివరించారు. ఇప్పటికే ఈ విషయంలో ఉన్న పరస్పర ఒప్పందం మరో ఐదేండ్లు పొడిగించే దిశలో ఇరుపక్షాల నడుమ త్వరలోనే ఎంఒయులపై సంతకాలు జరుగుతాయి. గడిచిన నెలలో భారతదేశానికి చెందిన పరిపాలనా సంస్కరణలు , ప్రజా సమస్యల విభాగం సెక్రెటరీ వి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఓ ఉన్నత స్థాయి బృందం బంగ్లాదేశ్‌లో పర్యటించింది. అప్పుడు బ్యూరోక్రట్లకు మరో ఐదేండ్ల శిక్షణ విషయం చర్చకు వచ్చింది. ఇంతకు ముందటి ఒప్పందం పునరుద్ధరణ దిశలో అడుగు వేశారని అధికారులు తెలిపారు.

# సుర్రుమంటున్న సూరీడు నిప్పులు




హైదరాబాద్:తెలంగాణ సెగ లు చిమ్ముతోంది. వడగాల్పుల ధాటికి జనం విల విల్లాడిపోతున్నారు. గత వారం రోజులుగా అసాధారణ రీతిలో పెరిగిపోతున్న ఉష్ణోగ్రతలు జనజీవనంపై పెను ప్రభావాన్ని చూపుతున్నాయి. రబిసీజన్‌లో సాగు చేసిన పంటకోతలు జోరుగా సా గుతున్నాయి. పొలాల్లో రైతులు వ్యవసాయ కూ లీలు ఎండల ధాటికి బెంబేలెత్తిపోతున్నారు. ఉత్త ర తెలంగాణ జిల్లాల్లోని ఉపరితల బొగ్గు గనుల్లో పని చేసే కార్మికలపై కూడా ఎండల తీవ్రత పెను ప్రభావం చూపుతోంది. అసలే కుతకుతలాడే బొ గ్గు నుంచి వస్తున్న వేడిగాలులకు తోడు సుర్రుమంటున్న సూరీడు నిప్పులు కక్కుతుండటంతో ఎండ వేడిని తట్టుకోలేక కార్మికులు పనులు మా నుకుంటున్నారు. దీంతో గత వారం రోజులుగా ఓపెన్‌కాస్ట్ గనుల్లో పనిచేసే కార్మికుల హాజరు ప ది నుంచి 20శాతం తగ్గిపోయింది.ఈ ప్రభావం బొగ్గు ఉత్పత్తిపై కూడా పడింది. రాష్ట్రంమంతటా ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. గత రెండు రో జులుగా ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎండల తీవ్రత తో ఉడుకెత్తిస్తోంది. గురువారం రాష్ట్రంలోనే అత్యధికంగా నల్లగొండ జిల్లాలో 46.6డిగ్రీలు నమోదయ్యాయి.ఇబ్రహీంపట్నంలో46.6 వల్గటూరు లో 46.4 నేరెళ్ల , నాపంల్లి, మునగాల కేంద్రల్లో 46. 4డిగ్రీలు నమోదయ్యాయి. జన్నారంలో 46. 3, కేతపల్లి, మాడుగుల పల్లి, సుగ్లంపల్లి ,తెల్దేవరపల్లి కేంద్రాల్లో 46.2డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యా యి.గ్రేటర్ హైదరాబాద్‌లో 42.8డిగ్రీలు నమోదయ్యాయి. ద్రోణి దక్షిణ చత్తిస్‌గఢ్ నుంచి తెలంగా ణ ,రాయలసీమ మీదుగా దక్షిణ తమిళనాడు వర కు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మి.ఎత్తులో ఏర్పడింది దీని ప్రభావంతో కిందిస్థాయిలో గాలు లు రాష్ట్రంలో పశ్చిమ దిశ,వాయువ్య దిశలనుండి వీస్తున్నట్టు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. నల్లగొండ, సిద్దిపేట, మంచిర్యాల , కొమరంభీమ్ ఆసిఫాబాద్, కరీంనగర్ , జోగులాంబ గద్వాల , జగిత్యాలతోపాటు మరి కొన్ని జిల్లాల్లో వేడిగాలులు వీస్తున్నట్టు తెలిపింది.రాగల 24గంటల్లో కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం,

నల్లగొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు,

వనపర్తి, నారాయణపేట్, జోగులాంబ గద్వాల జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. ఈ జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది. గ్రేటర్ హైదరాబాద్‌లో గరిష్ట ఉష్ణోగ్రతలు 42డిగ్రీలు నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. వివిధ పనుల నిమిత్తం గడప దాటి బయటకు వస్తున్న వారు సైతం ఎండల ధాటికి జడుసు కుంటున్నారు. వాతావరణ కేంద్రం ఎప్పటికప్పుడు ఉపగ్రహాలు వాతవరణంలో మార్పులు , ఎండల తీవ్రతపై అదించే సమాచారాన్ని విశ్లేసించుకుంటూ ముందస్తు హెచ్చరికలు జారీ చేస్తోంది. గత రెండు రోజులుగా రాష్ట్రంలోని పలు జిల్లాల్లో రెడ్‌అలర్ట్ జారీ చేసినప్పటికీ ప్రభుత్వ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవటం లేదు. రెడ్ జోన్ ,ఆరెంజ్ జోన్ పరిధిలోకి వస్తున్న ప్రాంతాల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోకపోగా, విస్తృతమైన ప్రచారాలతో ప్రజలను సైతం అప్రమత్తం చేయటం లేదు. రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నందున ఎన్నికల సంఘం నుంచి ఆదేశాలు వస్తే తప్ప తాము ఎటు వంటి చర్యలు తీసుకోలేమని వివిధ జిల్లాలకు చెందిన అధికారులు ఈసి నిబంధనల సాకుతో తప్పించుకుంటున్నారు. రాష్ట్ర స్థాయిలో కూడా మొక్కుబడిగా ఉన్నతాధికారులు అడపా దడపా చేస్తున్న సమీక్షలు సమావేశాలు తప్ప వాతావరణంలో చోటు చేసుకుంటూ వస్తున్న అసాధారణ మార్పులకు తగ్గట్టుగా ప్రణాళికలు , వాటి అమలును ఆచరణలో చూపటం లేదన్న విమర్శలు వస్తున్నాయి.పైగా ప్రకృతి వైపరిత్యాలకు సంబంధించిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే అని సాకులు చెబుతున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. వేసవి ప్రారంభం కాగానే రాష్ట్ర స్థాయిలో మానటిరింగ్ సెల్ ను ఏర్పాటు చేసి, వాతావరణ కేంద్రం నుంచి వచ్చే సూచనలకు తగ్గట్టుగా మీడియా ద్వారా ప్రజలను అప్రమత్తం చేయటంతోపాటు ప్రభుత్వ పరంగా కూడా ప్రజలను వడగాల్పుల నుంచి కాపాడుకునేందుకు తీసుకోవాల్సిన కనీస చర్యలు కూడా కరువయ్యాయి. వడగాల్పులతో ప్రాణాలు విడిచిన వారి వివరాలు కూడా ప్రభుత్వం వద్ద లేవుంటున్నారు. మండలాలు , డివిజన్లు , జిల్లాలనుంచి కూడా తగిన రీతిలో ఎప్పటికప్పుడు సమాచారం రావటం లేదంటున్నారు.

మేల్కోకపోతే మరింత ప్రమాదం :

ప్రభుత్వ యంత్రాగం ఇప్పటికైనా మేల్కోకపోతే తెలంగాణ రాష్ట్రం ఎండల తీవ్రతతో మలమలమాడే ప్రమాదం ఉందన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. వడ దెబ్బ మృతుల సంఖ్యను తగ్గించేందుకు జన సమూహాలు ఉండే ప్రాంతాల్లో చలువ పందిళ్లు ఏర్పాటు చేయటం. చల్లటి నీరు అందుబాటులో ఉంచటం, వ్యవసాయ పనులు జరిగే ప్రాంతాల్లో అక్కడక్కడా షామియానాలు ఏర్పాటు చేయటం. ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు తగినన్ని అందుబాటులో ఉంచటం , వడదెబ్బకు గురైన వారిని కాపాడుకునేందుకు తగిన వైద్య సహాయం అందుబాటులో ఉంచటం వంటి పనుల్లో అధికార యంత్రాంగం అపసోపాలు పడుతోందన్న ఆరోపణలు వస్తున్నాయి.ం

# 400 సీట్ల రేసులో ముందంజలో మోడీ



డిల్లీ : లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం చెందుతుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా జోస్యం చెప్పారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన అమిత్ షా భారత్ జోడో యాత్రతో తన పార్టీ ప్రచారాన్ని ప్రారంభించిన రాహుల్ గాంధీ కాంగ్రెస్ డూండో(వెదుకులాట) యాత్రతో దాన్ని ముగిస్తారంటూ ఎద్దేవా చేశారు. గురువారం నాడిక్కడ ఆయన ఎన్నికల ప్రచార సభలో ప్రసంగిస్తూ తమ ఓటు బ్యాంకు పోతుందన్న భయంతోనే రాహుల్ గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా, సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ అయోధ్యలో జరిగిన రామాలయ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరుకాలేదని ఆరోపించారు. అహంకారపూరిత కూటమికి చెందిన యువరాజు(రాహుల్) తన ఎన్నికల ప్రచారాన్ని భారత్ జోడో యాత్రతో మొదలు పెట్టారని, జూన్ 4న(ఓట్ల లెక్కింపు రోజు) అది కాంగ్రెస్ వెదుకులాట యాత్రతో ముగుస్తుందని అమిత్ షా వ్యాఖ్యానించారు. లోక్‌సభ ఎన్నికల మొదటి రెండు దశలలో కాంగ్రెస్ ఆచూకీ లేదని, సెంచరీని(100) సాధించిన ప్రధాని నరేంద్ర మోడీ 400 రేసులో(సీట్లు) ఆధిక్యంలో ఉన్నారని ఆయన జోస్యం చెప్పారు. ఇది ఉగ్రవాదం, నక్సలిజం అంతానికి, భారత్‌ను తృతీయ ఆర్థిక శక్తిగా మార్చేందుకు జరుగుతున్న ఎన్నికలని ఆయన తెలిపారు. ఇండియా కూటమిలో భాగస్వామ్య పక్షమైన సమాజ్‌వాది పార్టీపై ఆయన విమర్శలు గుప్పించారు. వారసత్వ రాజకీయాలను ఆ పార్టీ పెంచిపోషిస్తున్నదంటూ ఆయన ఆరోపించారు. ఆ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ తన కుటుంబ సభ్యులు నలుగురికి ఈ ఎన్నికల్లో టికెట్లు ఇచ్చారని ఆయన తెలిపారు. కన్నౌజ్ నుంచి అఖిలేష్ పోటీ చేస్తుండగా ఆయన భార్య డింపుల్ యాదవ్ మెయిన్‌పురి నుంచి పోటీ చేస్తున్నారని, ఆయన కుటుంబ సభ్యులు అక్షయ్ యాదవ్, ఆదిత్య యాదవ్, ధర్మేంద్ర యాదవ్ ఫిరోజాబాద్, బుదౌన్, ఆజంగఢ్ నుంచి పోటీ చేస్తున్నారని అమిత్ షా తెలిపారు. యాదవ సామాజిక వర్గానికి చెందిన వేరే యువకులకు టికెట్లు ఇచ్చి బాగుండేదని ఆయన అభిప్రాయపడ్డారు. గత 70 ఏళ్లు రామాలయ నిర్మాణాన్ని కాంగ్రెస్ అడ్డుకుంటుండగా బిజెపి ఆ లక్ష్యాన్ని సాధించిందని ఆయన చెప్పారు. ప్రధాని మోడీని రెండవసారి ఎన్నుకున్న తర్వాత ఐదేళ్లలోనే అయోధ్య కేసు గెలవడం, ఆలయానికి భూమి పూజ, ఆలయ ప్రాణ ప్రతిష్ట పూర్తయిపోయాయని అమిత్ షా వివరించారు. ఆలయ ప్రాణప్రతిష్ట మహోత్సవానికి రావలసిందిగా ఆలయ ట్రస్టు అకిలేష్ యాదవ్, డింపుల్, రాహుల్, ప్రియాంకలను ఆహ్వానించినప్పటికీ ఓట్లు బ్యాంకు భయంతో వారు రాలేదని ఆయన ఆరోపించారు. వారి ఓటు బ్యాంకు ఎవరో మీ అందరికీ తెలుసని ఆయన చెప్పారు. జమ్మూ కశ్మీరులో 370వ అధికరణను రద్దు చేయడాన్ని ప్రస్తావిస్తూ ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్ ప్రజలకు కశ్మీరుతో పనేమిటని కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రశ్నిస్తున్నారని, బరేలికి చెందిన చిన్న పిల్లవాడు సైతం దేశం కోసం ప్రాణత్యాగం చేయడానికి సిద్ధపడతాడని ఆయన అన్నారు. కశ్మీరులో మన త్రివర్ణపతాకం ఎగురుతోందని ఆయన తెలిపారు. పుల్వామా దాడి అనంతరం జరిగిన సర్జికల్ స్ట్రైక్‌ను ప్రస్తావిస్తూ గత కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనలో అటువంటి చర్యలకు ప్రతీకార చర్యలు ఉండేవి కావని, ఎవరైనా దేశంలోకి చొరబడి బంబు పేలుళ్లు సృష్టించవచ్చని అమిత్ షా ఆరోపించారు. ఉగ్రవాదులను ఏరివేయడానికి పాకిస్తాన్ లోపలే సర్జికల్ స్ట్రైక్ చేశామని ఆయన అన్నారు. 130 కోట్ల మంది ప్రజలకు కొవిడ్ వ్యాక్సినేషన్ నిర్వహించిన ఘనత నరేంద్ర మోడీ ప్రభుత్వానికి దక్కుతుందని ఆయన చెప్పారు. 2017 వరకు ఉత్తర్ ప్రదేశ్ మత ఘర్షణలతో అట్టుడికిపోయేదని, యోగి ఆదిత్యనాథ్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రాన్ని ఘర్షణల రహితంగా మార్చి పశ్చిమ యుపి నుంచి ప్రజల వలసలను ఆపారని ఆయన చెప్పారు. యోగి పాలనలో గూండాలు, రౌడీ మూకల వలసలు జరుగుతున్నాయని ఆయన చెప్పారు. సమాజ్‌వాది పార్టీ పాలనలో ఉత్తర్ ప్రదేశ్‌లోని ఫ్యాక్టరీలు నాటు తుపాకులు తయారు చేసేవని, కాని ఇప్పుడు పాకిస్తాన్‌పై ప్రయోగించడానికి యుద్ధ ట్యాంకులు, క్షిపణులు తయారు చేస్తున్నాయని అమిత్ షా తెలిపారు. ప్రతిపక్ష ఇండియా కూటమి అంతర్గత కుమ్ములాటలతో సతమతమవుతోందని, ముఖ్యమంత్రి పదవిని అఖిలేష్ యాదవ్ ఆశిస్తుంటే ప్రధానిగా రాహుల్‌ను చూడాలని సోనియా కోరుకుంటున్నారని, తమ కుటుంబ సభ్యులను ప్రధానిగా, ముఖ్యమంత్రిగా చేయడం కోసం వారంతా బిజీగా ఉంటే పేద ప్రజల సంక్షేమాన్ని పట్టించుకునే తీరిక వారికి ఉంటుందా అని ఆయన ప్రశ్నించారు. మే 7న బరేలిలో లోక్‌సభ ఎన్నికలు జరగనున్నాయి.

# దొరల గడీలను బద్దలుకొట్టి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ను గె లిపించారు



సిద్దిపేట ప్రతినిధి: 'కొమురవెల్లి మల్లన్న సాక్షిగా చె బుతున్నా,. ఆగస్టు 15లోగా రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసి సిద్దిపేట పాత బస్టాండ్ వద్దనే లక్ష మంది రైతులతో సభ నిర్వహిస్తా' అని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం సిద్దిపేట పట్టణంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్ షోలో పాల్గొన్న అనంతరం పాత బ స్టాండ్ అంబేద్కర్ సర్కిల్ వద్ద కార్నర్ మీటింగ్‌లో ఆయన ప్రసంగించారు. ఎంఎల్‌ఎల హరీశ్‌రావు రాజీనామా లేఖతో సిద్ధంగా ఉండాల ని సవాల్ విసిరారు. హరీశ్‌రావు రాజీనామాతో సిద్దిపేటలో జరిగే ఉ ప ఎన్నికలో కొత్త ఎంఎల్‌ఎను గెలిపించుకునే బాధ్యత తనదేనని అ న్నారు. దొరల గడీలను బద్దలుకొట్టి తెలంగాణ ప్రజలు కాంగ్రెస్‌ను గె లిపించారన్నారు. ఇందిరా గాంధీని ఎంపిగా గెలిపించింది మెదక్ ప్రజలైతే.. 41 ఎంపి సీట్లు ఇచ్చి దేశానికి ) ప్రధానిని చేసింది తెలంగాణనే అని గుర్తు చేశారు. మెదక్ ఎంపిగా ఇందిరాగాంధీ ఉన్నప్పుడు ఈ ప్రాంతానికి వందలాది పరిశ్రమలు తీసుకువచ్చారన్నారు. సోనియా గాంధీ తెలంగాణకు బయ్యారం ఉక్కు కర్మాగారంతో పాటు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఐటిఐఆర్ కారిడార్, పాలమూర్ రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, ఆదిలాబాద్‌లో గిరిజన యూనివర్సిటీ , నల్గొండలో ఐఐటి, మెదక్‌లో ఐఐఎంలను మంజూరు చేస్తే నరేంద్ర మోడీ వీటన్నింటిని కాలగర్భంలో కలిపి గాడిద గుడ్డును ఇచ్చారని ఎద్దేవా చేశారు. బిజెపి తెలంగాణ అభివృద్ధి కోసం చేసిందేమీ లేదని దుయ్యబట్టారు. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, హరీశ్‌రావు, కెటి రామారావు, రఘునందన్‌రావు ఒక్కటేనని, వీరి పేర్లు మారినా రంగు, రుచి ఒక్కటేనని వ్యాఖ్యానించారు. బిజెపి, బిఆర్‌ఎస్ పొద్దటి పూట రెండు పార్టీలైతే.. రాత్రి పూట ఒక్కటే పార్టీ అని అన్నారు. తెలంగాణను దోచుకున్న ఈ 'రావు'లు మనకు అవసరమా? అని అన్నారు. గత 45 సంవత్సరాల నుండి సిద్దిపేట నియోజకవర్గానికి మామా అల్లుడు శనిలా దాపురించారని ధ్వజమెత్తారు. ఈ శనీశ్వరుల నుంచి సిద్దిపేటకు విముక్తి కల్పిస్తానన్నారు. రఘునందన్‌రావును దుబ్బాక ప్రజలు గెలిపిస్తే ఏంచేశాడని ప్రశ్నించారు. దుబ్బాక దొర రఘునందన్‌రావు అయితే, ఢిల్లీ దొర నరేంద్ర మోడీ అని, వీరిద్దరూ దుబ్బాక నియోజక వర్గానికి చేసింది శూన్యమేనన్నారు. బలహీన వర్గాల వారికి రాజకీయంగా ఉన్నత స్థాయి పదవులు ఇచ్చింది ఒక్క కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు. ముదిరాజ్ బిడ్డ నీలం మధును ఎంపిగా గెలిపిస్తే ముదిరాజ్‌లను బిసి డి నుంచి బిసి ఏలో కలిపేందుకు పార్లమెంట్‌లో గళమెత్తుతారని అన్నారు. త్వరలోనే రాష్ట్రంలో ముదిరాజ్‌లకు మంత్రి పదవి ఇస్తానన్నారు. నిజాం రాజుకు కాసీం రజ్వీ ఎలా ఉండెనో.. కెసిఆర్, హరీశ్‌రావులకు ఆ పార్టీ ఎంపి అభ్యర్థి వెంకట్రామిరెడ్డి అలాగే ఉన్నాడన్నారు. మల్లన్నసాగర్, రంగనాయక సాగర్ భూనిర్వాసితులకు అన్యాయం చేసి ఇబ్బందులకు గురిచేసిన వెంకట్రామిరెడ్డికి ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు . ప్రాజెక్టుల పేరుతో పోలీసులతో బెదిరించి రైతుల భూములను లాక్కొని వందలాది ఎకరాలు సంపాదించింది వెంకట్రామిరెడ్డి కాదా? అని ప్రశ్నించారు. సిద్దిపేటలో సభ నిర్వహిస్తే ప్రజలు వస్తారో.. రారో అని తమ పార్టీ నాయకులు అన్నారని.. ప్రజలు గడీల సంకెళ్లను తెంచుకుని వేలాది సంఖ్యలో సభకు తరలిరావడం ఎంతో సంతోషాన్నిచ్చిందని అన్నారు. ఇక నుంచి సిద్దిపేటకు పట్టిన శనిని వదిలించే బాధ్యత తనదేనని అన్నారు. అంతకుముందు మంత్రి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, టిజెఎసి చైర్మన్ కోదండరాం, మెదక్ ఎంపి అభ్యర్థి నీలం మధు, పార్టీ సిద్దిపేట నియోజక వర్గ ఇన్‌ఛార్జి పూజల హరికృష్ణ మాట్లాడారు. ఈ సభలో మెదక్ ఎంఎల్‌ఎ మైనంపల్లి రోహిత్ రావు, నాయకులు నిర్మల జగ్గారెడ్డి, అద్దంకి దయాకర్, తూంకుంట నర్సారెడ్డి, చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, ఎలక్షన్ రెడ్డి, మధన్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నా బస్సు యాత్రతో కాంగ్రెస్, బీజేపీ నేతల గుండెలు వణుకుతున్నాయి



రామగుండం : నా బస్సు యాత్రతో కాంగ్రెస్, బీజేపీ నేతల గుండెలు వణుకుతున్నాయని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. ఇద్దరు కుమ్మక్కై నన్ను నిలువరించాలని నా ప్రచారంపై నిషేధం విధించారు అని కేసీఆర్ తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని రామగుండంలో నిర్వహించిన రోడ్ షోలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. 48 గంటల తర్వాత నిషేధించబడిన నా గొంతు మళ్లీ మాట్లాడుతుంది. నేను ఏం చేశానని నా గొంతును ఆపారు. ఎందుకు కోసం నా గొంతను నొక్కేశారు. ఈ రాష్ట్రంలో చేనేత కార్మికులకు ఆర్డర్లు ఇవ్వడం లేదని, గత ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ల బిల్లులు చెల్లించడం లేదని, నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తే.. మీరు మొన్నటిదాకా దొబ్బితన్నది చాలాదా..? అని కాంగ్రెస్ నాయకుడు మాట్లాడిండు. నిరోధ్‌లు, పాపడాలు అమ్ముకోండి అని ఆ కాంగ్రెస్ నేత మాట్లాడారు. చేనేత కార్మికులంటే అలకగా కనబడుతున్నారా..? అని కోపంలో ఒక మాట మాట్లాడాను. రూ. 370 కోట్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని విడుదల చేయాలని అడిగితే నిరోధ్‌లు అమ్ముకోండి అంటే కోపంతో ఒక మాట అన్నాను అని కేసీఆర్ తెలిపారు. నేను బస్సు యాత్ర చేపట్టిన తర్వాత కాంగ్రెస్, బీజేపీకి గుండెలు వణుకుతున్నాయి. ఇద్దరు కుమ్మక్కై నిలువరించాలని కుట్ర చేశారు.. ప్రచారంపై బ్యాన్ పెట్టారు. నేను ఇక్కడికి 2 గంటల ముందే ఉంచాను. బ్యాన్ ఉన్నందుకు 8.15 తర్వాత బయటకు వచ్చాను. రాజకీయాల్లో మతం గురించి మాట్లాడటం ఎన్నికల నిబంధనలకు విరుద్ధం. కానీ అమిత్ షా తన చేతిలో దేవుడి బొమ్మ పెట్టుకుని మాట్లాడుతుంటే ఈసీకి కనిపించదు. ప్రధాని మోదీ హిందూవులు ముస్లింలు అని మాట్లాడితే ఈసీకి కనిపించదు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు ఏం చేశావని అడిగితే గుడ్లు పీకి గోలీలు ఆడుతాం, పండవెట్టి తొక్కుతాం అని మాట్లాడితే ఈసీకి కనబడదు. చేనేత కార్మికుల పక్షాన మాట్లాడితే ఈ రకంగా బ్యాన్ చేశారు. ఎన్నికల్లో ఏ పార్టీ గెలవాలనేది ప్రజలే నిర్ణయిస్తారు అని కేసీఆర్ పేర్కొన్నారు.

### కేంద్రంలో రాబోయేది సంకీర్ణ ప్రభుత్వమే..
### కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు

ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో రాబోయేది సంకీర్ణ ప్రభుత్వమే అని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి 200 సీట్లు వచ్చే పరిస్థితి లేదని వార్తలు వస్తున్నాయని కేసీఆర్ తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని రామగుండంలో నిర్వహించిన రోడ్ షోలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. బీజేపీకి 200 సీట్లు రావు అని వార్తలు వస్తున్నాయి. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం రాబోతోంది. 14 నుంచి 15 సీట్లు గెలిస్తే.. సింగరేణిని కాపాడుకుంటాం. నదులును కాపాడుకునే అవకాశం ఉటుంది. బీఆర్ఎస్ ఎంపీ గెలుపులోనే తెలంగాణ గెలుపు ఉన్నది. అరచేతిలో వైకుంఠం చూపించి ఆరు గ్యారెంటీలని చెప్పి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి కర్రుకాల్చి వాతపెట్టే సమయం వచ్చింది. బీఆర్ఎస్ బలంగానే ఉంటేనే కాంగ్రెస్ పార్టీ వాగ్దానాలు నెరవేరుస్తది. కాబట్టి విజ్ఞతతో ఆలోచించి బీఆర్ఎస్‌ను గెలిపించాలి. కొప్పుల ఈశ్వర్ నిస్వార్థపరుడు. కార్మిక లోకంలో బతికిన వ్యక్తి.. ఆయనను భారీ మెజార్టీతో గెలిపించాలని కేసీఆర్ కోరారు. దళితబంధును బంద్ చేశారు. వారు ఏం పాపం చేశారు. మా ప్రభుత్వంలో లక్షా 30 వేల కుటుంబాలకు మంజూరు చేశాం. వారికి మేం డబ్బులు విడుదల చేస్తే వాటిని వాపస్ తీసుకున్నారు రేవంత్ రెడ్డి. ఈ ఎన్నికల్లో దళితులు ప్రతీకారం తీర్చుకోవాలి. బీఆర్ఎస్‌కు ఓటు వేసి చురుకు అంటించాలి. 2001లో జెండా ఎగురవేసి.. తెలంగాణ రావాలని ప్రాణాలు అడ్డం పెట్టి పోరాటం చేశాను. చావు నోట్లో తలకాయపెట్టి తెలంగాణ సాధించుకున్నాం. సాధించుకున్న తెలంగాణలో ప్రాజెక్టులు కట్టుకున్నాం. సింగరేణిని కాపాడుకున్నాం. పేదలను ఆదుకున్నాం. కానీ అక్రమాలు చేసిన కాంగ్రెస్ ఎక్కువ కాలం ఉండదు. మళ్లా రాబోయేది బీఆర్ఎస్ గవర్నమెంటే.. ప్రజల అండదండలతో మళ్లీ మనమే వస్తాం. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిస్తేనే తెలంగాణ హక్కులను కాపాడుకోగలుగుతాం. సింగరేణి మనది మనకు ఉంటది అని కేసీఆర్ స్పష్టం చేశారు. సింగరేణి పై చాలా పెద్ద కుట్ర జరగబోతుందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా రామగుండంలో నిర్వహించిన రోడ్ షోలో కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ.. మంచిగ ఉన్న సింగరేణిని ఒకప్పుడు ముంచిందే కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. ఇప్పుడు మరోసారి నరేంద్ర మోదీతో కలిసి రేవంత్ రెడ్డి సింగరేణిని ముంచేందుకు కుట్రలు పన్నుతున్నారని పేర్కొన్నారు. సింగరేణి కార్మికులు దీని గురించి ఆలోచించాలని.. కార్మికుల పక్షాన ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. మంచిగ ఉన్న సింగరేణిని ఒకప్పుడు ముంచిందే కాంగ్రెస్ పార్టీ అని కేసీఆర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం దగ్గర అప్పులు తెచ్చి సింగరేణిని నష్టాల్లోకి పంపించి.. దాన్ని మునగొట్టిందే కాంగ్రెస్ పార్టీ అని తెలిపారు. వాస్తవానికి సింగరేణి మన తెలంగాణ ఆస్తి అని.. వంద శాతం మనకే ఉండేదని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం దగ్గర అప్పు తెచ్చి సింగరేణిని నష్టాల్లోకి పంపించి.. ఆ అప్పు తిరిగి చెల్లించలేక 49 శాతం వాటాను కేంద్ర ప్రభుత్వానికి అప్పజెప్పిందే ఈ దిక్కుమాలిన కాంగ్రెస్ పార్టీ అని మండిపడ్డారు. ఇది కాంగ్రెస్ పార్టీ చరిత్ర అని పేర్కొన్నారు. అదే బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సింగరేణి కార్మికులకు ఎన్నో లాభాలు తెచ్చామని తెలిపారు. డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించి.. 19 వేల మంది పిల్లలకు ఉద్యోగాలు ఇచ్చామని.. సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ( సిమ్స్ )పేరు మీద మెడికల్ కాలేజీ పెట్టుకున్నాం. ఆ మెడికల్ కాలేజీలో ఐదు శాతం కార్మికుల పిల్లలకే సీట్లు వచ్చేలా చేసుకున్నామని తెలిపారు. కానీ ఇప్పుడు సింగరేణికి పెద్ద ప్రమాదం రాబోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని నదులను కేంద్రానికి అప్పజెబుతుంటే ఈ ముఖ్యమంత్రి సప్పుడు జేయడని కేసీఆర్ విమర్శించారు. కృష్ణానదిని తీసుకెళ్లి కేఆర్ఎంబీకి అప్పజెప్పిండని అన్నారు. ఇచ్చంపల్లి దగ్గర ప్రాజెక్ట్ కట్టి గోదావరి నీటిని తమిళనాడు, కర్ణాటకకు ఇస్తానని ప్రధాని అంటుంటే.. ఈ ముఖ్యమంత్రి సప్పుడు లేదని మండిపడ్డారు. అదే తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కూడా ప్రధాని మోదీ ఇదే ప్రతిపాదన తెచ్చిండని తెలిపారు. అయితే.. కేసీఆర్ బతికి ఉండగా గోదావరి నీళ్లు తీసుకెళ్తే ఒప్పుకోనని చెప్పానని పేర్కొన్నారు. కానీ ఇవాళ ఈ ముఖ్యమంత్రి మౌనం వెనుక ఉన్న మతలబు ఏంటనేది ఆలోచన చేయాలని పిలుపునిచ్చారు. గోదావరి నది మన బతుకు.. దాన్నే తీసుకెళ్తా అంటే కాంగ్రెస్ గానీ, ముఖ్యమంత్రి గానీ ఎవరూ కూడా నోరు తెరిచి మాట్లాడే పరిస్థితి లేదని మండిపడ్డారు. ' ఇక్కడ ఉన్న ముఖ్యమంత్రి.. ప్రధానిని బడే భాయ్ అని అంటాడు. గుజరాత్ మోడల్ తెస్తా అంటడు. కానీ ఆ గుజరాత్‌లో పేదల సంక్షేమం చూడరు.. అక్కడ పెట్టుబడిదారుల రాజ్యమే తప్ప కార్మికులు, ప్రజలకు మాట్లాడే హక్కులు కూడా లేవు. ' అని కేసీఆర్ అన్నారు. ఇక మోదీ చోటే భాయ్.. అదే భారత దేశాన్ని మింగుతున్న అదానీ.. మోదీ అండదండలతో 14 లక్షల కోట్లకు పడగలెత్తిన ఆదానీ.. దేశంలోని అన్ని పబ్లిక్ సెక్టార్ రంగాలను కబలిస్తున్నాడు. టీవీ రంగం కావచ్చు.. కేబుల్స్ కావచ్చు.. ప్రతి రంగాన్ని కబలిస్తున్నాడు. దేశంలో ఉన్న ఓడ రేవులన్నీ కూడా ఆదానీకి అన్యక్రాంతమైపోయాయి. ఎయిర్‌పోర్టులను కూడా ఆదానీకే మోదీ అంకితం చేశాడు.' అని కేసీఆర్ తెలిపారు. నేను సీఎంగా ఉన్న రోజుల్లో కరెంటు ఉత్పత్తి కోసం ఆస్ట్రేలియా నుంచి బొగ్గు దిగుమతి చేసుకోవాలని మోదీ చెప్పాడు. ఆస్ట్రేలియా నుంచి బొగ్గు తెచ్చిది ఎవరు ఆదానీ.. నరేంద్ర మోదీ తమ్ముడు. మన దగ్గర 4 వేలకు టన్ను దొరికే బొగ్గును.. అక్కడ 28 వేలకు టన్ను కొనమన్నాడు. కానీ నేను ఒప్పుకోలేదు. నా ప్రాణం పోయినా సరే ఒప్పుకోనని చెప్పా. నాకు సింగరేణి బొగ్గు ఉండగా.. నీ బొగ్గు ఎందుకు అని చెప్పిన. కానీ ఇవాళ ఇదే ముఖ్యమంత్రి పోయి స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో ఆదానీకి గేట్లు తెరిచి వచ్చిండు.. ఆదానీ మీరు తెలంగాణకు రండి.. నాలుగు చేతులతో దోచుకోండి అని సంతకాలు కూడా పెట్టి పిలిచివచ్చిండు. పార్లమెంటు ఎన్నికలు అవ్వడమే ఆలస్యం.. ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డి కలిసి సింగరేణిని ఊడగొడతరు. ఇది నిజమా కాదా అని ఇంటికి వెళ్లినంక చర్చ జేయండి. ముఖ్యమంత్రి ఆదానీని ఎందుకు పిలిచిండు.. నేనెందుకు రానివ్వలేదు అనేది ఆలోచన చేయాలని కేసీఆర్ సూచించారు. తెలంగాణకు సింగరేణి కొంగుబంగారం. ఒక ఉద్యోగ వనరు. లక్షలాది మంది కార్మికులు, వారిని అనుసరించుకుని అనేక ప్రజలు బతికే ప్రాంతం సింగరేణి. దీన్ని ఇంకా విస్తరించాలి. బయ్యారం ఉక్కుగనులు గానీ, గోదావరి ఇసుక గనులు గానీ సింగరేణికే ఇవ్వాలని నేను సీఎంగా ఉన్నప్పుడు ఆలోచించినా. సింగరేణి డైరెక్టర్‌ను ఆస్ట్రేలియాకు, ఇండోనేసియాకు పంపించిన. ఆదానీ వెళ్లి కోట్లు గడిస్తుండు.. మనం వెళ్లి అక్కడ ఎందుకు పట్టుకోవద్దు.. సింగరేణి కంపెనీని ఆస్ట్రేలియా, ఇండోనేసియాలో పెట్టమని చెప్పిన. కానీ ఇవాళ ఆదానీ బొగ్గును తీసుకుందామని ఈ ముఖ్యమంత్రి ప్రయత్నం చేస్తున్నాడు. ఇది తేడా. రాబోయే రోజుల్లో ఉన్న సింగరేణిని ఊడగొట్టి ఆదానీకి అప్పగిస్తే మన కార్మికుల నోట్లో మట్టి.. మన ప్రజల నోట్లో మట్టి. మొత్తం సింగరేణి ప్రాంతాల్లోని ప్రజల బతుకులు బొగ్గు అయ్యే పరిస్థితి ఉంటుంది. సింగరేణి కార్మికులు ఈ మాటను చైతన్యంతో ఆలోచించాలి. మీ నిర్ణయం అట్ల తీసుకోవాలి. ఇది చాలా ప్రమాదం. ఇవాళ మీరు పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌ను గెలిపిస్తే నేను కూడా ఏం చేయలేను. నావల్ల కూడా ఏం కాదు. కొప్పుల ఈశ్వర్ గెలిస్తే.. మొత్తం బీఆర్ఎస్ ఎంపీలు పార్లమెంటులో ఎగిరి గంతేసి కొట్లాడి.. పీకపట్టుకుని మా సింగరేణిని ఎట్ల ముంచుతవని కొట్లాడతరు.' అని కేసీఆర్ తెలిపారు. సింగరేణిని కాపాడుకోవాలంటే.. బొగ్గు గని కార్మికుల పక్షాన ఉన్న కొప్పుల ఈశ్వర్ గెలవాలని అన్నారు.

# సీఎం రాక, జగన్ మాటల తూటాలు, టార్గెట్, కుప్పం పక్కలో ఏం జరుగుతోంది ?, హైవే హంగామాతో !





ఓకే ఒక్క చాన్స్ అంటూ ఆంధ్రప్రదేశ్ లో గత అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో ప్రజల్లోకి దూసుకుపోయి అధికారం దక్కించుకున్న వైసీపీ అధినేత వైఎస్ జగన్ సీఎం అయ్యారు. అధికారంలోకి వచ్చిన తరువాత వైఎస్ జగన్ చాలా మారిపోయారని ఆయనకు చాలా సన్నిహితంగా ఉంటున్న వాళ్లు, వైసీపీ నాయకులు చెప్పకపోయినా జగన్ కుటుంబ సభ్యులు మాత్రం ఇలాంటి ఆరోపణలే చేస్తున్నారు. ఇప్పుడు వైనాట్ 175 అంటూ ప్రజల్లోకి వెలుతున్న ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్ మరోసారి అధికారం దక్కించుకోవాలనే లక్ష్యంతో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఇదే సమయంలో వీలైనన్ని లోక్ సభ సీట్లు కూడా గెలుచుకోవాలని వైసీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదే లక్షంగా వైఎస్ జగన్ ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చిత్తూరు జిల్లాపై వైఎస్ జగన్ ఎక్కువ ఫోకస్ పెట్టారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చివరి సీఎం నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ఇదే ఉమ్మడిచి చిత్తూరు జిల్లాకు చెందిన వారు కావడం, ఇప్పుడు ఇద్దరూ రాజకీయంగా ప్రత్యర్థులు కావడంతో సీఎం వైఎస్ జగన్ ఆ ప్రాంతాలపై ఎక్కువ ఫోకస్ పెట్టి ఎన్నికల ప్రచారం చేస్తున్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ బాధ్యతలను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి చేతిలో పెట్టిన వైఎస్ జగన్ అన్నా ఏం చేస్తావో తెలీదు కుప్పంలో కూడా మనమే గెలవాలి అని చెప్పారని తెలిసింది. ఇదే సందర్భంలో చిత్తూరు జిల్లాలోని పలమనేరులో మాజీ మంత్రి, టీడీపీ అభ్యర్థి ఎన్, అమరనాథ్ రెడ్డిని దెబ్బ కొట్టడానికి సీఎం జగన్ ప్లాన్ చేశారు. పలమనేరులో సీఎం జగన్ పర్యాటన ఖరారు అయ్యింది. శనివారం (మే 4వ తేదీ)న సీఎం వైఎస్ జగన్ పలమనేరులో పర్యటించడానికి డేట్ ఫిక్స్ చేశారు. శనివారం సీఎం జగన్ పర్యటన సందర్భంగా పలమనేరు వైసీపీ ఎమ్మెల్యే వెంకటే గౌడ సభా స్థలాన్ని పరిశీలించారు. సీఎం జగన్ పాల్గొనే బహిరంగ సభ సమావేశం ప్రాంగణాన్ని ఎమ్మెల్యే వెంకటే గౌడతో పాటు చిత్తురు జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన వైసీపీ నాయకులు పరిశీలించారు. గంగవరంలోని సాయిబాబా ఆలయం సమీపంలోని ఖాళీ స్థలంలో వైఎస్ జగన్ కోసం హెలిపాడ్ ఏర్పాటు చెయ్యడానికి పరిశీలించారు. గంగవరంలోని సాయిబాబా ఆలయం సమీపంలోని ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసే హెలిపాడ్ కు చేరుకుంటున్న సీఎం వైఎస్ జగన్ అక్కడి నుంచి ఎంటీబీ రోడ్డులో జరిగే రోడ్ షోలో పాల్గొంటారని వైసీపీ నాయకులు తెలిపారు. సీఎం జగన్ రోడ్ షో, బహిరంగ సభ విజయవంతం కావడానికి వైసీపీ నాయకులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. శనివారం పలమనేరులో జరిగే సీఎం వైఎస్ జగన్ రోడ్ షో, బహిరంగ సభ విజయవంతం చెయ్యడానికి వైసీపీ నాయకులు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. పలమనేరుతో పాటు పుంగనూరు, కుప్పం, చిత్తూరు, మదనపల్లె, తంబాళపల్లె, పీలేరు అసెంబ్లీ నియోజక వర్గాల నుంచి భారీ సంఖ్యలో వైసీపీ కార్యకర్తలను తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. పలమనేరు పక్కనే పుంగనూరు ఉండటంతో బహిరంగ సభ విజయవంతం చేసే బాధ్యతలను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి చూసుకుంటున్నారని తెలిసింది.

## షర్మిల, సునీత పిటిషన్లపై హైకోర్టు కీలక నిర్ణయం
# కడప కోర్టుకు డెడ్ లైన్..!



ఏపీలో మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసు, సీబీఐ దర్యాప్తు, అందులో బయటపడిన అంశాలు ఎన్నికల అంశంగా మారిపోయిన నేపథ్యంలో తాజాగా కడప కోర్టు ఈ వ్యవహారంపై మాట్లాడొద్దంటూ వివేకా కుమార్తె సునీత, వైఎస్ షర్మిల, బీటెక్ రవి, చంద్రబాబు, పవన్, పురందేశ్వరికి ఆదేశాలు ఇచ్చింది. దీనిపై సునీత, షర్మిల, బీటెక్ రవి అప్పీలు చేసినా వెంటనే విచారణ జరగలేదు. దీంతో హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు.. ఇవాళ కీలక ఆదేశాలిచ్చింది. వివేకా కేసుపై తాము మాట్లాడకుండా కడప కోర్టు ఇచ్చిన ఆదేశాలపై అప్పీలు చేసుకున్నా వెంటనే విచారణ జరపకపోవడంపై హైకోర్టులో సునీత, షర్మిల, బీటెక్ రవి దాఖలు చేసిన పిటిషన్లపై విచారణకు రెండు బెంచ్ లు నిరాకరించి తప్పుకున్నాయి. దీంతో ముచ్చటగా మూడో బెంచ్ ఈ పిటిషన్లపై విచారణ చేపట్టి ఇవాళ కీలక ఆదేశాలు జారీ చేసింది. వీరు దాఖలు చేసుకున్న పిటిషన్లపై ఈ నెల 8వ తేదీలోగా తేల్చాలంటూ కడప కోర్టుకు గడువు ఇచ్చింది. కడప కోర్టులో ఇప్పటికే అప్పీలు పిటిషన్లు దాఖలు చేసుకున్న నేపథ్యంలో హైకోర్టులో వీటిపై విచారణ అవసరం లేదని భావిస్తూ దీన్ని ముగించింది. దీంతో ఇప్పుడు బంతి తిరిగి కడప కోర్టులోకే వెళ్లింది. హైకోర్టు ఆదేశాల మేరకు కడప కోర్టు మరో ఐదు రోజుల్లో ఈ వ్యవహారంపై సమీక్షించి తదుపరి నిర్ణయాన్ని ప్రకటించాల్సి ఉంది. అయితే ఏపీలో ఎన్నికల ప్రచారం ఈ నెల 11తో ముగియనుంది. కాబట్టి కడప కోర్టు సానుకూల ఆదేశాలు ఇస్తే ఆ మూడు రోజుల్లో ప్రచారంలో వివేకా కేసు ప్రస్తావించేందుకు షర్మిల, సునీతకు వీలు దొరుకుతుంది.

## ఏంటీ దారుణం.. మన ఆస్తి మనదని రుజువు చేసుకోవాలా



కైకలూరు: వైకాపా ప్రభుత్వం యువతను గంజాయి మత్తుకు బానిస చేసిందని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ విమర్శించారు. రాష్ట్ర భవిష్యత్‌కు ఈ ఎన్నికలు ఎంతో కీలకమని, ఆలోచించి ఓటు వేయాలని పిలుపునిచ్చారు. ఏలూరు జిల్లా కైకలూరులో నిర్వహించిన వారాహి విజయభేరి సభలో పవన్ ప్రసంగించారు. భవన నిర్మాణ కార్మికుల కోసం గళమెత్తిన పార్టీ జనసేన అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఠా కూలీలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలు భయపడకుండా బతకాలన్నదే తన కోరికన్న పవన్.. సమస్యల పరిష్కార బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని భరోసా ఇచ్చారు. "వైకాపా పాలనలో 112 మంది జర్నలిస్టులపై దాడులు జరిగాయి. 430 కేసులు నమోదు చేశారు. మీడియాను కట్టడి చేసేందుకు జీవో నెంబర్ 1 తీసుకొచ్చారు. అసెంబ్లీలో చర్చ జరగకుండానే, భూములు దోచేసే చట్టం తీసుకొచ్చారు. మన ఆస్తి.. మనదని రుజువు చేసుకోవాలా?90 రోజుల్లో రుజువు చేసుకోకపోతే దోచుకుంటారా? వంద గజాల భూమి ఉన్న వ్యక్తి కూడా న్యాయం కోసం హైకోర్టు తలుపు తట్టాలా?" అని పవన్ ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే కైకలూరు నియోజకవర్గంలో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మిస్తానని హామీ ఇచ్చారు.

# కక్ష సాధింపు!



విద్వేష విషం చిమ్మడంలోనే కాదు.. ప్రతిపక్ష పార్టీలపై కక్షసాధింపులోనూ తనకెవరూ సాటిరారని నరేంద్రమోడీ సర్కారు నిరూపించుకుంటోంది. ప్రతిపక్ష పాలిత రాష్ట్ర ప్రభుత్వాలను అస్థిరపరిచేందుకు కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తూ వచ్చిన కమలం పార్టీ ప్రభుత్వం హోం శాఖ కనుసన్నల్లో నడిచే ఢిల్లీ పోలీసులను ఇప్పుడు ప్రయోగిస్తోంది. రిజర్వేషన్లపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వ్యాఖ్యలపై ఫేక్ వీడియో పోస్ట్ చేశారంటూ ఆ శాఖ ఫిర్యాదు మేరకు ఢిల్లీ పోలీసులు ఆగమేఘాల మీద తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డిపై కేసు నమోదు చేశారు. బుధవారం విచారణకు హాజరు కావాలంటూ హుకుం జారీ చేసేశారు. అయోధ్య రామాలయం, వికసిత భారత్ అంటూ చెప్పిన కట్టుకథలు ఓట్లు రాల్చవని, మొదటి దశ ఎన్నికల్లో అడుగుజారిందని అర్థమయ్యాక 2002లో గుజరాత్ మారణకాండకు పురిగొల్పిన భాషను ప్రధాని మోడీ తన అంబులపొదిలోంచి బయటకు తీశారు. మత విద్వేష వ్యాఖ్యలతో ఉద్రిక్తతలు పెంచాలని చూస్తున్నారు. ముస్లింలకు వ్యతిరేకంగా విషంచిమ్మారు. ఈ క్రమంలోనే రిజర్వేషన్లకు వ్యతిరేకంగా బిజెపి అధినాయకత్వం పల్లవి లంకించుకుంది. అవి కూడా ప్రజలను ఆకట్టుకోలేదు సరికదా రిజర్వేషన్లు పొందే తరగతుల వారు ఎదురుతిరిగే పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే ప్రజలను ఏమార్చడానికి ఈ నోటీసుల తతంగాన్ని ముందుకు తెచ్చారన్నది నిర్వివాదాంశం. అసలు రిజర్వేషన్లపై బిజెపి వైఖరి, దాని మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ వైఖరేంటి? దాని వ్యవస్థాపకులేమన్నారు? బిజెపి నేతలు ఇన్నాళ్లూ ఏం మాట్లాడారు? ఈ ప్రశ్నలకు వారెవ్వరూ సమాధానాలివ్వరు. ఇస్తే వారి బండారం బయటపడుతుంది. 'ఇప్పుడు కుల ప్రాతిపదికన రిజర్వేషన్లు అవసరం లేదు. ఎందుకంటే ఏ కులం కూడా వెనుకబడి లేదు. అన్నింటికంటే ముఖ్యంగా ఎస్‌సి, ఎస్‌టిలకు రిజర్వేషన్లు పదేళ్లే కొనసాగించాలి. ఆ తరువాత కుల ప్రాతిపదిక రిజర్వేషన్లు రద్దు చేయాలి' అని ది హిందూ పత్రికతో ఆర్ఎస్ఎస్ సైద్ధాంతిక వేత్త ఎంజి వైద్య 2015లోనే కుండబద్దలు కొట్టారు. ఇక ప్రస్తుత ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ఒక కమిటీ ఏర్పాటు చేసి సమీక్షించాలని, ఏ కేటగిరీకి ఎంతకాలం అవసరమో నిర్ణయించాలని 2015లోనూ, రిజర్వేషన్ల అనుకూలురు, వ్యతిరేకుల మధ్య సామరస్య వాతావరణంలో చర్చలు జరగాలని 2019లోనూ సెలవిచ్చారు. పరివార్ మూల సిద్ధాంతవేత్త హెడ్గేవార్ మొదలు అందరిదీ ఇదే మాట. ఇప్పుడు కొత్తగా ఏం చెబుతారు పదేళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న ఏ పార్టీ అయినా ప్రజలకు చేసిందేమిటో చెప్పుకుని ఓట్లడగటం విజ్ఞత. మోడీ సారథ్యంలో నోట్ల రద్దు, జిఎస్‌టి, నల్ల చట్టాలు, రైతుల ఆందోళనలు ఉపసంహరణ.., కరోనా కాలంలో శవాల కుప్పలు, పళ్లాల మోతలు.. పెట్రో, గ్యాస్ ధరల బాదుడు ఆకాశాన్నంటిన ద్రవ్యోల్బణం, నిరుద్యోగం ఇత్యాది ఘనకార్యాలను ఏమని చెప్పుకోగలరు? ఇక ప్రపంచ సూచీలన్నిటా పాతాళమేనాయె! పేదల్ని నిరుపేదలుగా దిగజార్చి కార్పొరేట్లకు లక్షల కోట్లు కట్టబెట్టడమే మోడీ నెరవేర్చిన గ్యారెంటీ! జిఎస్‌టి పేరుతో రాష్ట్రాల వనరులన్నీ ఊడ్చేసినా, పన్ను కేటాయింపులను తొక్కిపెట్టినా, రుణ పరిమితిని తగ్గించేసినా కేరళ సహా అనేక ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు బిజెపి పాలిత రాష్ట్రాలకన్నా మెరుగ్గా పాలన సాగిస్తున్నాయి. కేంద్రం అన్యాయంపై కేరళ ప్రభుత్వం ఢిల్లీలో చేపట్టిన నిరసన ప్రతిపక్షాల ఐక్య గొంతును వినిపించింది. తొలుత జార?ండ్ మాజీ సిఎం హేమంత్ సొరేన్, ఆ తరువాత ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌లను అరెస్టు చేయించిన కేంద్రం కేరళ సిఎం పినరయి విజయన్ కుమార్తెపై ఇడి ద్వారా కేసు పెట్టడం, పలు రాష్ట్రాల్లో దాడులు చేయించడం తదితర ఎత్తులన్నీ ముగిసిపోగా, తాజాగా రేవంత్‌రెడ్డికి ఢిల్లీ పోలీసులతో నోటీసులిప్పించింది. నిరంకుశ పాలకులకు కర్రుకాల్చి వాతపెట్టేందుకు విజ్ఞులైన ప్రజానీకం సిద్ధమవుతున్నారు.

# నైజీరియాలో ఆహారం కోసం అల్లర్లు



నైజీరియా! ఆఫ్రికాలో అత్యధిక జనాభా కలిగిన దేశం. పశ్చిమ ఆఫ్రికా తీరంలో చమురు సంపన్న దేశం. అలాంటిది తీవ్ర ఆహార కొరత కారణంగా అశాంతితో అల్లాడిపోతోంది. దేశ వాణిజ్య రాజధాని లాగోస్, రాజకీయ రాజధాని అబుజాతో సహా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో దేశవ్యాప్తంగా ఆహారం కోసం ప్రజలు వీధుల్లోకి వస్తున్నారు. గోడౌన్లు, హోల్‌సేల్ సెంటర్లు, సూపర్ మార్కెట్లే కాకుండా ఆహార ధాన్యాలను తరలించే ట్రక్కులను కూడా లూటీ చేస్తున్నారు. మరోవైపు ప్రెసిడెంట్ బోలా అహ్మద్ టినుబు ప్రభుత్వం దీనిని శాంతిభద్రతల సమస్యగా భావించి పోలీసులను, సైన్యాన్ని మోహరించి పరిస్థితిని అదుపు చేయాలని చూస్తోంది. గిడ్డంగులకు ఆహారధాన్యాల లోడ్లు వచ్చినప్పుడు పగలైనా, రాత్రయినా జనం భారీ సంఖ్యలో గుమిగూడసాగారు. ఈ గుంపులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించినా ఎలాంటి ప్రభావం కనిపించడం లేదు. లాఠీ ఛార్జి చేసినా ఫలితం వుడడంలేదు. ఇలా వుండగా జనం రాళ్లు రువ్వి పోలీసులను వెంబడించారన్న ప్రత్యక్ష సాక్షుల మాటలను మీడియా ఉటంకిస్తున్నది. కొన్ని చోట్ల సైన్యం కాల్పులు జరిపినప్పటికీ ఆగ్రహించిన గుంపు చెదరకపోగా ట్రక్కుల్లోని ఆహార ధాన్యాలను స్వాధీనం చేసుకుంటున్నాయి. నైజీరియాలో ఆకలితో నకనక లాడుతున్న వారి ముందు బాష్పవాయువు, లాఠీలు, బుల్లెట్లు ఏవీ పనిచేయడం లేదు. 2023 మొదటి త్రైమాసికంలో, 6.6 కోట్ల మంది ప్రజలు తీవ్రమైన ఆహార కొరతతో ఇబ్బందులు పడ్డారు. 2024 మొదటి త్రైమాసికం నాటికి, ఈ అన్నార్తుల సంఖ్య 10 కోట్ల పైకి చేరుకుంది. అంటే, నైజీరియా మొత్తం జనాభాలో దాదాపు 45 శాతం మంది తీవ్ర ఆహార కొరతలో వున్నారు. ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆహార కార్యక్రమం నివేదిక ప్రకారం, ఆ దేశంలో 1.86 కోట్ల మంది ప్రజలు తీవ్రమైన ఆకలితో ఉన్నారు. మరో 4.37 కోట్ల మంది తీవ్రమైన ఆకలి అంచున ఉన్నారు. కాగా, ఆహార ధాన్యాల ధరలు అంతకంతకు పెరుగుతున్నట్లు నివేదికలు సూచిస్తున్నాయి. ద్రవ్యోల్బణం రేటు ఈ ఫిబ్రవరిలో 39 శాతం వుండగా ఫిబ్రవరి 2023లో 25 శాతం వుంది. కేవలం ఒక్క సంవత్సరంలోనే 14 శాతం పెరుగుదల వుంది. ఐ.ఎం.ఎఫ్ 1990 ప్రారంభం నుంచి అనుసరించిన నయా ఉదారవాద విధానాలు ఈ పరిస్థితికి దారితీశాయి. నైజీరియాలో 40 శాతానికి పైగా భూమి వ్యవసాయ యోగ్యమైనది. సారవంతమైనది కూడా. జనాభాలో 70 శాతానికి పైగా పని చేసే వయస్సు గల యువత. ఐ.ఎం.ఎఫ్, ప్రపంచ బ్యాంకు నేతృత్వంలోని నయా ఉదారవాద విధానాలను గుడ్డిగా అమలు చేసినందుకు పర్యవసానంగా ఈ దేశం తీవ్రమైన ఆహార కొరత కోరల్లో చిక్కుకుంది. వ్యవసాయోత్పత్తిని, ముఖ్యంగా ఆహారధాన్యా లను పెంచడం ద్వారా ఆహార స్వయంసమృద్ధిని సాధించడానికి బదులుగా అంతర్జాతీయ మార్కెట్ నుండి దిగుమతులపై ఆధారపడటం ప్రస్తుత సంక్షోభానికి కారణం. ఐ.ఎం.ఎఫ్ సలహా మేరకు 2023 మే మాసంలో టినుబు ప్రభుత్వం ఇంధన సబ్సిడీని పూర్తిగా తొలగించి వేసింది. దీంతో దేశీయ ఆహార పదార్థాల ఉత్పత్తిపై ప్రతికూల ప్రభావం పడింది. ఆ తరువాత, నైజీరియన్ కరెన్సీ 'నైరా' విలువ 2023 జూన్‌లో సరళీకృతం చేయబడింది. ఫలితంగా 'నైరా' మారకం విలువ పతనమైంది. దీంతో దిగుమతులపై ఎక్కువ డబ్బు వెచ్చించాల్సి వస్తోంది. టినుబు ప్రభుత్వం దిగుమతులను తగ్గించడమే పరిష్కారంగా భావించింది. అదే దేశాన్ని తీవ్ర ఆహార కొరతలోకి, ఆపై అల్లర్లలోకి నెట్టింది. ఫిబ్రవరి ప్రారంభం నుండి, ప్రజలు వీధుల్లోకి వచ్చి నిరసనలు ప్రారంభించారు. ఫిబ్రవరి 5న, నైజర్ రాష్ట్ర రాజధాని మిన్నాలో మహిళలు ఆహార కొరతను నిరసిస్తూ ప్రధాన రహదారిని అడ్డుకున్నారు. ఈ నిరసనలో ముందు వరుసలో వున్న 25 మంది మహిళలను అరెస్టు చేయడంతో, ఆందోళన ఇతర నగరాలకు కూడా వ్యాపించింది. ఫిబ్రవరి 21న, చేపల ధరల పెరుగుదలను నిరసిస్తూ, నైజర్ స్టేట్ లోని ప్రధాన వాణిజ్య కేంద్రమైన సులేజాలో రద్దీగా ఉండే అబుజా-సులేజా-కదునా రహదారిని ఆగ్రహించిన యువకులు దిగ్బంధించారు. తరువాత ఫిబ్రవరి 27న, వేలాది మంది కార్మికులు, విద్యార్థులు, చిన్న దుకాణాల యజమానులు వీధుల్లోకి రావడం కనిపించింది. ఆకాశాన్నంటుతున్న ఆహార పదార్థాలు, ఇతర వస్తువుల ధరలకు వ్యతిరేకంగా 'నైజీరియన్ లేబర్ కాంగ్రెస్' (ఎన్.ఎల్.సి) దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను ప్రకటించినప్పుడు సమ్మె సరైన దిశను తీసుకుంది. నైజీరియాలో తాము సమ్మెకు దిగాల్సిన పరిస్థితి గురించి ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకుడు జో అజైరో మాట్లాడుతూ, "ప్రభుత్వ ఉద్యోగులు కూడా వారి జీతాలతో రోజుకు మూడు పూటలూ తినలేని పరిస్థితి వుంద"న్నాడు. కార్మికులు రోడ్లపై బైఠాయిస్తున్నారు. సంఘటిత కార్మికుల నోళ్లు మూయిస్తే ప్రజలు వీధిన పడకుండా అడ్డుకోగలమని పాలకులు భావిస్తున్నారని ఎన్.ఎల్.సి చైర్‌పర్సన్ యూసుఫ్ అంటున్నాడు. రెండు నెలలకు పైగా గడిచినా ఆందోళన ఇంకా కొనసాగుతోంది. నిరసనలు తెలియచేయడాన్ని నేరపూరితంగా మార్చకుండా చూసేందుకు సంఘటిత కార్మిక ఉద్యమం ముందుకు వచ్చింది.

## ముంబై ఇండియన్స్ కెప్టెన్సీ మార్పుపై స్పందించిన రోహిత్ శర్మ.. ఏమన్నాడంటే




ముంబై ఇండియన్స్ కెప్టెన్సీ మార్పుపై ఆ జట్టు మాజీ సారథి రోహిత్ శర్మ స్పందించాడు. జీవితంలో అన్నీ అనుకున్నట్లు జరగవని తెలిపాడు. ఇదంతా జీవితంలో భాగమని అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ 2024 సీజన్ నేపథ్యంలో ముంబై ఇండియన్స్ తమ సారథ్య బాధ్యతలను హార్దిక్ పాండ్యాకు అప్పగించింది. ఈ నిర్ణయంపై తీవ్ర దుమారం రేగింది. సొంత అభిమానులే ఈ నిర్ణయాన్ని తప్పుబట్టారు. ఐదు టైటిళ్లు గెలిచిన రోహిత్ శర్మను కాదని హార్దిక్ పాండ్యాకు కెప్టెన్సీ ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. ఆన్‌లైన్ ట్రోలింగ్‌తో పాటు మ్యాచ్‌ల సందర్భంగా హార్దిక్ పాండ్యాను గేలి చేశారు. టీమ్ భవిష్యత్తు కోసమే ఈ నిర్ణయం తీసుకున్నామని ముంబై ఇండియన్స్ మేనేజ్‌మెంట్ స్పష్టత ఇచ్చినా.. ఈ విమర్శలు ఆగలేదు. కెప్టెన్సీ మార్పుపై రోహిత్ శర్మ సతీమణి రాధిక సజ్దేతో పాటు జస్‌ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్‌లు కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. ముంబై ఇండియన్స్ రెండు గ్రూప్‌లుగా విడిపోయిందనే వార్తలు కూడా వచ్చాయి. మైదానంలో ఆటగాళ్ల చేష్టలు ఈ వార్తలకు బలం చేకూర్చాయి. రోహిత్ శర్మ మాత్రం ఈ నిర్ణయంపై ఒక్క మాట కూడా మాట్లాడకుండా మౌనంగా ఉండిపోయాడు. తాజాగా టీ20 ప్రపంచకప్ జట్టు ఎంపిక నేపథ్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో అజిత్ అగార్కర్‌తో కలిసి పాల్గొన్న రోహిత్.. ముంబై ఇండియన్స్ కెప్టెన్సీ మార్పుపై నోరు విప్పాడు. 'ఇదంతా జీవితంలో ఓ భాగం. మనం అనుకున్నవన్నీ జరగవు. కానీ ఈ ఐపీఎల్ సీజన్ నాకో మంచి అనుభవం. నేను గతంలో కూడా చాలా మంది కెప్టెన్ల సారథ్యంలో ఆడాను. ఇప్పుడు పాండ్యా సారథ్యంలో ఆడుతున్నాను. పరిస్థితులకు తగ్గట్లు నడుచుకోవడమే జీవితం. కెప్టెన్సీ ఉన్నా.. ఇతరుల సారథ్యంలో ఆడినా జట్టు కోసం చేయగలిగినంత చేస్తాను.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు. ఈ సీజన్‌లో ఇప్పటివరకూ రోహిత్ శర్మ 10 ఇన్నింగ్స్‌లో 314 పరుగులు చేశాడు. ముంబై ఇండియన్స్ మాత్రం 10 మ్యాచ్‌ల్లో మూడు మాత్రమే గెలిచి పాయింట్స్ టేబుల్‌లో 9వ స్థానంలో కొనసాగుతోంది.

## సన్రైజర్స్ తో మ్యాచ్ లో.. రాజస్థాన్ అసలు వీక్నెస్ బయటపడింది




ఈ ఏడాది ఐపీఎల్ సీజన్లో రాజస్థాన్ రాయల్స్ జట్టు ఎంత దూకుడైన ప్రదర్శన చేస్తుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇక ప్రత్యర్థి జట్టు ఎవరైనా సరే వరుసగా విజయాలు సాధిస్తూ దూసుకుపోతుంది. మొదటి మ్యాచ్ నుంచి వరుస విజయాలు సాధిస్తున్న రాజస్థాన్ రాయల్స్ జట్టు పాయింట్స్ టేబుల్ లో అగ్రస్థానంలో కొనసాగుతోంది అన్న విషయం తెలిసిందే. ఇప్పటివరకు పది మ్యాచ్లు ఆడిన రాజస్థాన్ టీం ఏకంగా 8 విజయాలతో ఇప్పటికే దాదాపుగా ప్లే ఆఫ్ కి క్వాలిఫై అయిపోయింది. అయితే ఇటీవల ఉప్పల్ స్టేడియం వేదికగా సన్రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. అయితే ఈ ఐపీఎల్ సీజన్లో మంచి ప్రదర్శన చేస్తూ ఆకట్టుకుంటున్న సన్రైజర్స్ టేబుల్ టాపర్ గా కొనసాగుతున్న రాజస్థాన్ జట్టును ఓడించగలగా లేదా అనే విషయంపై అందరూ చర్చించుకున్నారు. అయితే ఇటీవల జరిగిన మ్యాచ్ లో నువ్వా నేనా అన్నట్లుగా సాగిన పోరులో చివరికి ఒక్క పరుగు తేడాతో సన్రైజర్స్ హైదరాబాద్ జట్టు విజయం సాధించింది. సన్రైజర్స్ హైదరాబాద్ జట్టుతో జరిగిన మ్యాచ్లో తమ అసలు బలహీనత ఏంటి అన్న విషయాన్ని బయట పెట్టుకుంది రాజస్థాన్ రాయల్స్ జట్టు. అయితే ఈ ఒక్క మ్యాచ్ లోనే కాదు గత ఐదు మ్యాచ్లలో కూడా రాజస్థాన్ పరిస్థితి ఇలాగే ఉంది. కానీ సన్రైజర్స్ తో ఓడిపోవడంతో ఈ బలహీనత అందరికీ అర్థం అయిపోయింది. అయితే రానున్న మ్యాచ్లో ఇదే బలహీనతతో రాజస్థాన్ ముందుకు సాగితే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు అని విశ్లేషకులు భావిస్తున్నారు. తొలుత హైదరాబాద్ బ్యాట్స్మెన్ లను కట్టడి చేసిన రాజస్థాన్ బౌలర్లు.. ఆ తర్వాత మాత్రం ఇక హైదరాబాద్ బ్యాటర్ల దూకుడు ముందు సరెండర్ అయిపోయారు. అయితే రాజస్థాన్ జట్టు స్పిన్ బౌలింగ్ యూనిట్ చాలా బలహీనంగా మారుతుంది. ముఖ్యంగా స్పిన్నర్స్ ఓవరాల్ ఎకానామి రేటు దారుణంగా పడిపోయింది. ఇప్పటినుంచి కాదు 2022 నుంచి కూడా రాజస్థాన్ జట్టులో ఉన్న స్పిన్నర్లు దారుణంగా పరుగులు ఇచ్చేస్తున్నారు. దీంతో ప్రస్తుతం బ్యాటింగ్, ఫేస్ యూనిట్ బలంతోనే రాజస్థాన్ నెట్టుకొస్తున్నట్లు కనిపిస్తుంది. హైదరాబాద్ జట్టుతో రాజస్థాన్ స్పిన్ బౌలర్లు 9.80 ఎకానమీ రేట్ నమోదు చేయడం గమనార్హం.

## రోహిత్ తర్వాత పాండ్యనే కెప్టెన్.. మరింత బాధ్యతగా ఆడాలి



ఇంటర్నెట్ డెస్క్: టీ20 ప్రపంచ కప్ కోసం రోహిత్ శర్మ నాయకత్వంలోని 15 మందితో కూడిన భారత జట్టును బీసీసీఐ ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. అతడికి డిప్యూటీగా హార్దిక్ పాండ్యను నియమించింది. జట్టు ఎంపికపైనా, పాండ్య నియామకంపై సోషల్ మీడియాలో విమర్శలు వస్తున్నాయి. ఫామ్‌లో లేని హార్దిక్‌ను తీసుకోవడం సరైంది కాదనే వ్యాఖ్యలూ వినిపిస్తున్నాయి. వాటన్నింటికీ ఇప్పటికే రోహిత్ - అజిత్ అగార్కర్ సమాధానం కూడా ఇచ్చేశారు. ఏదైనా అనుకోని పరిస్థితులు ఎదురైతే రోహిత్ తర్వాత భారత జట్టు పగ్గాలను అందుకొనే క్రికెటర్ పాండ్యనేనని మాజీ క్రికెటర్ ప్రజ్ఞాన్ ఓజా వ్యాఖ్యానించాడు. "ఇప్పటినుంచి హార్దిక్ ఓ నాయకుడిగా ఆడతాడని అనుకుంటున్నా. రోహిత్ తర్వాత ఆ బాధ్యతలను చేపట్టే అవకాశం అతడికే ఎక్కువగా ఉంది. అనుకోని సంఘటనలు ఎదురైతే హిట్‌మ్యాన్ స్థానంలో కెప్టెన్సీ చేయాల్సి ఉంటుంది. అందుకు తగ్గట్టుగా పాండ్య బ్యాటింగ్, బౌలింగ్‌లో బాధ్యతాయుతంగా ఆడాలి. జట్టులో సమతూకం తీసుకురాగల సత్తా అతడికి ఉంది. ప్రతిసారీ భారత జట్టు ఎంపికపై విమర్శలు వింటూనే ఉంటాం. ఇప్పుడు హార్దిక్ విషయంలో వస్తున్నాయి. పేస్ ఆల్‌రౌండర్‌గా ఉండటం జట్టుకే ప్రయోజనం. అదనంగా బ్యాటర్ లేదా బౌలర్‌ను తీసుకొనే వెసులుబాటు కలుగుతుంది. అందుకే మేం అతడిని కోరుకొనేది. ఐపీఎల్‌లో ఎదురైన అనుభవాలను వెంటనే మరిచిపోయి వరల్డ్ కప్ కోసం సన్నద్ధం కావాల్సిఉంది. ఆ కప్ కంటే ఏదీ ఎక్కువ కాదు" అని ఓజా వెల్లడించాడు.

### శ్రేయస్ మానసికంగా దృఢమైన క్రికెటర్: అభిషేక్ నాయర్



టీ20 ప్రపంచకప్ జట్టులో శ్రేయస్ అయ్యర్‌కు చోటు దక్కలేదు. గతంలో బీసీసీఐ సెంట్రల్ కాంట్రాక్ట్ కూడా దూరమైన సంగతి తెలిసిందే. అయితే, శ్రేయస్ మానసికంగా చాలా బలమైన క్రికెటర్ అని కోల్‌కతా సహాయ కోచ్ అభిషేక్ నాయర్ వ్యాఖ్యానించాడు. "అయ్యర్‌ను చాలాకాలంగా చూస్తున్నా. అతడిలాంటి మానసికంగా దృఢమైన వ్యక్తి మరొకరు లేరు. ప్రపంచ కప్ కోసం ఎంపిక కాకపోవడాన్ని తట్టుకోగలడు. కొంతమందిలా దాని గురించే బాధపడుతూ.. మాట్లాడుతూ ఉండడు. కాంట్రాక్ట్ చేజారినప్పుడు కూడా ఒక్క మాట అతడి నోటినుంచి రాలేదు. ఎప్పుడూ సానుకూలంగా ఆలోచిస్తాడు. తన ముందున్న లక్ష్యాలను సాధించడం పైనే దృష్టిపెడతాడు. తన నియంత్రణలో లేని విషయాలను పట్టించుకోడు. గతంతో పోలిస్తే బ్యాటర్‌గా చాలా మెరుగయ్యాడు. గంటలకొద్దీ బ్యాటింగ్ చేయడంపై సాధన చేశాడు. ఏ జట్టు తరఫున ఆడినా పరుగులు చేయడంపైనే అతడి దృష్టి ఉంటుంది" అని

# ప్రపంచకప్ కు భారతజట్టు ఎంపిక అలాజరిగింది!

2024-ఐసీసీ టీ-20 ప్రపంచకప్ కు 15మంది సభ్యుల భారతజట్టు ఎంపిక పై మిశ్రమస్పందన వ్యక్తమయ్యింది. పేస్ బౌలింగ్ కూర్పు పేలవంగా ఉందంటూ విమర్శలు వెల్లువెత్తాయి. పదకొండు సంవత్సరాల విరామం తరువాత ఐసీసీ ప్రపంచకప్ గెలుచుకోవాలని కలలు కంటున్న భారత్..మరో రెండుమాసాలలో జరుగనున్న 2024-ఐసీసీ టీ-20 ప్రపంచకప్ కు గురిపెట్టింది. 2007 ప్రారంభ టీ-20 ప్రపంచకప్ లో విజేతగా నిలిచిన భారత్ మరో ప్రపంచకప్ కోసం చకోరపక్షిలా ఎదురుచూస్తోంది. వెస్టిండీస్, అమెరికా దేశాల సంయుక్త ఆతిథ్యంలో జూన్ 2 నుంచి మూడువారాలపాటు జరుగనున్న ఈ టోర్నీలో పాల్గొనే 15 మంది సభ్యుల జట్టును బీసీసీఐ ఎంపిక సంఘం ప్రకటించిన కొద్దిగంటల వ్యవధిలోనే జట్టు కూర్పుపై పలువురు మాజీ దిగ్గజాలు తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.

### పాపం! శుభ్ మన్ గిల్, రింకూ సింగ్....

టీ-20ప్రపంచకప్ లో పాల్గొనే భారతజట్టులో యువఓపెనర్ శుభ్ మన్ గిల్ కు చోటు దక్కక పోడం దురదృష్టకరం మాత్రమే కాదు..స్వయంకృతాపరాదం అంటూ భారత మాజీ కెప్టెన్, విశ్వవిఖ్యాత క్రికెట్ వ్యాఖ్యాత సునీల్ గవాస్కర్ తేల్చి చెప్పారు. భారత క్రికెట్లో ప్రస్తుతం అత్యంత ప్రతిభావంతులైన ఆటగాళ్లు ఎక్కువగా ఉండటంతో శుభ్ మన్ గిల్, రింకూ సింగ్ లాంటి కొందరికి చోటు దక్కకపోడం సహజమేనని గవాస్కర్ అభిప్రాయపడ్డారు. ప్రపంచకప్ కు రెండు పవర్ ఫుల్ జట్లను పంపే శక్తి ప్రస్తుత భారత క్రికెట్ కు ఉందని, 25 మంది ప్రతిభావంతుల నుంచి 15 మంది సభ్యులజట్టును ఎంపిక చేయడం కత్తిమీద సాము లాంటిదేనని అన్నారు. 23 సంవత్సరాల గిల్ కు టీ-20 ఫార్మాట్లో 320 పరుగులు, 34.56 సగటు, 140.97 స్ట్రయిక్ రేట్ ఉన్నా..ప్రస్తుత ఐపీఎల్ ఫామ్ మాత్రం స్థాయికి తగ్గట్టుగా లేదని, గత నాలుగు మ్యాచ్ ల్లో కనీసం ఒక్క హాఫ్ సెంచరీ కూడా గిల్ సాధించలేకపోయాడని గవాస్కర్ గుర్తు చేశారు. స్థాయికి తగ్గట్టుగా ఫామ్ లో లేకపోడమే గిల్ కు శాపంగా మారిందని, ప్రపంచకప్ కు ఎంపిక కాలేకపోయాడని వివరించారు.

### రింకూ సింగ్ దీ అదేసీన్...




మ్యాచ్ ఫినిషర్ గా గత ఏడాది వరకూ అదరగొట్టిన కోల్ కతా నైట్ రైడర్స్ ఆటగాడు రింకూ సింగ్ సైతం భారతజట్టులో చోటు దక్కించుకోడంలో విఫలమయ్యాడు. రింకూ సింగ్ స్థానాన్ని చెన్నై ఫ్రాంచైజీ ఆటగాడు శివం దూబే తన్నుకుపోయాడు. 2023 ఐపీఎల్ సీజన్లో కోల్ కతా తరపున సత్తా చాటుకోడం ద్వారా భారత టీ-20 జట్టులో చోటు సంపాదించిన రింకూ సింగ్ 474 పరుగులు సాధించాడు. భారత్ తరపున ఆడిన మొత్తం 15 మ్యాచ్ ల్లో 356 పరుగులతో 89 సగటు నమోదు చేశాడు. 176 స్ట్రయిక్ రేటుతో వారేవ్వా అనిపించుకొన్నాడు. అయితే ..ప్రస్తుత 2024 సీజన్లో రింకూసింగ్ ఆటతీరు నాసిరకంగా తయారయ్యింది. చెప్పుకోదగ్గ ఇన్నింగ్స్ ఒక్కటీ ఆడలేకపోయాడు. దీంతో అంతంత మాత్రం ఫామ్ లో ఉన్న రింకూను కాదని..శివం దూబేకు ఎంపిక సంఘం పట్టం కట్టింది.

### పేస్ బౌలింగ్ లో పదునేది - మదన్ లాల్..

రోహిత్ శర్మ నాయకత్వంలో ప్రపంచకప్ కు ఎంపికైన 15 మంది సభ్యుల భారతజట్టు బ్యాటింగ్, స్పిన్ విభాగాలలో పటిష్టంగా ఉన్నా..పేస్ బౌలింగ్ విభాగంలో మాత్రం తేలిపోయేలా కనిపిస్తోందని..భారత మాజీ ఆల్ రౌండర్ మదన్ లాల్ చెప్పారు. బుమ్రా, అర్షదీప్, పాండ్యా, సిరాజ్ లతో కూడిన భారత పేస్ ఎటాక్ లో నమ్మదగిన బౌలర్ కేవలం బుమ్రా మాత్రమేనని, మిగిలిన పేసర్లంతా గాల్లో దీపం లాంటి వారేనని అన్నారు. అర్షదీప్ కు డెత్ ఓవర్లలో భారీగా పరుగులిచ్చే బలహీనత ఉందని, సిరాజ్ ప్రస్తుతం నమ్మదగిన బౌలర్ గా ఏమాత్రం కనిపించడం లేదని తేల్చి చెప్పారు. హార్ధిక్ పాండ్యాను నమ్ముకోడం కుంటిగుర్రం మీద పందెం కట్టడం లాంటిదేనని చెప్పారు. భారత్ విశ్వవిజేతగా నిలవాలంటే పేస్ బౌలింగ్ పటిష్టంగా ఉండాలని మదన్ లాల్ సూచించారు. జూన్ 2న ప్రారంభంకానున్న ప్రపంచకప్ గ్రూప్- ఏ లీగ్ లో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్ తో పాటు ఐర్లాండ్, కెనడా, అమెరికా జట్లతో భారత్ తలపడాల్సి ఉంది. భారత్ తన ప్రారంభమ్యాచ్ ను జూన్ 5న ఐర్లాండ్ తో ఆడాల్సి ఉంది.

# ఎట్టకేలకు సంజు తలుపు తట్టిన అదృష్టం!

టీ-20 ప్రపంచకప్ జట్టులో చోటుతో సంజు శాంసన్ మాత్రమే కాదు..అతని వేలాదిమంది అభిమానులు సైతం గాల్లో తేలిపోతున్నారు. రాహుల్ నుంచి గట్టిపోటీ ఎదుర్కొని మరీ తన జీవితలక్ష్యం నెరవేర్చుకోగలిగాడు. సంజు శాంసన్...కొండంత ప్రతిభ ఉన్నా..గోరంత అదృష్టం లేక గత కొద్ది సంవత్సరాలుగా భారత ప్రపంచకప్ జట్టుకు దూరమవుతూ వచ్చాడు. ధూమ్ ధామ్ టీ-20, ఇన్ స్టంట్ వన్డే ఫార్మాట్లలో నాణ్యమైన వికెట్ కీపర్ బ్యాటర్ గా పేరు, గుర్తింపు, రికార్డులు ఉన్న తనవంతు కోసం గత తొమ్మిదేళ్లుగా ఎదురుచూస్తూ వచ్చాడు.

### 2015 నుంచి 2024 వరకూ...

2024-ఐసీసీ టీ-20 ప్రపంచకప్ లో పాల్గొనే 15 మంది సభ్యుల భారతజట్టులో చోటు కోసం రిషభ్ పంత్, కెఎల్ రాహుల్ లాంటి దిగ్గజ ఆటగాళ్లతో సంజు గట్టిపోరాటమే చేయాల్సి వచ్చింది. భారత నంబర్ వన్ వికెట్ కీపర్ బ్యాటర్ గా రిషభ్ పంత్ స్థానం ఖాయం కాగా..బ్యాకప్ వికెట్ కీపర్ కమ్ టాపార్డర్ బ్యాటర్ స్థానం కోసం రాహుల్ తో సంజు పోటీపడ్డాడు. ప్రస్తుత ఐపీఎల్ మొదటి 10 రౌండ్ల మ్యాచ్ ల్లో నిలకడగా రాణించడం ద్వారా సంజు సెలెక్టర్ల దృష్టిని ఆకర్షించగలిగాడు. 2015లోనే భారత టీ-20 ఆటగాడిగా సంజు శాంసన్ అరంగేట్రం చేశాడు. ఆ తర్వాత నుంచి ధోనీ, పంత్ లాంటి సూపర్ స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ల నీడన సంజు మగ్గిపోవాల్సి వచ్చింది. ధోనీ రిటైర్మెంట్, కారుప్రమాదంతో పంత్ ఏడాదిపాటు జట్టుకు దూరం కావడం సంజుకు కలిసి వచ్చింది. తనకు లభించిన పరిమిత అవకాశాలలో స్థాయికి తగ్గట్టుగా రాణిస్తూ వచ్చినా ప్రపంచకప్ జట్లలో మాత్రం చోటు దక్కించుకోలేకపోయాడు. తన కెరియర్ లో భారత్ తరపున ఆడిన 25 టీ-20 అంతర్జాతీయ మ్యాచ్ ల్లో 77 అత్యధిక వ్యక్తిగత స్కోరుతో 374 పరుగులు సాధించాడు. 18.70 సగటుతో 133.09 స్ట్రయిక్ రేట్ సైతం నమోదు చేశాడు.

### ఐపీఎల్ లో సూపర్ హిట్......

భారత వన్డే, టీ-20 జట్లలో అడపాదడపా అవకాశాలు దక్కినా...ఏటా జరిగే ఐపీఎల్ మ్యాచ్ ల ద్వారా పూర్తిస్థాయిలో సత్తా చాటుకోడం సంజుకు కలిసి వచ్చింది. రాజస్థాన్ రాయల్స్ కెప్టెన్ కమ్ వికెట్ కీపర్ బ్యాటర్ గా సంజు చెలరేగిపోతూ వచ్చాడు. 2022 సీజన్లో ఫైనల్స్ చేరడంతో పాటు రాజస్థాన్ ను రన్నరప్ గా నిలిపాడు. ప్రస్తుత 2024 సీజన్లో మొదటి 9 రౌండ్లలో 8 విజయాలు సాధించిన ఏకైకజట్టుగా రాజస్థాన్ రికార్డు నెలకొల్పడంలో సంజు తనవంతు పాత్ర పోషించాడు. తన ఐపీఎల్ కెరియర్ లో ఇప్పటి వరకూ మొత్తం 161 మ్యాచ్ లు ఆడిన సంజు 3 సెంచరీలు, 24 హాఫ్ సెంచరీలతో సహా 4వేల 273 పరుగులు సాధించాడు. 30.96 సగటు, 139.04 స్ట్రయిక్ రేటుతో విజయవంతమయ్యాడు. 119 పరుగుల అత్యధిక వ్యక్తిగత స్కోరు సైతం సాధించాడు. ప్రస్తుత 2024 సీజన్లో ఇప్పటి వరకూ ఆడిన మొదటి 9 రౌండ్ల పోటీలలో సంజు 385 పరుగులతో 77.00 సగటు, 161 స్ట్రయిక్ రేట్ నమోదు చేశాడు. 82 పరుగుల నాటౌట్ అత్యధిక స్కోరుగా నాలుగు హాఫ్ సెంచరీలు సాధించాడు. కెఎల్ రాహుల్ సైతం లక్నో సూపర్ జెయింట్స్ తరపున రాణించినా..ఎంపిక సంఘం మాత్రం సంజు వైపే మొగ్గు చూపింది.




తాను పడిన కష్టానికి తగిన గుర్తింపు ఇప్పటికైనా దక్కిందంటూ సంజు సంతృప్తి వ్యక్తం చేశాడు.

### కృతజ్ఞతకు, విశ్వాసానికి మరోపేరు..

2018 ఐపీఎల్ సీజన్ నుంచి రాజస్థాన్ రాయల్స్ జట్టులో కీలక సభ్యుడిగా ఉన్న సంజు శాంసన్..సీజన్ కు 15కోట్ల రూపాయలు కాంట్రాక్టుపై ఆడుతూ వస్తున్నాడు. వేరే ఫ్రాంచైజీల నుంచి భారీగా కాంట్రాక్టు ఇస్తామంటూ ఆఫర్లు వస్తున్నా.. సంజు సున్నితంగా తిరస్కరిస్తూ వచ్చాడు. నాలుగు డబ్బులు ఎక్కువ వస్తాయని వేరే ఫ్రాంచైజీలకు వెళ్లే ప్రసక్తేలేదని, తన వరకూ జైపూర్ ఫ్రాంచైజీని పటిష్టంగా తీర్చిదిద్దటమే లక్ష్యమని ప్రకటించాడు. జోస్ బట్లర్, రవిచంద్రన్ అశ్విన్, యజువేంద్ర చాహల్ లాంటి ప్రపంచ మేటి క్రికెటర్లు రాజస్థాన్ రాయల్స్ జట్టులో సభ్యులుగా ఉండేలా చేయటంలో సంజు చురుకైన పాత్ర పోషించాడు. 2021 సీజన్లో తనజట్టును ఐపీఎల్ ఫైనల్స్ చేర్చడంతో పాటు..రన్నరప్ గా నిలపడంలో కెప్టెన్ గా సంజు శాంసన్ తనవంతు పాత్ర పోషించాడు. వేరే ఫ్రాంచైజీల నుంచి భారీఆఫర్లు వస్తున్నప్పుడు ఎందుకు వెళ్ళటం లేదంటూ తాను సంజూను ప్రశ్నించానని, తనకు రాజస్థాన్ ఫ్రాంచైజీనే ప్రధానమని సంజు చెబుతూ వచ్చాడన్న విషయాన్ని రాయల్స్ ట్రైనర్ రాజమణి ప్రభు గుర్తు చేసుకొన్నారు. తన ఫ్రాంచైజీ పట్ల ప్రేమ, విశ్వాసం, కృతజ్ఞత సంజులో చాలా ఎక్కువని, డబ్బుకు కక్కుర్తిపడే తత్వం సంజూ లేనేలేదని రాజమణి ప్రభు ఓ ఇంటర్వ్యూలో బయటపెట్టారు.

### సంజు దొడ్డమనసు...

ఐపీఎల్ లో కోట్ల రూపాయలు ఆర్జించే క్రికెటర్లు దేశంలో ఎందరో ఉన్నారు. అయితే..తనకంటే దిగువన ఉన్న ప్రతిభావంతులైన క్రికెటర్ల కోసం సీజన్ కు 2 కోట్ల రూపాయలు ఖర్చు చేసే గొప్పమనసున్న క్రికెటర్ సంజు శాంసన్ మాత్రమే. ఐపీఎల్ కాంట్రాక్టుకింద ఏడాదికి 15 కోట్ల రూపాయలు వేతనంగా అందుకొంటున్న సంజు శాంసన్..ఆ మొత్తంలో కోటి రూపాయలను దేశవాళీ క్రికెటర్ల కోసం ఖర్చు చేస్తున్నాడు. అంతేకాదు..మరో కోటిరూపాయల మొత్తాన్ని ప్రతిభావంతులైన బాలల కోసం వ్యయం చేస్తున్నాడు. సాటి క్రికెటర్ల కోసం ఏడాదికి 2 కోట్ల రూపాయలు ఖర్చు చేసే మరో ఆటగాడు ఎవరైనా ఉన్నారా? అని రాజస్థాన్ రాయల్స్ ట్రైనర్ రాజమణి ప్రభు ప్రశ్నిస్తున్నారు.

### కేరళ నుంచి భారత క్రికెట్లోకి..

29 సంవత్సరాల సంజు శాంసన్ కు 2014 అండర్ -19 ప్రపంచకప్ లో భారతజట్టుకు వైస్ కెప్టెన్ గా ఆడిన ఘనత ఉంది. 2021 సీజన్లో శ్రీలంక ప్రత్యర్థిగా భారత్ తరపున తన తొలివన్డే ఆడిన సంజు..2015లోనే జింబాబ్వే ప్రత్యర్థిగా టీ-20 అరంగేట్రం చేశాడు. ఐపీఎల్ లో ఇప్పటికే మూడు శతకాలు బాదిన మొనగాళ్లలో సంజు కూడా ఉన్నాడు. 2013 సీజన్లో రాజస్థాన్ రాయల్స్ తో తన ఐపీఎల్ కెరియర్ ప్రారంభించిన సంజు..2016, 17 సీజన్లలో మాత్రం ఢిల్లీ డేర్ డెవిల్స్ కు ఆడాడు. తిరిగి 2018 సీజన్ నుంచి రాజస్థాన్ రాయల్స్ కే ఆడుతూ కెప్టెన్ స్థాయికి ఎదిగాడు. సంజు సారథిగా రాజస్థాన్ రాయల్స్ 2021 సీజన్ ఫైనల్స్ చేరడంతో పాటు రన్నరప్ ట్రోఫీని సైతం సొంతం చేసుకోగలిగింది. దేశవ్యాప్తంగా అభిమానులున్న సంజు నిలకడగా రాణించడం ద్వారా భారత టీ-20 ప్రపంచకప్ జట్టులో ఎట్టకేలకు చోటు సంపాదించగలిగాడు. ప్రపంచకప్ లో సైతం సంజు స్థాయికి తగ్గ ఆటతీరుతో తన స్థానం సుస్థిరం చేసుకోగలిగితే తనలోని అపారప్రతిభకు తగిన న్యాయం చేసుకొన్నవాడవుతాడు.

# 36 ఏళ్ల వయసులో ఐపీఎల్ అరంగేట్రం!

ధూమ్ ధామ్ టీ-20 క్రికెట్ అంటే కుర్రాళ్ల ఆట మాత్రమే నుకొనేరోజులు పోయాయి. 36 సంవత్సరాల లేటు వయసులోనూ ఐపీఎల్ ఆడవచ్చునని చెన్నై ఫ్రాంచైజీ ఆటగాడు నిరూపించాడు. ఐపీఎల్ లో చెన్నై ఫ్రాంచైజీ అనగానే...వెటరన్ మహేంద్ర సింగ్ ధోనీ నాయకత్వంలో ఐదుసార్లు విజేతగా నిలిచిన ఘనతే అభిమానులకు గుర్తుకు వస్తుంది. అయితే..వయసుతో ఏమాత్రం సంబంధం లేకుండా ప్రతిభ, అనుభవం ప్రాతిపదికన సీనియర్, వెటరన్ క్రికెటర్లకు తమ ఫ్రాంచైజీ తరపున ఆడే అవకాశం కల్పించడంలో చెన్నై తరువాతే ఏదైనా...

### రెండో అతిపెద్ద వయసున్న ఆటగాడిగా...

ఐపీఎల్ 17వ సీజన్ 49వ మ్యాచ్ ద్వారా చెన్నైజట్టులోని వెటరన్ పేసర్ రిచర్డ్స్ గ్లీసన్ అరంగేట్రం చేశాడు. చెన్నై చెపాక్ స్టేడియం వేదికగా రాజస్థాన్ రాయల్స్ తో జరిగిన మ్యాచ్ ద్వారా ఇంగ్లండ్ కు చెందిన రిచర్డ్ గ్లీసన్ రంగప్రవేశం చేశాడు. ఈ క్రమంలోనే రికార్డుల్లో చేరాడు. ఐపీఎల్ చరిత్రలో రెండో అతిపెద్ద వయస్కుడైన క్రికెటర్ గా గ్లీసన్ నిలిచాడు. 36 సంవత్సరాల 151 రోజుల వయసులో తన తొలి ఐపీఎల్ మ్యాచ్ ఆడటం ద్వారా రికార్డుల్లో చేరాడు. జింబాబ్వే బ్యాటింగ్ ఆల్ రౌండర్ సికిందర్ రాజా 36 సంవత్సరాల 342 రోజుల వయసులో తన తొలి ఐపీఎల్ మ్యాచ్ ఆడితే..ఆ తరువాతి స్థానంలో రిచర్డ్ గ్లీసన్ నిలిచాడు. దక్షిణాఫ్రికా వెటరన్ లెగ్ స్పిన్నర్ ఇమ్రాన్ తాహీర్ 35 సంవత్సరాల 44 రోజుల వయసులోనూ, జలజ్ సక్సేనా 34 ఏళ్ల 124 రోజుల వయసులోనూ, కేశవ్ మహారాజ్ 34 ఏళ్ల 63 రోజుల వయసులోనూ ఐపీఎల్ అరంగేట్రం చేసిన ముదురు ప్లేయర్లుగా నిలిచారు. చెన్నైజట్టులోని డేవన్ కాన్వే గాయంతో అందుబాటులో లేకపోడంతో...అతనిస్థానంలో ఇంగ్లండ్ తరపున 6 టీ-20 మ్యాచ్ లు ఆడిన రికార్డు ఉన్న గ్లీసన్ కు చోటు కల్పించారు.




తన కెరియర్ లో 90 టీ-20 మ్యాచ్ లు ఆడి 101 వికెట్లు పడగొట్టిన రికార్డు గ్లీసన్ కు ఉంది. అంతేకాదు..ఇంగ్లండ్ తరపున 9 వికెట్లు సాధించాడు.

### 34 ఏళ్ల వయసులో తొలి అంతర్జాతీయ మ్యాచ్..

రిచర్డ్ గ్లీసన్ కు 34 ఏళ్ల వయసులో భారత్ ప్రత్యర్థిగా..జులై 2022న తన తొలి అంతర్జాతీయ టీ-20 మ్యాచ్ ఆడిన ఘనత ఉంది. తన కెరియర్ మొదటి 8 బంతుల్లోనే భారత స్టార్ త్రయం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్ లను గ్లీసన్ పెవీలియన్ దారి పట్టించడం ద్వారా గుర్తింపు తెచ్చుకొన్నాడు. పంజాబ్ ప్రత్యర్థిగా తన అరంగేట్రం మ్యాచ్ లో గ్లీసన్ 3.5 ఓవర్లలో 30 పరుగులిచ్చి 1 వికెట్ పడగొట్టాడు. చెన్నైజట్టు ఈ మ్యాచ్ లో 7 వికెట్లతో ఓటమి చవిచూడాల్సి వచ్చింది.